పెన్ పవర్
తెలంగాణ రౌండప్

## జూబ్లీహిల్స్ టు హైటెక్ సిటీ ,కూకట్ పల్లి భారీగా ట్రాఫిక్ జామ్..

# నరకం చూస్తున్నవాహనదారులు



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో వాహనదారులకు నరకం చూపిస్తోంది ట్రాఫిక్. సాయంత్రం కురిసిన భారీ వర్షానికి హైదరాబాద్‌లోని పలు ప్రధాన రహదారులు పూర్తిగా స్తంభించిపోయాయి. ఎక్కడికక్కడ కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.ముఖ్యంగా జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ నుంచి మాదాపూర్, హైటెక్ సిటీ, కూకట్‌పల్లి నోవాటెల్ రూట్‌లో పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. రోడ్లపై మోకాళ్లోతు

-4 లో

# ప్రజా ప్రభుత్వానికి రైతుల శ్రమ తెలుసు

## కేంద్రం కొనకపోయినా ప్రతి గింజనూ కొంటుంది

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్ పెన్ పవర్:** 'కేంద్ర ప్రభుత్వం ధాన్యాన్ని కొన్నా, కొనకపోయినా రాష్ట్రంలోని ప్రజాప్రభుత్వం రైతుల శ్రమను గుర్తించి చివరి గింజ వరకూ కొంటుంది. రూ.వేల కోట్లు ఖర్చు చేసి రబీ సీజన్‌లో రికార్డుస్థాయిలో 72.30 లక్షల టన్నుల ధాన్యాన్ని మా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంటే.. భారాస, భాజపా నాయకులు కల్లాలోకి వస్తామని, రైతుల కన్నీళ్లు తుడుస్తామని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది' అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎద్దేవాచేశారు. మంగళవారం జనగామ జిల్లా చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో రూ.60.62 కోట్లతో చేపట్టిన నాలుగు విద్యుత్తు ఉపకేంద్రాల ప్రారంభోత్సవం, మరో మూడు విద్యుత్తు ఉపకేంద్రాలకు శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం అక్కడే ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో భట్టి మాట్లాడారు. 'కేంద్రంలోని భాజపా, రాష్ట్రంలోని ప్రతిపక్ష భారాసలు కుమ్మక్కై మా అభివృద్ధి, సంక్షేమ పథకాలపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయి. గత భారాస ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్ర సంపదను, వనరులను విచ్చలవిడిగా దోపిడీ చేసి, తెలంగాణను రూ.లక్షల కోట్ల అప్పుల్లో ముంచేసింది. వారు చేసిన అప్పులకు ప్రస్తుతం ఏటా రూ.వేల కోట్ల అసలు, వడ్డీలు బ్యాంకులకు చెల్లించలేక అవస్థలు పడాల్సి వస్తోంది. ప్రజల సంక్షేమానికి మేము రోజుకు 18 గంటలు పనిచేస్తూ శ్రమిస్తుంటే భారాస నేత హరీశ్‌రావు కేవలం వార్తల్లో కనిపించడం కోసం రోజుకో అబద్ధపు వార్తను సృష్టించి.. నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న రైతులను కార్పొరేట్ శక్తుల దయాదాక్షిణ్యాల మీద వదిలేయాలని చూస్తోంది. మద్దతు ధర ప్రకటించిన తరువాత రాష్ట్రాలు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎఫ్‌సీఐ ద్వారా ఎందుకు సేకరించడం లేదో చెప్పాలని' అని భట్టి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, యశస్వినిరెడ్డి, ఎన్పీడీసీఎల్, ట్రాన్స్‌కో సీఎండీలు వరుణ్‌రెడ్డి, కృష్ణభాస్కర్, జనగామ కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తదితరులు పాల్గొన్నారు.







# రాజధానిలో వర్షబీభత్సం

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ మహానగరంలో మంగళవారం కురిసిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. కుంభవృష్టితో దాదాపు అన్ని ప్రాంతాలు వణికిపోయాయి. అత్యధికంగా మల్కాజిగిరి వినాయక్‌నగర్ వార్డు ఆఫీసు ప్రాంతంలో 13 సెం.మీ. వర్షపాతం నమోదైంది. బన్సీలాల్‌పేట్‌లో 8.75, హిమాయత్‌నగర్ విఠల్‌వాడీలో 7.9 సెం.మీ. వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వరణుడు విరుచుకుపడటంతో నగరం అల్లాడిపోయింది. ముఖ్యంగా పాతబస్తీలో వీధిలైట్ల తీగ తెగి పడడంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. చార్మినార్ సమీపంలో చెత్తబజార్‌లో పాతకాలం నాటి ఓ కమాన్ స్వల్పంగా కూలింది. అంబర్‌పేట్, ముషీరాబాద్, తదితర ప్రాంతాల్లో భారీ వృక్షాలు నేలకొరిగాయి. రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, నల్గొండ, సూర్యాపేట, నిర్మల్ తదితర జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిశాయి.

- మల్కాజిగిరి వినాయక్‌నగర్‌లో 13 సెం.మీ. వాన
- గంటల తరబడి రోడ్లపై నిలిచిన వాహనాలు
- పాతబస్తీలో విద్యుదాఘాతంతో ఇద్దరి మృతి
- నేడు 4 జిల్లాలకు భారీ వర్ష సూచన

-4 లో

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# కాస్తులో ఉన్నవారికే పాసుపుస్తకాలు

- ప్రతి జిల్లాలోని 70 రెవెన్యూ గ్రామాల్లో భూసర్వే
- పాలేరు నియోజకవర్గం కాకరవాయిలో పూర్తయిన సర్వే



**హైదరాబాద్ పెన్ పవర్:** తరతరాలుగా కాస్తు(సాగు)లో ఉంటున్నా పాసుపుస్తకాలు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అందుకే అన్ని జిల్లాల్లో ఎంపిక చేసిన 70 రెవెన్యూ గ్రామాల్లో ప్రతి అంగుళాన్ని సర్వే నిర్వహించి కాస్తు(పొజిషన్ల)లో ఉన్నవారికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తామని స్పష్టం చేశారు. తొలి విడతగా ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం కాకరవాయిలో నిర్వహించిన భూసర్వే విజయవంతమైందని, మిగిలిన 69 గ్రామాల్లోనూ సర్వే చేసి పట్టాలిస్తామని చెప్పారు. ప్రభుత్వ అవసరాలకు కొంత భూమి సేకరిస్తే ఆ సర్వే నంబరు మొత్తాన్ని నాటి ప్రభుత్వం 'ధరణి'లో నిషేధిత జాబితాలో చేర్చిందని, అందులోంచి పట్టా భూములను తొలగించే ప్రక్రియను తాము దాదాపు పూర్తిచేశామని వెల్లడించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల కార్యాచరణను పురస్కరించుకొని మంత్రి పాలేరు నియోజకవర్గాన్ని 14 క్లస్టర్లుగా మార్చి ఒక్కోరోజు ఒక క్లస్టర్‌లో ప్రజాదర్బార్ ఏర్పాటుచేసి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమం పూర్తయిన నేపథ్యంలో ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డితో కలిసి ఖమ్మంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి

-4 లో

# వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆర్ అండ్ బీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. సచివాలయంలో మంగళవారం ఆయన ఆర్ అండ్ బీ శాఖపై సమీక్ష నిర్వహించారు. 'ప్రమాదాలకు ఆస్కారం ఉన్న రోడ్లు, వంతెనలు, కల్వర్టులను గుర్తించి ప్రమాద హెచ్చరికలు జారీ చేయాలి. ఆర్ అండ్ బీ ప్రధాన కార్యాలయంలో కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేయాలి. క్షేత్రస్థాయిలో నివేదికలను ఎప్పటికప్పుడు అందించాలి. ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం భూసేకరణలో రాష్ట్ర వాటా కింద

-4 లో

# అప్పుడు ఓట్ చోరీ.. ఇప్పుడు సీట్ చోరీ

## మీనాక్షి నామినేషన్ తిరస్కరణను ఖండించిన సీఎం రేవంత్



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణను సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బీజేపీ కుట్రలో భాగంగానే మీనాక్షి నామినేషన్ తిరస్కరించారని ఆరోపించారు. ఓట్ చోరీ, సర్ తర్వాత.. బీజేపీ ఇప్పుడు సీట్ చోరీకి పాల్పడుతోందని విమర్శించారు.

-4 లో

# రాజధానిలో వర్షబీభత్సం

- 3 పేజి తరువాయి

వాన సరిగ్గా సాయంత్రం మొదలైంది. ఆఫీసులు ముగిసే సమయానికి కుండపోతగా కురిసింది. కార్యాలయాల నుంచి ఇళ్లకు బయల్దేరిన ఉద్యోగులతో రోడ్లు కిక్కిరిసిపోయాయి. ప్రధాన రహదారులపై వరద ప్రవహిస్తుండటంతో.. వాహనదారులు ఎక్కడికక్కడ నిలిచిపోయారు. మూడు కార్పొరేషన్లు, పోలీస్ కమిషనరేట్ల అధికారులు, హైడ్రా సిబ్బంది రహదారులపై వరదనీటిని దారి మళ్లించేందుకు ప్రయత్నించినప్పటికీ.. ఫలితం కనిపించలేదు. గచ్చిబౌలి–కొండాపూర్ మార్గం, జూబ్లీహిల్స్ రోడ్డు నం.45–మైండ్‌స్పేస్ రహదారుల్లో తీవ్ర ప్రభావం కనిపించింది. ఐటీ కారిడార్‌లోని అన్ని రహదారులపైనా ఇదే పరిస్థితి. ర్యాపిడో, ఇతరత్రా ఆన్‌లైన్ వాహన బుకింగ్‌లు పని చేయక జనాలు ఇబ్బంది పడ్డారు. రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి సైబర్‌టవర్స్ వరకు రాకపోకలు నిలిచిపోయాయి. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు 6 ఫేజ్ ప్రధాన రహదారిపై నడుములోతు నీరు నిలవడంతో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వాహనాలను దారి మళ్లించారు. మణికొండలో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. నెక్నాంపూర్ డివిజన్‌లోని కొన్ని ఇళ్లలోకి నీరు చేరింది. హుస్సేన్‌సాగర్ ట్యాంక్‌బండ్, ఆర్టీసీ క్రాస్‌రోడ్డు స్టీలు బ్రిడ్జిపైనా వరద ప్రవాహంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఎప్పటిలాగే మలక్‌పేట ఆర్‌యూబీ వద్ద వరద నీరు భారీ స్థాయిలో నిలిచింది. మురుగునీటి పైపులైన్లు, వరద నాలాలు పొంగిపొర్లడంతో మలక్‌పేట్ మెట్రోస్టేషన్ కిందనున్న రోడ్డు చెరువులా మారింది.

చురుగ్గా రుతుపవనాలు..: నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. కర్ణాటక పరిసరాల్లో ఒక ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు పేర్కొంది. బుధవారం వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ జిల్లాలకు 'పసుపు' రంగు హెచ్చరికలు జారీ చేసింది. రానున్న నాలుగు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది.

# అప్పుడు ఓట్ చోరీ.. ఇప్పుడు సీట్ చోరీ

-3 పేజి తరువాయి

తెలంగాణలో మీనాక్షి నటరాజన్‌పై క్రిమినల్ కేసులు లేవని అన్నారు. ఈసీని కలవకుండా కాంగ్రెస్ నేతలను అడ్డుకున్నారని.. ప్రజల గొంతును అణచివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గెలవలేక కుట్ర చేసి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని.. నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్యంపై దాడి అని అన్నారు. ప్రజాస్వామ్యానికి ఇది చీకటి రోజని అభివర్ణించారు. మీనాక్షి నామినేషన్ తిరస్కరణపై న్యాయపరంగా పోరాడుతామని.. ఈ అంశంపై కోర్టు ఆశ్రయిస్తామని తెలిపారు. న్యాయం జరిగే వరకు పోరాడుతామని పేర్కొన్నారు.

**మీనాక్షి నామినేషన్ రిజెక్ట్**

రాజ్య సభ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎన్నికల కోసం తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన నామినేషన్ తిరస్కరణకు గురైంది. తెలంగాణలో నమోదైన ఓ క్రిమినల్ కేసు వివరాలను నామినేషన్?లో ఆమె వెల్లడించలేదని బీజేపీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్నికల సంఘం (ఈసీ) ఈ నిర్ణయం తీసుకుంది. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో బీజేపీ అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవమైంది. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణను కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.

# ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంల పెండింగ్ జీతాలు విడుదల చేయాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**జిల్లాలోని పిహెచ్సీలలో ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఏఎన్ఎం ల మూడు నెలల పెండింగ్ జీతాలను విడుదల చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు లిక్కి బాలరాజు డిమాండ్ చేశారు.

జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ పిపి యూనిట్ లో పనిచేస్తున్న ఏఎన్ఎం లను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐటి జిల్లా కమిటీ సభ్యులు లిక్కి బాలరాజు మాట్లాడుతూ గత మూడు నెలల నుండి ఏఎన్ఎం లకు రావలసిన జీతాలు విడుదల చేయక ఏఎన్ఎంలు కుటుంబ పోషణకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చే అరకొర జీవితంలోనే వారి యూనిఫారాలు కూడా కొనుక్కోమని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వమే ఏఎన్ఎం లకు యూనిఫాం అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు పని భద్రత లేదని వారికి పీఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యం కూడా సక్రమంగా అమలు కావట్లేదని ఆరోపించారు. అధికారులు వీరితో చాకిరి చేయించుకోవడమే తప్ప వారి జీతాల కోసం వారి భద్రత కోసం ఏమాత్రం పట్టించుకోవడంలేదని దుయ్యబట్టారు. మూడు నెలలుగా జీతాలు రాకపోయినా పట్టించుకోని జిల్లా అధికారులు పనిచేయాలంటూ ఏఎన్ఎంలపై తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తున్నారని దీని వలన ఏఎన్ఎంలు మానసిక ఇబ్బందులకు కూడా గురవుతున్నారని ఆరోపించారు. జిల్లాలోని పిఎస్సీలలో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు పెండింగ్ జీతాలు తక్షణమే విడుదల చేసి వారికి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యంతో పాటు యూనిఫామ్ అలవెన్స్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికార యంత్రాంగం ప్రభుత్వం పట్టించుకోకపోతే భవిష్యత్తులో ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి,సోనియా, అనిత శ్రీ,సమ్మక్క,భవాని, జ్యోతి పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఆహ్వానం



**హైదరాబాద్ పెన్ పవర్:**గీసుగొండ మండలం పోతారాజుపల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం: 'కుడా' చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి ఆహ్వానం

గ్రేటర్ వరంగల్ పరిధిలోని గీసుగొండ మండలం పోతారాజుపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా జరగనున్న శ్రీ భక్త ఆంజనేయస్వామి, శ్రీ లక్ష్మీ గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర, నవగ్రహ సాహిత్య ధ్వజస్తంభ మరియు విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి రావాల్సిందిగా కుడా చైర్మన్, హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని హనుమకొండలోని చైర్మన్ నివాసంలో ఆలయ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి, ఈ నెల 18 నుండి 20 వరకు మూడు రోజుల పాటు నిర్వహించబోయే విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ అధికారిక ఆహ్వాన పత్రికను అందజేశారు.

## శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రత్యేక అలంకరణ

**హైదరాబాద్ పెన్ పవర్:**వరంగల్ జిల్లా గీసుగొండ మండల పరిధిలోని ఊకల్ హవేలీలోని సుప్రసిద్ధ శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని మంగళవారం మూల. నక్షత్రాన్ని పురస్కరించుకొని ప్రధాన ఆలయ అర్చకులు సముద్రాల సుదర్శన చార్యులు ప్రత్యేకంగా స్వామి వారిని అలంకరించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు అభిషేకాలు నిర్వహించారు . వరంగల్ డి ఎల్ పి ఓ వేదవతి దంపతులు రూ. 30 వేల విలువ గల మృదంగ వాయిద్యాన్ని ఆలయానికి బహూకరించారు ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వారిని ఆశీర్వదించారు ఆలయ పూజారి శ్రీ హర్ష చైర్మన్ తిమ్మాపురం రాజేశ్వరరావు గ్రామ సర్పంచ్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధాన ఆలయాలలో చేనేత శాలువాలు అందించాలని

# మంత్రి కొండ సురేఖకు వినతి పత్రం



**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో భక్తులకు ఆశీర్వచనంగా చేనేత రంగం ద్వారా తయారు చేసిన శాలువాలను మాత్రమే అందించాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ చేనేత కళాకారుడు గజం అంజయ్య అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ ని కోరారు. ఈ మేరకు మంత్రి కొండా సురేఖ ని ఈ రోజు జూబ్లిహిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా చేనేతకారులు స్వచ్ఛమైన నూలుతో తయారైన శాలువాతో మంత్రిగారిని సత్కరించారు. యాదాద్రి, భద్రాచలం, బాసర, వేములవాడ తదితర ప్రధాన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, సేవల్లో పాల్గొనే భక్తులకు అందించే శాలువాలు ప్రస్తుతం పెద్దమొత్తంలో మరమగ్గాలు, మిల్లుల్లో కృత్రిమ నూలుతో తయారవుతున్నాయని ఆయన మంత్రి సురేఖ కి వివరించారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా దేవాలయాల్లో ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నిషేధిస్తున్న పరిస్థితుల్లో సింథటిక్ నూలుతో తయారైన శాలువాల వినియోగాన్ని కొనసాగించడం సముచితం కాదని తన అభిప్రాయాన్ని మంత్రి సురేఖ కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో చేనేత రంగానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

పవిత్రమైన దేవాలయాల్లో భక్తులకు అందించే శాలువాలు స్వచ్ఛమైన పత్తి లేదా పట్టు చేనేత వస్త్రాలతో తయారైతే వాటికి మరింత ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువ చేకూరుతుందని అంజయ్య మంత్రి సురేఖ కి తెలిపారు. అదే సమయంలో ఈ నిర్ణయం రాష్ట్రంలోని వేలాది మంది చేనేత కార్మికులకు స్థిరమైన ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు తెలంగాణ చేనేత సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడుతుందని వివరించారు. అందువల్ల రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల్లో చేనేతతో తయారైన పవిత్ర శాలువాల వినియోగాన్ని ప్రోత్సహించేలా ప్రభుత్వం తగిన విధాన నిర్ణయం తీసుకోవాలని అంజయ్య మంత్రిగారికి విజ్ఞప్తి చేశారు.

గజం అంజయ్య చేసిన సూచనలు, ప్రతిపాదనలను మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్వీకరించారు. ఈ దిశగా కృషి చేస్తున్న గజం అంజయ్యను మంత్రి సురేఖ అభినందించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు భారతీయ సంప్రదాయాల సంరక్షణలో చేనేత కార్మికులు పోషిస్తున్న పాత్ర అమూల్యమైనదని ఆమె కొనియాడారు. ఆలయాల్లో చేనేత వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా సంప్రదాయ పరిరక్షణతో పాటు చేనేత కార్మికుల జీవనోపాధికి ఊతం లభిస్తుందని అన్నారు. ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, సాధ్యాసాధ్యాలను పరిశీలించి చేనేత రంగానికి మద్దతుగా తగిన చర్యలు చేపడతామని గజం అంజయ్యకు హామీ ఇచ్చారు. చేనేత రంగ పురోగతికి, చేనేత కార్మికుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# కాస్తులో ఉన్నవారికే పాసుపుస్తకాలు

-3 పేజి తరువాయి

మాట్లాడారు. 'గత ప్రభుత్వం ధరణి చట్టాన్ని తీసుకురావటానికి కొన్నిరోజుల ముందే ఆన్‌లైన్‌లో సాదాబైనామాలపై దరఖాస్తులు కోరగా 9.26 లక్షల అర్జీలు వచ్చాయి. వాటిని పరిష్కరించకుండా సాదాబైనామా అంశాన్ని గాలికొదిలేసింది. రైతులకు చుట్టంగా తీసుకొచ్చిన భూభారతిలో కర్షకుల కోరిక మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మంత్రిమండలి నిబంధనలు సవరించింది. ఇప్పటివరకు 5.30 లక్షల సాదాబైనామా దరఖాస్తుదారులకు నోటీసులిచ్చాం. మిగిలిన వాటికి 15 రోజుల్లో నోటీసులిచ్చి 30 రోజుల గడువు తరువాత అర్హుల సాదాబైనామాలను పరిష్కరిస్తాం" అని చెప్పారు.

**ప్రభుత్వంపై ప్రజలకు అపార విశ్వాసం**

ప్రజాదర్బారులో పాలేరు నియోజకవర్గం నుంచి 24,900 పైచిలుకు అర్జీలు వచ్చాయని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన 40వేల మంది పేదలు, ఆపన్నులు రాష్ట్ర ప్రభుత్వంపై అపార విశ్వాసంతో ఉన్నారని చెప్పారు. భాజపా, భారాస నాయకులు రాజకీయ దురుద్దేశంతో చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని ప్రజలు గుర్తించాలని కోరారు.

## జూబ్లీహిల్స్ టు హైటెక్ సిటీ ,కూకట్ పల్లి భారీగా ట్రాఫిక్ జామ్.. నరకం చూస్తున్నవాహనదారులు

-3 పేజి తరువాయి

నీళ్లు నిలవడంతో... వాహనాలు అంగుళం కూడా ముందుకు కదలడం లేదు. సాయంత్రం ఆఫీసుల నుంచి బయల్దేరిన ఐటీ ఉద్యోగులు, వాహనదారులు... రాత్రి 9 గంటలు దాటినా, ఇంకా రోడ్లపైనే నరకయాతన అనుభవిస్తున్నారు. జీహెచ్ఎంసీ (GHMC) డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బృందాలు, ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి నీటిని క్లియర్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ట్రాఫిక్ క్లియర్ అవ్వడానికి మరికొంత సమయం పట్టేలా ఉంది. కాబట్టి, ఈ రూట్లలో ప్రయాణించే వారు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్ప ఈ రూట్లలో ప్రయాణాలు పెట్టుకోవద్దు.

## వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

-3 పేజి తరువాయి

రూ.626 కోట్లను ఇప్పటికే ఎన్‌హెచ్ఏఐ ఖాతాలో జమ చేశాం. కేంద్రం నుంచి దక్షిణభాగం పనులకు అనుమతులు వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నాం. వరంగల్ ఎయిర్‌పోర్టులో వచ్చే ఏడాది నాటికి కార్గో సేవలు అందుబాటులోకి తీసుకొస్తాం. తరచూ ప్రమాదాలు జరుగుతున్న మిర్యాలగూడ నియోజకవర్గంలోని న్యామ్ రోడ్డులోని నందిపాడు వద్ద అండర్ పాస్ నిర్మించేందుకు ఏర్పాట్లు చేయాలి' అని మంత్రి పేర్కొన్నారు. సమీక్షలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ఆర్ అండ్ బీ కార్యదర్శి ప్రావీణ్య, సీఈలు బీవీ రావు, ధర్మారెడ్డి, వనజ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడికో ఎందుకు దండగ - ప్రభుత్వ బడి మన ఊరిలో ఉండగ

- పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కుసంగీ గ్రామంలో వినూత్న ప్రచారం





**హైదరాబాద్ పెన్ పవర్:**కుసంగి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలనే దృఢ సంకల్పంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వినూత్న ప్రచారం నిర్వహించారు. బడిబాట పోస్టర్ టీ షర్ట్స్ ధరించి గ్రామంలో గడపగడపకు తిరుగుతూ బడి ఈడు పిల్లలు బడిలో చేరాలని ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందని వారి పాఠశాలల్లో నిర్వహిస్తున్న పాఠ్య సహ పాఠ్య కార్యక్రమాలను వివరిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రచారం చేస్తూ తమ పిల్లలను కుసంగి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.శంకర్, రమేష్ గౌడ్, మల్లేష్ గౌడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వికెసీమ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: రజాక్



**హైదరాబాద్ పెన్ పవర్:**వీకేసీమ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ వీకేసీమ్ ఫిట్ కమిటీ సభ్యులు కలిసి సమస్యలు పరిష్కరించాలి అని తెలిపారు.మ్యాన్ పవర్, స్పేర్స్ టూల్స్, న్యూ మెషినరీ, సన్డేస్, రెయిన్ కోట్, వాటర్ కాన్స్, క్యాంటీన్ సదుపాయాలు,ఆఫ్ లోడింగ్ సమస్యల మీద డిమాండ్ చేయటం జరిగినది దీనికి సంబంధించిన విషయం మీద ప్రాజెక్ట్ ఆఫీసర్ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపు కుమార స్వామి, విప్లవ కుమార్, సకినాల సమ్మయ్యా, బిచ్చ, తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు తిరిగివ్వాలంటూ యూట్యూబర్ వినయ్ కుయ్యా రౌడీయిజం..





**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ మధ్య యూట్యూబర్లు రెచ్చిపోతున్నారు. కంటెంట్ క్రియేషన్ పేరుతో ఏది పడితే అది చేస్తున్నారు. ఇటీవల వేదాంత్ జాక్సన్ అనే యూట్యూబర్ తన ఛానల్‌లో చేసిన వీడియో వల్ల ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. తన చావుకు వేదాంత్ యూట్యూబ్ లో చేసిన వీడియోనే అంటూ బాధితురాలు ఆరోపించింది. దీంతో అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇప్పుడు వినయ్ కుయ్యా అనే ఓ యూట్యూబర్ ఓ వ్యక్తిపై దాడి చేసి వివాదంలో చిక్కుకున్నాడు. అప్పు తీసుకున్న వ్యక్తి తిరిగి ఇవ్వకపోవడంతో తమ టీమ్ అతడిని ట్రాప్ చేసి పట్టుకున్నామని వీడియో చేశాడు. ఓ వ్యక్తికి 11 లక్షలు ఇవ్వాల్సి ఉండగా అవి తిరిగి ఇవ్వలేదని, ఫోన్ చేసినా ఎత్తడం లేదని చెప్పాడు. దీంతో తాము ఆ అప్పు తీసుకున్న వ్యక్తిని తమ టీంలోని ఓ అమ్మాయితో ట్రాప్ చేయించి పట్టుకున్నామని చెప్పాడు.

ఆ వ్యక్తిపై దాడి చేసిన వీడియోను సైతం సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. అయితే ఇదే వీడియోను ఓ లాయర్ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసి తెలంగాణలో లా అండ్ ఆర్డర్ ఏమైపోతుంది.. అంటూ అధికారులను, సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తూ పోస్ట్ పెట్టాడు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. అయితే అప్పు తీసుకుని తిరిగి ఇవ్వకపోతే పోలీసులకు ఫిర్యాదు చేయాలి, లీగల్ గా డీల్ చేసుకోవాలి. కానీ వినయ్ కుయ్యా కొందరు వ్యక్తులతో కలిసి అప్పు తీసుకున్న వ్యక్తిపై దాడి చేయడంతో అతడు చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకున్నట్టు అవుతుంది. కాబట్టి అతడిపై చర్యలు తీసుకోవాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే వినయ్ కుయ్యా దీన్ని కూడా కేవలం వ్యూవ్స్ కోసం ప్రాంక్ చేసి ఉంటాడని కూడా కొందరు అభిప్రాయపడుతున్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్



**హైదరాబాద్ పెన్ పవర్:** రైతులు, స్వయం సహాయక సంఘాలు, గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి పాలేరు నియోజకవర్గ పరిధిలోని నేలకొండపల్లి మండలం చెరువు మాదారం డిసిసిబి బ్రాంచిని చెరువు మాదారం గ్రామంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., సీపీ సునీల్ దత్‌లతో కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రైవేట్, కమర్షియల్ బ్యాంకులతో పోటీగా డీసీసీబీ శాఖలు ఆధునిక ఆర్థిక సేవలు అందిస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో ఖమ్మం డీసీసీబీ రూ. 5 కోట్ల లాభాలను ఆర్జించిందని కలెక్టర్ పేర్కొన్నారు.

# గల్ఫ్ మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది : సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన బత్తుల నర్సయ్య 42 మస్కట్ లో అకస్మాత్తుగా చనిపోయాడు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రతుకుదెరువు కోసం మస్కట్ వెళ్లి కంపెనీలో ఈ నెల 6న పని చేస్తుండగా గుండెపోటు వచ్చి అకస్మాత్తుగా చనిపోవడం జరిగిందని... అతని స్నేహితుల ద్వారా సమాచారం రావడం జరిగిందన్నారు. ఈ మేరకు మృతిని కుమారుడు రాకేష్ కూడా అదే బల్దియా కంపెనీలో పని చేయడంతో ఆ కంపెనీ రాకేష్ ను మంగళవారం ఇంటికి పంపించిందని.. మృతి చెందిన నర్సయ్య శవాన్ని ఇంటికి పంపించడం కోసం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను సంప్రదించగా.. అక్కడి ఎంబసీ తో మాట్లాడడం జరిగిందని శవాన్ని తొందరగా తెప్పించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గం ఇన్ చార్జి కేకే మహేందర్ రెడ్డి మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని పేర్కొన్నట్టు తెలిపారు ఇక్కడి నుండచి మస్కట్ ఎంబసీకి మృతునికి సంబంధించిన ఆధారాలను పంపించడం జరిగిందన్నారు. మృతుని భార్య రేణుక తో పాటు కుమారుడు రాకేష్ ను పరామర్శించి మనోధైర్యం కల్పించడం జరిగిందన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలి.. కలెక్టర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. మంగళవారం హాలియాలో నూతనంగా నిర్మిస్తున్న 30 పడకల ఆసుపత్రిని పరిశీలించి నెల రోజుల్లో ఆసుపత్రి ప్రారంభానికి కావలసిన పనులను పూర్తిచేయాలని జిల్లా అధికారి మాతృ నాయక్ ను ఆదేశించారు. ఆస్పత్రిలో నూతన ఎక్విప్ మెంట్ కు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని తద్వారా నిధులను మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు.సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉండడంతో ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. హాలియా మున్సిపాలిటీలో తాగునీటి సమస్యను అధిగమించేందుకు రూ.15 కోట్ల రూపాయల ఖర్చుతో అమృత్ స్కీం ( పబ్లిక్ హెల్త్ ) ద్వారా నూతనంగా నిర్మిస్తున్న వాటర్ ట్యాంకులను పరిశీలించి పనుల వేగవంతానికి కావలసిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా నిర్మాణ పనులు ఆగిపోవడంతో సంబంధిత కాంట్రాక్టర్ ను పిలిచి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఆయన వెంట డిసిహెచ్ మాతృనాయక్ మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ రాజా రమేష్, కమిషనర్ రవీందర్ రెడ్డి, మండల వైద్యాధికారి రామకృష్ణ, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు ఉన్నారు.

# రుతుపవనాలు వచ్చేశాయ్... అయినా ఉక్కపోత మాత్రం అలాగే




**హైదరాబాద్ పెన్ పవర్:** నైరుతి రుతుపవనాలు దేశవ్యాప్తంగా చురుగ్గా కదులుతున్నా యి. శనివారం నాటికి మరింత వేగవంతమైన రుతుపవనాలు తెలంగాణ, ఆంధ్రప్రదేవ్ లలో ప్రవేశించాయి. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు విజయవంతంగా విస్తరించాయి. తెలంగాణలోనూ రుతు పవనాలు ప్రవేశిం చాయి. భారత వాతావరణ శాఖ నివేదిక ప్రకారం.. ఇప్పటికే గోవా మొత్తం, తమిళనాడులోని మెజారిటీ ప్రాంతాలను ఇవి కప్పివేశాయి. అరేబియా సముద్రంలోని పశ్చిమ-మధ్య, తూర్పు-మధ్య ప్రాంతాలు, కర్ణాటక సహా బంగాళాఖాతంలో మెజారిటీ భాగం రుతుపవనాల ఆధీనంలోకి వచ్చింది. ఈశాన్య రాష్ట్రాలైన మిజోరం, మణిపూర్‌లలోకి కూడా ఇవి ప్రవేశించడంతో రుతుపవనాలు ఉత్తర దిశగా స్థిరంగా, ఆశాజనకంగా సాగుతున్నట్లు స్పష్టమవుతోంది. దీంతో వాతావరణం చల్లబడింది.

**ఆంధ్రప్రదేశ్ లో ఉష్ణోగ్రతలు...**

ఆంధ్రప్రదేశ్ లో ఉష్ణోగ్రతలు ఇంకా కొనసాగున్నాయి. అదే సమయంలో పలు చోట్ల వానలు పడుతున్నాయి. ఏపీలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించడంతో పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు, అనంతపురంలో అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం

ఉందని అమరావతి వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ ఐదు జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్షం హెచ్చరికలు జారీ చేసింది. అల్లూరి సీతారామరాజు, వైఎస్సార్ కడప, సత్యసాయి జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. తీరం వెంబడి, తీరం ఆవల ఈదురు గాలులు బలంగా వీస్తాయని చెప్పింది. రానున్న ఐదు రోజుల్లో ఉష్ణోగ్రతలు తగ్గనున్నాయని చప్పింది.

**తెలంగాణలోనూ ఉష్ణోగ్రతలు...**

తెలంగాణలోనూ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. అయితే ఉక్కపోత మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉంది. తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. గద్వాల్ జిల్లాలోకి రుతుపవనాలు ప్రవేశించినట్లు హైదరాబాద్ వాతావరణ

శఖ అధికారులు తెలిపారు. రెండు రోజుల్లో తెలంగాణ అంతటా విస్తరిస్తాయని చెప్పింది. రాబోయే రెండు మూడు రోజుల్లో రుతుపవనాలు మరింత వేగం పుంజుకోనున్నాయి. అయితే మరో వారం రోజుల పాటు తేలికపాటి వానలు మాత్రమే పడతాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. అక్కడక్కడ మోస్తరు వానలు పడే అవకాశముందని, రైతులు వాతావరణ శాఖ సూచనలను అనుసరించి తగిన జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. రుతుపవనాలు ప్రవేశించినా ఇంకా విద్యుత్తు వినియోగం మాత్రం తగ్గలేదు. అందుకు ఉక్కపోత కారణం.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ.. ముగ్గురు మృతి




**హైదరాబాద్ పెన్ పవర్:** ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ముగ్గురు మృతి చెందిన ఘటన దామరచర్ల మండలం వాడపల్లి సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దామరచర్ల మండలం వాడపల్లి గ్రామానికి చెందిన ధనుంజయరావు (45), ఉప్పుటల నరసింహారావు (42) ద్విచక్ర వాహనం పై వాడపల్లి నుంచి దామరచర్లకు వెళుతుండగా, దాచేపల్లికి చెందిన డెక్క వెంకటేశ్వర్లు (23) మరో ద్విచక్ర వాహనం పై ఎదురుగా వచ్చి బలంగా ఢీ కొట్టాడు.

ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు కాగా, ధనుంజయరావు అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన ఇద్దరిని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా, వెంకటేశ్వర్లు చికిత్స పొందుతూ మృతి చెందాడు. నరసింహారావును

మెరుగైన వైద్యం కోసం నల్గొండకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఒకే ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడంతో వాడపల్లి, దాచేపల్లి ప్రాంతాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి : ఎంపీ చామల

**హైదరాబాద్ పెన్ పవర్:** జిల్లా అభివృద్ధికి సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, పలువురు ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల పనితీరు, అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పురోగతి పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాసంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిని పూర్తి స్థాయిలో ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారుల పై ఉందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా పారదర్శకంగా వ్యవహరించాలని



సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి, వాటిని సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే వివిధ శాఖల్లో అభివృద్ధి పనులకు మంజూరైన నిధులను సమర్థవంతంగా వినియోగించి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# రాంగ్ రూట్ లో వస్తే అడ్డంగా బుక్కైనట్టే...
# 100 ప్రధాన మార్గాల్లో సీసీ కెమెరాలు..

**హైదరాబాద్, జూన్ 9, పెన్ పవర్:** ట్రాఫిక్ పోలీసులు లేరు కదా అని కాస్త దూరం తగ్గించుకోవడానికి అడ్డదారిలో బండి నడిపితే ఇకపై నేరుగా కెమెరా కంటికి చిక్కాల్సిందే. నగరంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్‌కు అడ్డుకట్ట వేసేందుకు ట్రాఫిక్ విభాగం పూర్తిగా సిద్ధమైంది. అడ్డదారిలో వెళ్తూ నిబంధనలు ఉల్లంఘిస్తే క్షణాల వ్యవధిలోనే మొబైల్‌కు ఈ-చలానా సందేశం వచ్చేలా ఏర్పాట్లు చేశారు. పదేపదే ఇలాంటి తప్పులకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయడానికి కూడా పోలీసులు వెనుకాడటం లేదు.నగరవ్యాప్తంగా వాహనదారులు అడ్డదారిలో ప్రయాణిస్తున్నట్లు సుమారు 200కు పైగా ప్రాంతాలను ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. వీటిలో అత్యంత ప్రధానమైన 100 మార్గాల్లో అత్యాధునిక సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించే వారిని ఈ కెమెరాల ద్వారా గుర్తించి, కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి నేరుగా జరిమానాలు విధిస్తున్నారు.ఎలాగైనా వెంటనే గమ్యస్థానానికి చేరాలనే తొందరతో వాహనదారులు తమ ప్రాణాలను పణంగా పెడుతున్నారు. ఈ సంవత్సరం కేవలం 5 నెలల వ్యవధిలోనే రాంగ్‌రూట్ ప్రయాణాల వల్ల 50కి పైగా ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల్లో కుటుంబానికి ఆధారమైన ఇద్దరు వ్యక్తులు మృత్యువాత పడ్డారు. ఉదయం, రాత్రి వేళల్లో రోడ్లు ఖాళీగా ఉంటాయని, పోలీసులు ఉండరనే ఉద్దేశంతో ఇష్టానుసారంగా ప్రయాణిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు.ఎదురుగా వాహనాలు వేగంగా దూసుకొస్తున్నా వినకుండా అడ్డదారిలో వచ్చే వాహనదారులు, పోలీసుల తనిఖీల్లో పట్టుబడినప్పుడు రకరకాల సాకులు చెబుతున్నారు. చుట్టూ తిరిగి రావడం ఇబ్బందని, కొద్ది దూరమే కదా వచ్చామంటూ మాయమాటలతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరికొందరైతే అడ్డదారిలో రావడమే కాకుండా పోలీసులతో గొడవకు దిగుతూ కేసుల్లో ఇరుక్కుంటున్నారు. ట్రాఫిక్ పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తున్న వారిపై ప్రతి నెల నమోదవుతున్న కేసుల్లో సగానికి పైగా (20 మందిపై కేసులు నమోదైతే అందులో 10 మంది) రాంగ్ సైడ్‌లో వచ్చే వాహనదారులే ఉంటుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.మలుపులు దూరంగా ఉన్నాయని కాలనీల్లోకి వెళ్లేందుకు రాంగ్‌సైడ్‌ను ఎంచుకునే వాహనదారులు, ట్రాఫిక్ చలానాల నుండి తప్పించుకోవడానికి నంబర్ ప్లేట్లను తొలగించడం లేదా మార్చడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నారు. నగరంలో కేవలం ఒక నెల వ్యవధిలోనే రాంగ్‌సైడ్ డ్రైవింగ్‌పై 30 ప్రాంతాల్లోనే ఏకంగా 2 లక్షలకు పైగా ఈ-చలానాలు నమోదు కావడం ఈ ఉల్లంఘనల తీవ్రతను నిరూపిస్తోంది.నగరంలో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఎదురవుతున్న ప్రాంతాలుగా షేక్‌పేట్, ఫిలింనగర్, బంజారాహిల్స్, యూసుఫ్‌గూడ, టోలిచౌకి, మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, అత్తాపూర్, చార్మినార్, అబిడ్స్, నారాయణగూడ, ఖైరతాబాద్, పంజాగుట్ట, బేగంపేట్, అమీర్‌పేట్, రాణిగంజ్, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, అఫ్జల్‌గంజ్, కాచిగూడ, సుల్తాన్‌బజార్ వంటి నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాలను గుర్తించారు. ఈ ప్రదేశాలలో అడ్డదారి ప్రయాణాల వల్ల తరచూ తీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.

# బీజేపీపై రేవంత్ మాటల దాడి పెంచడానికి కారణం అదేనా?




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల కాలంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని టార్గెట్ చేశారు. బీజేపీపై పదే పదే విమర్శలు చేస్తున్నారు. గత రెండేళ్లలో బీజేపీపై ఇలాంటి, ఈ స్థాయిలో రేవంత్ రెడ్డి విమర్శలు చేయలేదు. కానీ గత కొన్ని రోజుల నుంచి బీజేపీ కేంద్ర నాయకత్వం, మోదీ, కిషన్ రెడ్డిలతో సహా అందరిపైనా విమర్శలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సహాయ నిరాకరణ చేస్తుందన్నది రేవంత్ రెడ్డి ఆరోపణ. అయితే బీజేపీ నేతలు మాత్రం పాలన చేతకాక కేంద్ర ప్రభుత్వం పై రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నారంటున్నారు. గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే రేవంత్ రెడ్డి తనకు ప్రధాన ప్రత్యర్థి బీఆర్ఎస్ కాదని, బీజేపీ మాత్రమేనని ఫిక్సయినట్లు తెలిసింది.

**అనేక విషయాల్లో...**

తెలంగాణలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని అన్నదాతలు ఆందోళనకు దిగుతున్నారు. అయితే ఇందుకు కేంద్ర ప్రభుత్వం సహకరించడం లేదని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. మరో వారం రోజుల్లో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం సేకరిస్తుందని, దానిని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. అందుకు కిషన్ రెడ్డి కూడా కేంద్రంతో సహకరించాలని కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వంలో రాష్ట్రానికి రావాల్సిన అనుమతులను కిషన్ రెడ్డి కావాలని అడ్డుకుంటున్నారంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. మెట్రో రైలు విస్తరణ, మూసీ సుందరీకరణ పనులకు కేంద్రం సహకరించకపోవడానికి కిషన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం పెద్దలతో మాట్లాడినందునేనని రేవంత్ ఆరోపిస్తున్నారు.

**కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని...**

అలాగే తుమ్మిడి హట్టి ప్రాజెక్టుకు సంబంధించి అవసరమైన స్థలం కోసం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తో చర్చించాలనుకున్నప్పటికీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాత్రం అందుకు సహకరించడం లేదని చెబుతున్నారు. ఇలా దాదాపు అన్ని అంశాల్లోనూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కిషన్ రెడ్డిని కూడా రేవంత్ రెడ్డి టార్గెట్ చేయడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల కోసమే ఈ విమర్శలు చేస్తున్నారని బీజేపీ ఆరోపిస్తుంది. బీజేపీ తెలంగాణలో పుంజుకుంటుందని భావించి రేవంత్ రెడ్డి డైవర్షన్ డ్రామాలకు తెరలేపుతున్నారంటూ బీజేపీ చీఫ్ రామచంద్రరావు లాంటి నేతలు ఆరోపిస్తున్నారు. మొత్తం మీద తెలంగాణ రాజకీయాల్లో రేవంత్ వర్సెస్ కిషన్ రెడ్డి మధ్య మాటల యుద్ధం వాడి వేడిగా జరుగుతుంది.

# వానాకాలం ముందే “గ్రేటర్” చేయాల్సిన పనులివే




**హైదరాబాద్ పెన్ పవర్:** వానా కాలం వచ్చేసింది. ఇక హైదరాబాద్ నగర పాలక సంస్థ అధికారులు, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. భారీ వర్షాలు పడితే హైదరాబాద్ నగరం నీటిలో తేలియాడుతుంది. రహదారులన్నీ జలమయమవుతాయి. నాలాలు పొంగి రహదారులపై ప్రవహిస్తాయి. నైరుతి రుతుపవనాలు తెలంగాణలో ప్రవేశించడంతో హైదరాబాద్ నగరంలో వానాకాలం కంటే తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తపై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో పాటు మిగిలిన శాఖల అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి. కానీ ఇప్పటి వరకూ అలాంటి చర్యలు తీసుకున్నట్లు ఎటువంటి సమాచారం లేదు.

**నాలాలు పొంగుతూ...**

వర్షాకాలంలో హైదరాబాద్ నగరంలో తరచూ నాలాలు పొంగి పొంగుతాయి. నాలాలను ముందుగానే క్లీన్ చేయాల్సి ఉంటుంది. అలాగే రహదారులు కూడా ముందుగానే మరమ్మతులు చేయాల్సి ఉంది. రోడ్లపై ఇప్పటికే నగరంలో అనేక గుంతలతో నిండిపోయాయి. వానపడినప్పుడు అవి కనిపించక వాహనదారులు అందులో పడిపోయి ప్రమాదానికి గురయ్యే అవకాశాలున్నాయి. భారీ వర్షాలు పడకముందే రహదారులు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది. దీంతో పాటు రహదారులపైకి నీరు ప్రవేశించే ప్రాంతాలను గుర్తించి అక్కడ సరైన చర్యలు తీసుకోవాలి. మ్యాన్ హోల్ మూతలు పటిష్టంగా ఉన్నాయో? లేదో? చూసుకోవాల్సిన బాధ్యత కూడా జీహెచ్ఎంసీ అధికారులు తీసుకోవాల్సి ఉంటుంది.

**పురాతన భవనాలు...**

ఏటా భారీ వర్షాలకు మ్యాన్ హోల్స్ లో పడి మరణించడం సర్వసాధారణంగా మారింది. అలాగే రహదారులపైకి నీరు చేరుతుండటంతో ట్రాఫిక్ కు ఇబ్బందిగా మారుతున్నాయి. గంటల తరబడి వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అందుకే ముందుగా గుర్తించిన ప్రాంతాల్లో రహదారులపై నీరు నిలవకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని హైదరాబాద్ వాసులు కోరుతున్నారు. మరొకవైపు పురాతన భవనాలను కూడా గుర్తించాల్సి ఉంటుంది. భారీ వర్షాలకు అవి కూలి ప్రమాదాలు సంభవించే ఛాన్స్ ఉంది. ఇప్పటికైనా ప్రమాదం జరగకముందే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేలుకోవాల్సి ఉంది. లేకుంటే ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు.

# అర్ అండ్ బీ ఈఎన్సీ ఇంటిపై ఏసీబీ దాడులు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆర్.అండ్.బి. ఈ ఎన్ సి అధికారి మోహన్ నాయక్ పై ఏసీబీ దాడులు జరిపింది. మంగళవారం ఉదయం నుంచి మియాపూర్ లోని మోహన్ నాయక్ నివాసం లో సోదాలు కొనసాగుతున్నాయి. మోహన్‌నాయక్ ఇంటి తో పాటు ఆయన బంధువుల ఇళ్లలోనూ ఉదయం నుండి దాడులు జరగుతున్నాయి. మియాపూర్ లోని వసంత సిటీ విల్లా నెంబర్ 98 లో మోహన్ నాయక్ వుంటున్నారు.

# సర్ కార్యక్రమంలో పాల్గోనాలి శేఖర్ కమ్ముల

**సికింద్రాబాద్: పెన్ పవర్:** ఓటు రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని. ప్రముఖ చిత్ర దర్శకులు శేఖర్ కమ్ముల అన్నారు. మంగళవారం పద్మారావు నగర్ లోని ఆయన నివాసంలో ప్రత్యేక ఓటరు సవరణ ( కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్ కార్యక్రమం గురించి. సనత్ నగర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి (జు=హ) వివరించారు. దర్శకులు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరు ూ×= కార్యక్రమంలో పాల్గొనాలని, జాబితా లో తమ పేరు ఉండేలా పరిశీలన చెలుకోవడం తప్పని సరి అన్నారు.

# కారును ఢీకొన్ డీసీఎం... ప్రయాణికులు క్షేమం

**రంగారెడ్డి: పెన్ పవర్:** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. మహాలక్ష్మి టిఫిన్ సెంటర్ ఎదురుగా డీసీఎం-కార్ ఢీ కొన్నాయి. ముందు వెళ్తున్న కారును వెనుక నుంచి డీజీఎం ఢీకొట్టింది. ప్రమాదంతో కారు డివైడర్ పైకెక్కింది. ఘటనతో రోడ్డుపై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ట్రాఫిక్ను క్లియర్ చేసి వాహనాల రాకపోకలు పునరుద్ధరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అతివేగమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని పోలీసుల ప్రాథమిక అంచనా. ప్రమాదంలో ప్రాణనష్టం లేదని సమాచారం.

# కార్పోరేట్ కాలేజీల ఫీజు దోపిడి అరికట్టాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ, భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్ లోని హైయ్యర్ ఎడ్యుకేషన్ ముందు ఆందోళన జరిగింది. విద్యార్థులను మరియు తల్లిదండ్రులను తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ, భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) తెలంగాణ రాష్ట్ర శాఖ నాయకులు, హైయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ కు వినతిపత్రం అందజేసారు.

## రామంతాపూర్లో దోపిడీ ముఠా అరెస్ట్..

**నలుగురు రిమాండ్కు, బాలుడు సీసీఎల్ హోంకు తరలింపు**

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉప్పల్ పిఎస్ పరిధిలోని రామంతాపూర్లో దోపిడీలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల ముఠాను ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.4,000 నగదు, నేరానికి ఉపయోగించిన యాక్టివా ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. జూన్ 7 అర్ధరాత్రి 1 గంట సమయంలో (తెల్లవారితే జూన్ 8) లక్ష్మీనారాయణ కాలనీకి చెందిన చంద్రశేఖర్ తన స్నేహితులతో కలిసి పెట్రోల్ కోసం వెళ్తుండగా మోడ్రన్ బేకరీ సమీపంలో నిందితులు దాడి చేసి శివకాంత్ వద్ద ఉన్న రూ.4,000 నగదును లాక్కొని పరారయ్యారు. ఈ ఘటనలో చంద్రశేఖర్ తలకు గాయమైంది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఉప్పల్ పోలీసులు దర్యాప్తు చేపట్టి రామంతాపూర్ డీ-మార్ట్ సమీపంలో నిందితులను పట్టుకున్నారు. విచారణలో రాత్రివేళ ఒంటరిగా వెళ్లే వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని దోపిడీలకు పాల్పడుతున్నట్లు తేలింది. అరెస్టైన నలుగురు నిందితులను కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు. కేసులో ఉన్న బాలుడిని సీసీఎల్ హోంకు తరలించారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు బృందాన్ని అధికారులు అభినందించారు.

## రామంతాపూర్లో దోపిడీ ముఠా అరెస్ట్..

**నలుగురు రిమాండ్కు, బాలుడు సీసీఎల్ హోంకు తరలింపు**

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉప్పల్ పిఎస్ పరిధిలోని రామంతాపూర్లో దోపిడీలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల ముఠాను ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.4,000 నగదు, నేరానికి ఉపయోగించిన యాక్టివా ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. జూన్ 7 అర్ధరాత్రి 1 గంట సమయంలో (తెల్లవారితే జూన్ 8) లక్ష్మీనారాయణ కాలనీకి చెందిన చంద్రశేఖర్ తన స్నేహితులతో కలిసి పెట్రోల్ కోసం వెళ్తుండగా మోడ్రన్ బేకరీ సమీపంలో నిందితులు దాడి చేసి శివకాంత్ వద్ద ఉన్న రూ.4,000 నగదును లాక్కొని పరారయ్యారు. ఈ ఘటనలో చంద్రశేఖర్ తలకు గాయమైంది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఉప్పల్ పోలీసులు దర్యాప్తు చేపట్టి రామంతాపూర్ డీ-మార్ట్ సమీపంలో నిందితులను పట్టుకున్నారు. విచారణలో రాత్రివేళ ఒంటరిగా వెళ్లే వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని దోపిడీలకు పాల్పడుతున్నట్లు తేలింది. అరెస్టైన నలుగురు నిందితులను కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు. కేసులో ఉన్న బాలుడిని సీసీఎల్ హోంకు తరలించారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు బృందాన్ని అధికారులు అభినందించారు.

## డబ్బులు ఇచ్చుకో... నకిలీ పట్టా పుచ్చుకో..!

**హైదరాబాద్ పెన్ పవర్:** జిల్లా సి.బెళగల్ మండల పరిధిలోని తిమ్మందొడ్డి గ్రామంలో నకిలీ ఇంటి పట్టాల వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. ప్రభుత్వ భూములే లక్ష్యంగా, అమాయక ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని లక్షలాది రూపాయల చేతులు మారుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. “డబ్బులు ఇచ్చుకో.. నకిలీ పట్టా పుచ్చుకో” అనే చందంగా గ్రామంలో బహిరంగంగానే భూ అక్రమాలు జరుగుతున్నాయని గ్రామస్తులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ స్థలాలను అడ్డగోలుగా ఆక్రమించేందుకు కొందరు రాజకీయ నాయకులు, దళారులు చేతులు కలిపి నకిలీ పత్రాలను సృష్టిస్తున్న తీరు స్థానికంగా తీవ్ర దుమారం రేపుతోంది.అసలు వివాదం ఏమిటి?

గ్రామానికి చెందిన తెలుగు వెంకటేశ్వరమ్మ అనే మహిళకు గతంలో ప్రభుత్వం న్యాయబద్ధంగా ఇంటి పట్టా మంజూరు చేసింది. ఆర్‌సీ నెం. 135/85 కింద 20 ఫిబ్రవరి 1999న ఆమెకు 240-బి ప్లాట్‌ను ప్రభుత్వం కేటాయించింది. అప్పటి నుండి ఆ స్థలంపై ఆమె సర్వహక్కులు కలిగి ఉన్నారు. అయితే, ఇటీవల కాలంలో ఆ స్థలంపై కొందరు అక్రమార్కుల కన్ను పడింది. అదే స్థలానికి బెస్త పెద్ద వెంకటరాముడు అనే వ్యక్తి పేరుతో మరొక నకిలీ పట్టాను సృష్టించి, తెలుగు వెంకటేశ్వరమ్మకు చెందిన స్థలాన్ని అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. దీంతో బాధితురాలు ఆందోళనకు గురై న్యాయం కోసం గళమెత్తారు.

మరణించిన వ్యక్తి పేరిట పట్టా ఎలా వచ్చింది?

ఈ నకిలీ పట్టాల వ్యవహారంలో ఒక విస్తుపోయే నిజం వెలుగులోకి వచ్చింది. బాధితురాలు తెలుగు వెంకటేశ్వరమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. ఏ వ్యక్తి పేరునైతే ఇప్పుడు నకిలీ పట్టా సృష్టించారో, ఆ బెస్త పెద్ద వెంకటరాముడు అనే వ్యక్తి 1980 సంవత్సరంలోనే మరణించారు.

“1980లోనే మరణించిన వ్యక్తి పేరుపై, తిరిగి 1999లో ప్రభుత్వ ఇంటి పట్టా ఎలా మంజూరు అవుతుంది? మరణించిన వ్యక్తి వచ్చి దరఖాస్తు చేసుకున్నాడా? లేక అధికారులు వచ్చి ఆయన సమాధి దగ్గర పట్టా ఇచ్చారా? దీనికి రెవెన్యూ అధికారులే సమాధానం చెప్పాలి” అని బాధితురాలు నిలదీశారు.

ఈ ఒక్క ఉదాహరణ చాలు గ్రామంలో ఏ స్థాయిలో నకిలీ పట్టాల దందా సాగుతుందో అర్థం చేసుకోవడానికి అని స్థానికులు పేర్కొంటున్నారు. సూత్రధారి ఆయనే.. గ్రామస్తుల సంచలన ఆరోపణలు

తిమ్మందొడ్డి గ్రామంలో సాగుతున్న ఈ నకిలీ పట్టాల దంద వెనుక ఓ బలమైన రాజకీయ హస్తం ఉందని గ్రామస్తులు నేరుగా ఆరోపిస్తున్నారు. గ్రామంలో అధికార పార్టీ నాయకుడిగా చలామణి అవుతున్న బి. సూర్యచంద్ర అనే వ్యక్తి ఈ వ్యవహారానికి ప్రధాన సూత్రధారి అని విమర్శలు వస్తున్నాయి.

# రేవంత్ మైండ్ గేమ్ లో కేసీఆర్

**హైదరాబాద్, జూన్ 9, పెన్ పవర్:**
కేసీఆర్ దమ్ముంటే అసెంబ్లీకి రావాలి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనపై చర్చ పెడదాం. ఒకవేళ ఆ చర్చలో నేను ఓడిపోతే అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ కు క్షమాపణలు చెబుతా" "వచ్చే ఎన్నికల్లో నా సంగతి చూస్తానంటున్న కేసీఆర్ కు పాలమూరు గడ్డపై సవాలు విసురుతున్నా. నిన్ను మళ్లీ మొలకెత్తనివ్వం. మీ పార్టీ జెండాలు ఎగురనివ్వం. గద్దెలు కూలుతాయి. పార్టీ గుర్తును మర్చిపోవాల్సిందే" "వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి రావటం ఖాయం. ఔర్ ఏక్ బార్.. కాంగ్రెస్ సర్కార్. కాంగ్రెస్ సర్కారు ఏర్పాటు తథ్యం. వచ్చే ఎన్నికల్లో ఆయన డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించిన ఊళ్లలో కేసీఆర్ ఓట్లు అడగాలి. నేను ఇందిరమ్మ ఇళ్లు కట్టిన ఊళ్లల్లో ఓట్లు అడుగుతా. ఇలా చేస్తే కేసీఆర్ కు డిపాజిట్లు కూడా రావు'. "పాలూమరు ప్రాజెక్టులపై పాదయాత్ర చేస్తామని బీఆర్ఎస్ నాయకులు బయలుదేరారు. పాలమూరు నుంచి కాశీ వరకు పొర్లుదండాలు పెట్టినా వాళ్ల పాపాలు తీరవు. ప్రజలు క్షమించరు" "ప్రజలు ఇచ్చిన ధైర్యంతో గల్లీలో ఉండే కేడీతోనైనా.. ఢిల్లీలో ఉండే మోడీతో అయినా కొట్లాడతా. కేసీఆర్ మేకవన్నె పులి అని గుర్తించక రెండుసార్లు ముఖ్యమంత్రి చేశాం. దొంగలకు సద్దులు మోసే వారితో జాగ్రత్తగా ఉండాలి. మన వారైనా అప్రమత్తత అవసరం. వనపర్తిలో ఒకరు.. పాలమూరులో ఒకరు మోపు అయ్యారు.తాజాగా మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో ప్రజాపాలన - ప్రగతి ఉత్సవాల సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో కీలకమైనవి. ఎప్పటిలానే ఆయన తరచూ తాను చెప్పే కొన్ని మాటల్ని ఈ సభలోనూ రిపీట్ చేశారు. ఎప్పటిలానే మరోసారి కేసీఆర్ కు సవాలు విసిరారు. గతంలో అసెంబ్లీకి రావాలని తరచూ కోరే ఆయన..ఇటీవల కాలంలో అసెంబ్లీలో చర్చకు రావాలన్న ఛాలెంజ్ చేశారు. గతానికి ఈసారి తేడా ఒక్కటే. అసెంబ్లీలో నిర్వహించే చర్చలో తాను కానీ ఓడితే అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ కు క్షమాపణలు చెబుతానంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటనలు

తెలంగాణాలో రాజకీయాన్ని ఏకపక్షం చేసుకోవాలని కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నట్లుగా కనిపిస్తోంది. రాజకీయాల్లో అదను చూసి దెబ్బ తీయాలని సామెత ఉంది. విపక్షం వీక్ గా ఉన్నపుడే జోరు చేయాలని తెలిసిన వారే ముందుకు సాగుతారు. రేవంత్ రెడ్డి ఇపుడు అదే పంథాను అనుసరిస్తున్నారు. బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ అయితే గత రెండున్నరేళ్ళుగా ఫాం హౌజ్ లోనే ఉంటున్నారు. ఓటమి తరువాత ఎందుకో ఆయన మునుపటి మాదిరిగా దూకుడు చేయడం లేదు. దాంతో ఈ అవకాశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అతి పెద్ద అడ్వాంటేజ్ గా తీసుకుని స్పీడ్ పెంచేశారు అని అంటున్నారు. రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఎన్నికలు నేడో రేపో అన్నట్లుగా ఆయన హడావుడి చేస్తున్నారు. తాజాగా చూస్తే ఆయన బీఆర్ఎస్ కి బలం ఉంది అన్న చోట పాలమూరు లో పర్యటించారు. అక్కడ భారీ బహిరంగ సభను నిర్వహించడమే కాదు ఏకంగా కేసీఆర్ కే సవాల్ చేశారు. తన రెండున్నరేళ్ల పాలన కేసీఆర్ పదేళ్ల పాలనకు తేడా ఏంటో చర్చిద్దాం సిద్ధమేనా అని సవాల్ చేశారు. కేసీఆర్ చర్చకు రెడీ అంటే తాను కూడా రెడీ అన్నారు. అభివృద్ధి సంక్షేమం విషయంలో తాను బీఆర్ఎస్ కంటే మెరుగైన పాలన అందిస్తున్నానని రేవంత్ రెడ్డి చెప్పుకున్నారు. ఇక ఈ మధ్య కాలంలో అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని తమ ప్రభుత్వం ఏమి చేసిందో తాను చెబుతాను అని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు.కేసీఆర్ అయితే జనం లోకి రావడం లేదు. ఆయన గత డిసెంబర్ లో ప్రెస్ మీట్ పెట్టారు. ఒక రోజు శీతాకాల సమావేశాలకు అటెండ్ అయ్యారు. 2026 లో కొత్త ఏడాదిలో మూడు ప్రాంతాలలో మూడు భారీ బహిరంగ సభలు పెడతామని కూడా ప్రకటించారు. కానీ అవేమీ జరగలేదు. యధా ప్రకారం కేసీఆర్ ఫాం హౌజ్ కే పరిమితం అయిపోయారు. మరో వైపు బీఆర్ఎస్ నుంచి కవిత బయటకు వెళ్ళి కొత్త పార్టీని పెట్టుకుంది ఆమె బాణాలు బీఆర్ఎస్ మీదనే ఎక్కుపెడుతోంది. అదొక చికాకు అనుకుంటే హరీష్ రావు బీజేపీలో చేరిపోతున్నారని కాంగ్రెస్ నేతలు చేస్తున్న ప్రకటనలు మరో చికాకుగా మారాయి. వాటికి హరీష్ రావు ధీటుగా బదులిస్తూ ఖండిస్తున్నప్పటికీ జనంలో గులాబీ పార్టీ రేకులు విడిపోతున్నాయని చెప్పడానికే ఈ వ్యూహాత్మకమైన విమర్శలు అన్నది కూడా ఉంది. ఇక కేటీఆర్ విమర్శలు కానీ ఆయన స్టేట్మెంట్స్ కానీ కాంగ్రెస్ పట్టించుకోవడం లేదు. తన మీదకు ఇద్దరు నాయకులను వదిలేశారని కానీ వారి వల్ల ఏమీ కాదని రేవంత్ రెడ్డి హరీష్ కేటీఆర్ లను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు గమనార్హం. తనకు సమ ఉజ్జీ కేసీఆర్ తప్ప బీఆర్ఎస్ లో ఎవరూ కారని రేవంత్ రెడ్డి చెప్పకనే చెబుతున్నారని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే కేసీఆర్ ఇప్పటప్పట్లో వచ్చే అవకాశం అయితే కనిపించడం లేదని అంటున్నారు. దాంతో రేవంత్ రెడ్డి దూకుడు రాజకీయం తెలంగాణాలో కొనసాగుతోంది. పైగా 2034 వరకూ మాదే అధికారం అని బల్ల గుద్ది మరీ రేవంత్ రెడ్డి చెబుతున్నారు.

# రేవంత్ వర్సెస్ పవన్

**హైదరాబాద్, జూన్ 9, పెన్ పవర్: ):** సాధారణంగా రాజకీయాలలో కొందరి మధ్య వైరం అనేది అంత ఈజీగా సాధ్యం కాదు. ఎందుకంటే వారి మధ్య అటువంటి వ్యవహారాలు ఎప్పుడూ చోటు చేసుకోవు కాబట్టి.. ప్రజలు ఆ విధంగా ఆలోచించరు. కానీ తెలంగాణలో అందుకు విరుద్ధమైన పరిస్థితులు చోటుచేసుకున్నాయి.. ఎవరు ఊహించని విధంగా.. కలలో కూడా అనుకోని విధంగా రాజకీయ వైరం ఏర్పడింది. అది కాస్త ఒక రకమైన సంచలనానికి దారితీసింది. ఇది ఎటువైపు వెళుతుంది.. దేని వైపు దారితీస్తుందో చూడాలి.ప్రొఫెసర్ నాగేశ్వర్ మాట్లాడిన మాటల తర్వాత.. అది రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ సంచలనం సృష్టించిన తర్వాత.. ఈ ఎపిసోడ్లోకి కాంగ్రెస్ నాయకులు వచ్చేసారు. ఆ విశ్లేషకుడిని బాధిత పక్షం లాగా చూపించేందుకు ప్రయత్నాలు చేశారు. ముందుగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ ఈ వ్యవహారంలోకి ప్రవేశించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను హైదరాబాద్ ఖాళీ చేసి వెళ్లిపోవాలని.. డిమాండ్ చేశారు. ఆ తర్వాత జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ ప్యాకేజి స్టార్ అంటూ మండిపడ్డారు. ఇక టీఆర్ఎస్ అధినేత్రి పళ్లు రాలుతాయి అంటూ పవన్ కళ్యాణ్ మీద మండిపడ్డారు. కాంగ్రెస్ మంత్రి పొన్నం ప్రభాకర్ పవన్ కళ్యాణ్ బిజెపి, బీఆర్ఎస్ కు అమ్ముడుపోయిన వ్యక్తి అని.. ఆయన ఒక ప్యాకెజిస్టార్ అంటూ ఆరోపించారు..ఈ పరిణామాల తర్వాత పవన్ కళ్యాణ్ స్పందించారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యలను పెద్దగా లెక్కలోకి తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఎప్పుడైతే హస్తం పార్టీ నాయకులు తనమీద విమర్శలు చేయడం మొదలుపెట్టారో ఆయన నేరుగా రంగంలోకి దిగారు. అంతేకాదు.. తెలంగాణలోని గచ్చిబౌలి ప్రాంతంలో సంధ్య కన్వెన్షన్ హాల్ లో అంతర్గత సమావేశం నిర్వహించుకుంటామని తెలంగాణ పోలీసులకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ప్రభుత్వం చివరి నిమిషంలో పవన్ కళ్యాణ్ కు హ్యాండ్ ఇచ్చింది. దీనికి తెలంగాణ పోలీసులు చెప్పిన కారణమేంటంటే.. ప్రొఫెసర్ నాగేశ్వర్ మీద జనసేన నాయకులు విమర్శలు చేయడం ద్వారా.. తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతిన్నది.. తెలంగాణ ప్రజలు పవన్ కళ్యాణ్ మీద ఆగ్రహంగా ఉన్నారు.. అందువల్ల ఈ సమావేశానికి అనుమతి ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. జన సేన అధినేత తన గృహం నుంచి విలేకరుల సమావేశం నిర్వహించారు. చాలా ఆవేశంగా మాట్లాడారు. తాను ఇక్కడ పోటీ చేసే విషయం మీద స్పష్టత ఇచ్చారు. పోరాటల పురిటిగడ్డలో ఎందుకు సమావేశంనిర్వహిస్తున్న విషయం మీద కూడా క్లారిటీ ఇచ్చారు. జనసేన అధినేత మీద కవిత ఆరోపణలు చేస్తే ఒక రకంగా తీసుకోవచ్చు. ఎందుకంటే ఆమెకు ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకమైన గుర్తింపు కావాలి. అందువల్లే ఆమె అలా చేస్తుందనుకోవచ్చు. భారత రాష్ట్ర సమితి పవన్ కళ్యాణ్ మీద విమర్శలు చేస్తే.. దాన్ని కూడా ఒక రకంగా తీసుకోవచ్చు. ఎందుకంటే భారత రాష్ట్ర సమితికి ఆంధ్రా ప్రాంతం మీద.. అక్కడి రాజకీయ నాయకుల మీద విమర్శలు చేస్తేనే ఆ పార్టీకి మనుగడ. అదే గనుక లేకపోతే ఆ పార్టీకి తెలంగాణలో కొనసాగింపు ఉండదుభారత రాష్ట్ర సమితి నుంచి కవిత వరకు ఏపీ డిప్యూటీ సీఎం మీద విమర్శలు చేశారంటే దాని వెనక ఒక అర్థం ఉంది. కానీ కాంగ్రెస్ నాయకులు ఈ స్థాయిలో జనసేన అధినేత మీద విమర్శలు చేయడం నిజంగా ఆశ్చర్యం. రేవంత్ రెడ్డి ఆదేశాల లేకుండా వారు ఇలా చేశారనుకోవడానికి లేదు. కానీ ఈ ఉద్దేశ్యాలు ఆశించి కాంగ్రెస్ పార్టీ ఇలాంటి విమర్శలు చేస్తుందో అర్థం కావడం లేదు..త్వరలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మున్సిపల్ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికలు అన్ని పార్టీలకు అత్యంత ప్రతిష్టాత్మకం. అలాంటప్పుడు తెలంగాణ సెంటిమెంట్ రగిలితేనే ఓట్లు పడతాయని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందువల్లే జనసేన అధినేత మీద ఈ స్థాయిలో విమర్శలు చేసినట్టు కనిపిస్తోంది. కానీ హైదరాబాదులో సెటిలర్ ఓటర్లు చాలా ఎక్కువగా ఉన్నారు. పవన్ కళ్యాణ్ మీద విమర్శలు చేస్తే..ఆంధ్రా వాదం మీద ఆరోపణలు చేస్తే అప్పుడు ఆ ఓట్లు వేరే పార్టీ వైపు వెళ్లే అవకాశం ఉంది.మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో పోటీ చేస్తానని జనసేనాని స్పష్టం చేశారు. అలాంటప్పుడు కాంగ్రెస్ ఎందుకు అతడిని టార్గెట్ చేసినట్టు.. కాంగ్రెస్ జాతీయ పార్టీ.. మన పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్లో కూడా రాజకీయాలు చేస్తోంది. అలాంటప్పుడు పవన్ కళ్యాణ్ విషయంలో రేవంత్ ఇలాంటి వైఖరి ఎందుకు తీసుకున్నారు.. భారత రాష్ట్ర సమితికి అవకాశం ఇవ్వకూడదనా.. పవన్ కళ్యాణ్ వస్తే భారత రాష్ట్ర సమితికి ప్రయోజనం దక్కుతుందనా.. ఈ ప్రశ్నలు రాజకీయ విశ్లేషకులు వేస్తున్నారు.. ఒకవేళ ఇదే విధానం కనుక రేవంత్ రెడ్డిది అయితే.. ఆయన ముందుగానే మేల్కొన్నట్టు..కానీ, గత ఎన్నికల్లో సెటిలర్ ఓటర్లు భారత రాష్ట్ర సమితి వైపు మొగ్గు చూపించారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ విషయంలో రేవంత్ రెడ్డి కొనసాగించిన వైఖరి వల్ల వారి ఓట్లు ఎటువైపు వెళ్తాయో చూడాల్సి ఉంది. కాకపోతే ప్రొఫెసర్ నాగేశ్వర్ అన్న వ్యాఖ్యల ద్వారా గోటితో పోయే వ్యవహారాన్ని ఇక్కడ దాకా తీసుకొచ్చారు. రెండు రాష్ట్రాల మధ్య వివాదంగా మార్చారు. అయితే ఇది ఎక్కడదాకా దారి తీస్తుందో చూడాల్సి ఉంది.

# ప్రయాణికులకు తప్పని తిప్పలు

**హైదరాబాద్ పెన్ పవర్:** మంత్రాలయం నుంచి కర్నూలు జిల్లా కేంద్రానికి రోడ్డు మార్గం ద్వారా ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా ఇసుక టిప్పర్ వాహనాల నిరంతర రాకపోకల వల్ల రహదారులు పూర్తిగా దెబ్బతిని, ప్రయాణం నరకప్రాయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాత్రి, పగలు తేడా లేకుండా భారీ సంఖ్యలో ఇసుక టిప్పర్ వాహనాలు సంచరిస్తుండటంతో రోడ్ల పరిస్థితి రోజురోజుకు అధ్వాన్నంగా మారుతోంది. ఈ సమస్యపై సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామాల్లో నియమితులైన ప్రత్యేక అధికారులు ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సి.బెళగల్ మండల పరిధిలోని తిమ్మందొడ్డి గ్రామం వద్ద పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఇసుక వాహనాల అధిక రద్దీ కారణంగా బీటీ రహదారి మొత్తం గుంతలమయంగా మారిపోయింది. రహదారిపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు, బస్సు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతలను తప్పించుకునే క్రమంలో

ప్రమాదాల బారిన పడే పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయి.విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, అత్యవసర పనుల నిమిత్తం ప్రయాణించే ప్రజలు ప్రతిరోజూ అవస్థలు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గుంతల్లో నీరు నిలిచిపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దెబ్బతిన్న రహదారులను వెంటనే మరమ్మతు చేయడంతో పాటు, ఇసుక వాహనాల నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని రహదారి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

03

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

కోర్టు పబ్లికేషన్ యాడ్స్

కేవలం

యాడ్ 500/-

'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి

# రేవంత్ రాజకీయం నార్త్ జనానికి దూరమౌతున్న కాంగ్రెస్

**హైదరాబాద్, జూన్ 9, పెన్ పవర్:**
తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇటీవల జాతీయ వేదికలపై దక్షిణాది ఆత్మగౌరవ వాదాన్ని అత్యంత అగ్రెసివ్‌గా వినిపిస్తూ దేశ రాజకీయాల్లో సరికొత్త చర్చకు తెరలేపారు. ముఖ్యంగా ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన , కేంద్రం నుంచి వచ్చే నిధులు , పన్నుల పంపిణీలో జరుగుతున్న అసమానతలపై ఆయన ఎక్కుపెట్టిన విమర్శలు జాతీయస్థాయిలో హాట్ టాపిక్‌గా మారాయి. మేము కేవలం పన్నులు చెల్లిస్తూ, ఢిల్లీకి సలాం కొట్టే ద్వితీయ శ్రేణి పౌరులం కాబోం అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కేవలం ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవేదన మాత్రమే కాదు.. ఒక దీర్ఘకాలిక రాజకీయ వ్యూహంగా విశ్లేషకులు భావిస్తున్నారు.ఒక జాతీయ పార్టీ తరపున ముఖ్యమంత్రిగా ఉంటూ ఇలాంటి ప్రాంతీయ సెంటిమెంట్‌ను, ముఖ్యంగా ఉత్తరాది వర్సెస్ దక్షిణాది వాదాన్ని లేవనెత్తడం వెనుక కాంగ్రెస్ పార్టీ మారుతున్న అంతర్గత రాజకీయ సమీకరణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గత కొన్ని ఎన్నికల సరళిని పరిశీలిస్తే, ఉత్తరాది రాష్ట్రాలలో కాంగ్రెస్ ఆశించిన స్థాయిలో పుంజుకోలేకపోతోంది. అదే సమయంలో కర్ణాటక, తెలంగాణ వంటి దక్షిణాది రాష్ట్రాలు కాంగ్రెస్‌కు ప్రధాన ఆర్థిక, రాజకీయ వనరులుగా మారాయి. ఉత్తరాదిపై ఆశలు వదులుకోకపోయినా, తమకు పెట్టని కోటగా మారిన దక్షిణాదిని మరింత పటిష్టం చేసుకోవాలనే వ్యూహంలో భాగంగానే రేవంత్ రెడ్డి చేత కాంగ్రెస్ అధిష్ఠానం ఈ తరహా వాయిస్ వినిపిస్తోందని భావించవచ్చు.ఈ మొత్తం వ్యవహారంలో రేవంత్ రెడ్డి కేవలం తెలంగాణ ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా, దక్షిణాదిలో కాంగ్రెస్ పార్టీకి ఒక బలమైన పిల్లర్ గా రూపాంతరం చెందుతున్నారు. నియోజకవర్గాల పునర్విభజన కేవలం జనాభా ప్రాతిపదికన జరిగితే, జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసినందుకు దక్షిణాది రాష్ట్రాలు రాజకీయ ప్రాధాన్యతను కోల్పోతాయని రేవంత్ రెడ్డి గణాంకాలతో సహా హెచ్చరిస్తున్నారు. ఈ మేరకు ఆయన తమిళనాడు సీఎం ఎం.కె. స్టాలిన్, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య వంటి ఇతర దక్షిణాది నేతలకు లేఖలు రాస్తూ అందరినీ ఏకం చేసే ప్రయత్నం చేయడం ద్వారా ప్రాంతీయ పార్టీల కంటే తానే ఈ వాదాన్ని బలంగా మోయగలనని నిరూపించుకుంటున్నారు. రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 'హైబ్రిడ్



మోడల్' అంటే 50% సీట్లను జనాభా ప్రాతిపదికన, మిగిలిన 50% సీట్లను ఆయా రాష్ట్రాల ఆర్థిక సహకారం ఆధారంగా కేటాయించాలనే డిమాండ్ --- ఆయన పొలిటికల్ మెచ్యూరిటీని చూపిస్తోంది. దీనివల్ల ఆయన కేవలం గుడ్డిగా కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకించడం లేదని, ఒక నిర్మాణాత్మకమైన ప్రత్యామ్నాయాన్ని చూపిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇది అటు జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ ఇమేజ్‌ను దెబ్బతీయకుండా, ఇటు దక్షిణాది ప్రయోజనాలను కాపాడే సమతుల్య వ్యూహంగా ఉపయోగపడుతోంది.భవిష్యత్ రాజకీయాల కోణంలో చూస్తే, ఈ 'దక్షిణాది సెంటిమెంట్' రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి మరింత తీవ్రరూపం దాల్చే అవకాశం ఉంది. ఢిల్లీ పాలకుల నిర్ణయాల వల్ల దక్షిణాది రాజకీయంగా అణగారిపోతుందనే భయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ప్రాంతీయ సెంటిమెంట్‌ను ఓట్లుగా మార్చుకునే ప్రయత్నం కాంగ్రెస్ చేయవచ్చు. అయితే, ఒక జాతీయ పార్టీగా కాంగ్రెస్‌కు ఈ వ్యూహం రెండు అంచుల కత్తి లాంటిదే. దక్షిణాదిలో ఈ వాదం మైలేజ్ ఇచ్చినప్పటికీ, ఉత్తరాది రాష్ట్రాలలో దీనివల్ల కాంగ్రెస్ మరింత రక్షణలో పడే ప్రమాదం ఉంది. అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో దక్షిణాది హక్కుల కోసం పోరాడే ఒక 'ఫైర్ బ్రాండ్' లీడర్‌గా రేవంత్ రెడ్డి జాతీయ స్థాయిలో తన స్థానాన్ని పటిష్టం చేసుకుంటున్నారు.

మంత్రి పదవి ఇవ్వాలంటూ వినతులు తెలంగాణకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు.. శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీంతో భేటీ అయ్యారు. వీరిలో ప్రముఖంగా మునుగోడు ఎమ్మెల్యే, ఫైర్ బ్రాండ్ నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉన్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన సుదీర్ఘ లేఖను రాహుల్‌గాంధీకి అప్పగించారు. తాను పార్టీకి ఎంత విధేయుడినో ఆయన వివరించారు. 15 పేజీల లేఖలో పలు వివరాలను ఆయన వెల్లడించినట్టు తెలిసింది త్వరలోనే మంత్రి వర్గ విస్తరణ ఉంటుందన్న చర్చల నేపథ్యంలో కోమటిరెడ్డి సహా.. సీనియర్ నాయకు లు రాహుల్‌తోభేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. వాస్తవానికి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నరేళ్లు పూర్తయ్యాయి. ఇప్పటికే ఒకసారి మంత్రివర్గాన్ని విస్తరించారు. అప్పట్లో అడ్లూరి లక్ష్మణ్ సహా.. మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు అవకాశం కల్పించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ముందు ఈ కూర్పు జరిగింది. అయితే.. ఇప్పుడు మరోసారి విస్తరించాలని చూస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.ఈ క్రమంలో ఎప్పటి నుంచో మంత్రి పీఠంపై ఆశలు పెట్టుకున్న కోమటిరెడ్డి మంత్రి పీఠం కోసం విస్తృ తంగా ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రివర్గంలో సీటును ఆయన అత్యంత ప్రతిష్టాత్మకంగా కూడా భావి స్తున్నారు. గత ఆరు మాసాల నుంచి తన వ్యాఖ్యల ద్వారా మరింత వేడి పుట్టిస్తున్నారు. తనకు మంత్రి వర్గంలో ఎందుకు చోటివ్వరంటూ కోమటిరెడ్డి ప్రశ్నించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక, రాష్ట్ర నేతలతో పనికాదనుకున్న ఆయన.. నేరుగా ఢిల్లీ పెద్దలకే విన్నవించారు.

# 75 లక్షల టన్నుల మార్కు రికార్డు స్థాయిలో వరి...

**హైదరాబాద్, జూన్ 9, పెన్ పవర్:**
వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రం మరో చారిత్రాత్మక మైలురాయిని అధిగమించింది. 2025-26 యాసంగి (రబీ) సీజన్‌కు సంబంధించి దేశవ్యాప్తంగా వరి సాగు విస్తీర్ణంలో, ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని ప్రణాళికశాఖ నివేదిక స్పష్టం చేసింది. సాధారణంగా నీటి కొరత కారణంగా దేశంలోని మెజారిటీ రాష్ట్రాల్లో వానాకాలం (ఖరీఫ్)తో పోలిస్తే యాసంగిలో వరి సాగు చాలా తక్కువగా ఉంటుంది. కానీ తెలంగాణలో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా ఈ యాసంగిలో రికార్డు స్థాయిలో 59.90 లక్షల ఎకరాల్లో వరి సాగైనట్లు నివేదిక వెల్లడించింది. దేశం మొత్తం మీద జరిగిన యాసంగి వరి సాగు విస్తీర్ణంలో సగానికి పైగా వాటా కేవలం తెలంగాణదే కావడం విశేషం. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడులో 30.76 లక్షల ఎకరాలు, ఆంధ్రప్రదేశ్‌లో 17.29 లక్షల ఎకరాల్లో మాత్రమే వరి సాగైంది. ఇక వానాకాలం, యాసంగి రెండు సీజన్లను కలిపి చూస్తే.. అత్యధిక సాగు విస్తీర్ణంలో ఉత్తరప్రదేశ్ దేశంలోనే తొలి స్థానంలో ఉండగా.. తెలంగాణ రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది.వరి సాగులోనే కాకుండా ధాన్యం కొనుగోళ్లలోనూ తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. శనివారం నాటికి రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు 72.30 లక్షల టన్నులకు చేరాయి. కొనుగోళ్లు మరో వారం పాటు సాగనుండటంతో ఈ సంఖ్య సులభంగా 75 లక్షల టన్నుల మార్కును దాటుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా.. మన పొరుగున ఉన్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మొత్తం కొనుగోళ్లు కలిపినా 40 లక్షల టన్నుల లోపే ఉండటం గమనార్హం.తెలంగాణలో ఈ స్థాయి దిగుబడి రావడానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలే ప్రధాన కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రాజెక్టుల ద్వారా నిరంతర నీటి లభ్యత, వ్యవసాయ రంగానికి అందిస్తున్న ఉచిత విద్యుత్, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతుభరోసా పథకం,

సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 అదనపు బోనస్ అందించటం, పకడ్బందీగా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ కారణంగా సాగు విస్తీర్ణం పెరిగిందని అంటున్నారు. గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది వానాకాలంలో 69.90 లక్షల ఎకరాలు, యాసంగిలో 59.90 లక్షల ఎకరాలు కలిపి మొత్తం 129.80 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. ఈ రెండు సీజన్ల ద్వారా రాష్ట్రంలో సుమారు 282 లక్షల టన్నుల భారీ ధాన్యం దిగుబడి వచ్చినట్లు పౌరసరఫరాల సంస్థ వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వ అనుకూల విధానాల వల్లే తెలంగాణ దేశానికే అన్నపూర్ణగా మారిందని నిపుణులు కొనియాడుతున్నారు.

# శాటర్ డే.. నో బ్యాగ్ డే

**వరంగల్, జూన్ 9, పెన్ పవర్:**
తెలంగాణలోని పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ విద్యాశాఖ 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. ఈసారి కేవలం చదువుకే పరిమితం కాకుండా విద్యార్థుల మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి క్యాలెండర్‌లో పెద్దపీట వేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న నేపథ్యంలో.. క్యాలెండర్‌లోనే ప్రతిరోజూ క్రీడలు, ఆటలు నిర్వహించాలనే నిబంధనను విద్యాశాఖ పొందుపరిచింది.కొత్త నిబంధనల ప్రకారం.. పాఠశాలల్లో పిల్లలకు సాధారణ బోధనతో పాటు ప్రతిరోజూ క్రీడలు నిర్వహించాలి. విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంచేందుకు కథల పుస్తకాలు, పత్రికలు, మ్యాగజైన్లు లాంటి వాటిని రోజుకు అరగంట పాటు చదివించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వీటితో పాటు, ప్రార్థన సమయంలో లేదా అది పూర్తయిన తర్వాత తరగతి గదిలో ఐదు నిమిషాల పాటు విద్యార్థులకు యోగా లేదా ధ్యానం చేయించటం తప్పనిసరి చేశారు.ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలు మొత్తం 227 రోజుల పాటు పనిచేస్తాయి. పదో తరగతి సిలబస్‌ను 2027 జనవరి 10వ తేదీ నాటికి, మిగిలిన తరగతులకు ఫిబ్రవరి 28 నాటికి పూర్తి చేయాలని అధికారులు గడువు విధించారు. వచ్చే ఏప్రిల్ 23వ తేదీ పాఠశాలలకు చివరి పనిదినంగా ఉంటుంది. వచ్చే సంవత్సరం ఏప్రిల్ 24 నుంచి జూన్ 13వ తేదీ వరకు (2027) వేసవి సెలవులు ఉంటాయి. 2027 మార్చి 15 నుంచి చివరి పనిదినం వరకు ఒంటిపూట బడులు నిర్వహిస్తారు. తొలిసారిగా ఈ ఒంటిపూట బడుల తేదీలను విద్యా క్యాలెండర్‌లోనే ముందుగా ప్రకటించడం విశేషం.ఇక ప్రతి నెలా మూడో శనివారం విద్యార్థులకు నో బ్యాగ్ డేగా అమలు చేస్తారు. అదే రోజున అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశాలు కూడా జరపాలి. 1 నుంచి 9వ తరగతి చదివే విద్యార్థులకు భోజన విరామం తర్వాత సెప్టెంబరు వరకు ప్రతిరోజూ ఒక సబ్జెక్టుపై ప్రత్యేకంగా రెమిడియల్ తరగతులు నిర్వహించాల్సి ఉంటుంది. దీనివల్ల చదువులో వెనుకబడిన విద్యార్థులు సబ్జెక్టులపై అవగాహన పెంచుకునే అవకాశం లభిస్తుంది. కాగా.. మే 14న ప్రారంభమైన బడిబాట కార్యక్రమాన్ని ఈ నెల 19 వరకు కొనసాగించాలని విద్యాశాఖ ఆదేశించింది. అలాగే.. గత ఏడాది స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను 6 నుంచి 7కు పెంచగా.. ఈసారి మళ్లీ వాటిని 6కు తగ్గించారు. ఈ సమావేశాలు జులై, ఆగస్టు, సెప్టెంబరు, నవంబరు, డిసెంబరు, ఫిబ్రవరి నెలల్లో జరుగుతాయి.విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు వివిధ సైన్స్ ప్రదర్శనల షెడ్యూల్‌ను క్యాలెండర్‌లో చేర్చారు. రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025-26 జాతీయస్థాయి ఎగ్జిబిషన్‌ను అక్టోబరులో నిర్వహించనున్నారు. 2026-27 సంవత్సరానికి సంబంధించి జిల్లా స్థాయి పోటీలను నవంబరు లేదా డిసెంబరులో, రాష్ట్రస్థాయి పోటీలను డిసెంబరు లేదా జనవరిలో జరుపుతారు. సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2027 జనవరిలో నిర్వహించనున్నారు.

# మేకపాటి ఫ్యామిలీలో ఆస్తులు వార్

**నెల్లూరు జూన్ 9, పెన్ పవర్:**
నెల్లూరు జిల్లాకు చెందిన పొలిటికల్ ఫ్యామిలీ మేకపాటి కుటుంబంలో ఆస్తుల రచ్చ రోడ్డుకెక్కింది. ఈ కుటుంబం నుంచి పలువురు నాయకులు రాజకీయాల్లో ఉన్నారు. మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆయన సోదరులు.. మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, రాజగోపాల్ రెడ్డిలతోపాటు.. మేకపాటి విక్రమ్ రెడ్డి(రాజమోహన్‌రెడ్డి కుమారుడు) ప్రస్తుతం రాజకీయాల్లో ఉన్నారు. గతంలో మంత్రిగా పనిచేసిన మేకపాటి గౌతం రెడ్డి మృతిచెందిన విషయం తెలిసిందే. దాదాపు 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న ఈ కుటుంబానికి నెల్లూరులో మంచి పేరుందిమేకపాటి రాజమోహన్‌రెడ్డి నెల్లూరు ఎంపీగా పలుమార్లు విజయం దక్కించుకున్నారు. ఇక, మేకపాటి చంద్రశేఖరరెడ్డి కూడా ఉదయగిరి నియోజకవర్గం నుంచి పలుమార్లు అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుతం రాజగోపాల్‌రెడ్డి మాత్రం వైసీపీ తరఫున ఉదయగిరి నియోజకవర్గానికి ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్‌గా ఉన్నారు. అయితే.. ఇప్పటి వరకు వీరి కుటుంబ ఆస్తులపై వివాదాలు చెలరేగిన దాఖలాలు లేవు. కానీ, తొలిసారి మేకపాటి చంద్రశేఖరరెడ్డి మీడియా సమావేశం పెట్టి మరీ.. కుటుంబ ఆస్తుల వివాదాలపై మాట్లాడారు.తనకు రెండు పెళ్లిళ్లు జరిగాయని.. ఈ నెపాన్నిచూపించి.. తన సోదరులు రాజమోహన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి ఆస్తులను పంచడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం చంద్రశేఖరరెడ్డి వయసు 63 ఏళ్లు. అయితే.. ఆయన ఆస్తుల వివాదంతో రోడ్డెక్కడం అందరినీ విస్మయానికి గురి చేసింది. తన సోదరుడు రాజమోహన్‌రెడ్డి తనకు ఆస్తులు పంచడం లేదని.. రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. ఇప్పుడు తాను ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానని.. ఈ విషయాన్ని పదే పదే చెప్పినా పట్టించుకోవడం లేదని అన్నారు. మేకపాటి కుటుంబం స్వతంత్రంగా వ్యవహరించడం లేదని జగన్ చెప్పినట్టు ఆడుతున్నారని ఆయన విమర్శించారు.వైసీపీని వీడి.. టీడీపీలో చేరినందుకే.. తనకు ఆస్తులు పంచకుండా జగన్ తెరచాటున అడ్డు పడుతున్నారని చంద్రశేఖరరెడ్డి దుయ్యబట్టారు. చెల్లికి, తల్లికి కూడా ఆస్తులు పంచని వాడు.. వారిని ఇంటి నుంచి వెళ్లగొట్టిన వాడు చెబితే.. రాజమోహన్‌రెడ్డి ఎలా వింటున్నారని ప్రశ్నించారు.ఉమ్మడి ఆస్తిలో తనకు రూపాయిపంచినట్టు చెప్పినా.. తను ఏమీ అడగబోనన్నారు. దీనిపై బహిరంగ చర్చకు కూడా తాను సిద్ధమేనని అన్నారు. జగన్ కారణంగానే వైసీపీ నాశనం అయిందని, ఇంకా అవుతుందని చెప్పారు. సుపరిపాలన అందిస్తున్న చంద్రబాబు నేతృత్వంలోని కూటమి మళ్లీ మళ్లీ అధికారంలోకి వస్తుందని వ్యాఖ్యానించారు.

# ఏపీలో సరికొత్త సోషల్ ఇంజనీరింగ్

**విజయవాడ, జూన్ 9, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక సరికొత్త సోషల్ ఇంజనీరింగ్ ప్రయోగానికి జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టారు. కేవలం ఒకే వర్గానికి పరిమితమైన పార్టీగా జనసేనపై ప్రత్యర్థులు వేస్తున్న ముద్రను చెరిపేస్తూ.. కులాలను కలపడం అనే తన మూల సిద్ధాంతాన్ని ఆయన క్షేత్రస్థాయిలో సీరియస్ గా అమలు చేస్తున్నారు. ఎన్నికల విజయం అనంతరం ఆయన తీసుకుంటున్న రాజకీయ నిర్ణయాలు, అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను గమనిస్తే, రాష్ట్రంలో సుస్థిరమైన రాజకీయాలు, సామాజిక సమతుల్యతను సాధించడమే లక్ష్యంగా పవన్ వ్యూహాత్మక అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది.జనసేన పార్టీకి కాపు సామాజికవర్గం ప్రధాన కోర్ ఓటు బ్యాంక్ అనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. అయితే, ఆ వర్గానికి సముచిత ప్రాధాన్యత ఇస్తూనే, ఇతర సామాజికవర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా పవన్ కల్యాణ్ సమదృష్టిని ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుతం జనసేన తరఫున గెలిచిన ఇద్దరు లోక్‌సభ ఎంపీలు కాపు సామాజికవర్గానికి చెందిన వారే కావడంతో.. తాజాగా వచ్చిన రాజ్యసభ ఎంపీ స్థానాన్ని ఇతర వర్గానికి కేటాయించడం ఆయన రాజకీయ పరిణతికి నిదర్శనం. రాజకీయాల్లో కేవలం సమీకరణాలకే పరిమితం కాకుండా, పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందనే బలమైన భరోసాను ఆయన ఈ నిర్ణయం ద్వారా క్యాడర్‌కు పంపారు. ఈ సామాజిక సమతుల్యతపై పవన్ కల్యాణ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. గతంలో పార్టీ కోసం పనిచేసి, ప్రస్తుతం పార్టీలో లేని

జేడీ లక్ష్మీనారాయణ లాంటి నేతలను ఆయన ప్రస్తావిస్తూ.. ఒకవేళ ఆయన ఇప్పుడు పార్టీలో ఉండి ఉంటే కచ్చితంగా ఈ రాజ్యసభ అవకాశం ఆయనకే ఇచ్చి ఉండేవాడినని ఓపెన్‌గా ప్రకటించారు. ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న అంతరార్థం ఒక్కటే.. పార్టీ కోసం నిలబడే వారి విషయంలో తాను కులమతాల పట్టింపులను అస్సలు చూడనని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కేవలం ఒకే కులం ముద్ర పడకుండా, సర్వమానవ సమానత్వం అనే జనసేన ఆశయాలకు అనుగుణంగా ఆయన నడుచుకుంటున్న తీరు విశ్లేషకులను సైతం ఆకర్షిస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి కేవలం ఐదేళ్ల పరిపాలనకే పరిమితం కాకూడదని, రాబోయే పదిహేనేళ్ల పాటు ఈ బంధం బలంగా కొనసాగాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షిస్తున్నారు. ఈ సుదీర్ఘ రాజకీయ ప్రయాణం సాధ్యం కావాలంటే కేవలం పార్టీ అగ్రనాయకత్వాలు కలిస్తే సరిపోదని, క్షేత్రస్థాయిలో విభిన్న కులాలు, వర్గాల మధ్య సఖ్యత ఏర్పడాలని ఆయన బలంగా నమ్ముతున్నారు. ఈ 'కులాల కలయిక' అనే కాన్సెప్ట్ సక్సెస్ అయితేనే కూటమి సుస్థిరంగా ఉంటుందని, రాష్ట్రంలో శాంతిభద్రతలు, అభివృద్ధి సాధ్యమవుతాయని ఆయన ఒక దీర్ఘకాలిక వ్యూహంతో ముందుకు వెళు తున్నారు.రాజకీయంగా ఈ విధమైన సోషల్ ఇంజనీరింగ్ ప్రయోగాలు గతంలో చాలా తక్కువ మంది నేతలే చేశారు. ప్రాంతీయ పార్టీలు సాధారణంగా తమ కోర్ ఓటు బ్యాంక్‌ను దాటి బయటకు

రావడానికి సాహసించవు. కానీ పవన్ కల్యాణ్ భవిష్యత్తు రాజకీయాల కోసం ఈ రిస్క్ తీసుకుంటున్నారు. పార్టీ అంతర్గత పదవుల నుంచి, ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల వరకు అన్ని వర్గాలకు, ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు , మైనారిటీలకు తగిన ప్రాధాన్యత కల్పించేలా ఆయన ఒక రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకున్నారు. ఇది కేవలం ఎన్నికల లబ్ధి కోసం చేసిన తాత్కాలిక వ్యూహం కాదని, ఏపీ రాజకీయాల్లో ఒక శాశ్వత మార్పు కోసం వేస్తున్న పునాది అని చెప్పవచ్చు. పవన్ కల్యాణ్ అనుసరిస్తున్న ఈ వైఖరి జనసేన పార్టీని ఒక సరికొత్త లీగ్‌లోకి తీసుకెళ్తోంది. "అధికారాన్ని పంచుతూ అందరినీ కలుపుకుపోతా" అనే స్థాయికి ఆయన ఎదిగారు. కులాల మధ్య ఉన్న అంతరాలను తొలగించి, రాజకీయంగా అందరికీ భాగస్వామ్యం కల్పించాలనే ఆయన ప్రయత్నం ఏ మేరకు సఫలీకృతమవుతుందో రాబోయే రోజుల్లో తేలనుంది.

# గోదారోళ్లు... ఆ మాత్రం ఉండాల్సిందే...

**రాజమండ్రి, జూన్ 9, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటించారు. సిద్ధాంతంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విశాఖపట్నం, రాయలసీమ జిల్లాలలో పరిశ్రమలు కోసం భూములు కావాలంటే ఇచ్చేందుకు ముందుకు వస్తారని.. కానీ గోదావరి జిల్లాలలో సెంటు భూమి కూడా ఇచ్చేందుకు అంగీకరించరంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి.గోదావరి జిల్లాలలో భూముల ధరలు భారీగా ఉండటంతో భూమిని సేకరించడం కష్టంగా ఉందనే అభిప్రాయాన్ని చంద్రబాబు వ్యక్తం చేశారు. రాయలసీమ, విశాఖ జిల్లాలలో రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వస్తుండటంతో అక్కడికి పరిశ్రమలు వస్తున్నాయని.. గోదావరి జిల్లాలలో భూములు ఇచ్చేందుకు ముందుకు రాకపోవటంతో పరిశ్రమలు తక్కువగా వస్తున్నాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.ఉభయ గోదావరి జిల్లాలలో భూముల ధరలు ఇంతలా ఉండటానికి అనేక కారణాలు ఉన్నాయి. వ్యవసాయం, పారిశ్రామికీకరణ, రవాణా సౌకర్యాలు, నగరీకరణ వంటి అంశాలు ఇందుకు ప్రధాన కారణాలు. డెల్టా ప్రాంతంలోని సారవంతమైన నేలలు వ్యవసాయానికి అత్యంత అనుకూలం. దీంతో ఇక్కడి రైతులు వరితో పాటుగా చేపలు, రొయ్యల సాగు వంటి ఆక్వాకల్చర్ వైపు ఎక్కువగా మొగ్గు చూపుతుంటారు. వాణిజ్య పంటలు బాగా పండే కారణంగా గోదావరి జిల్లాలలో భూములకు మంచి డిమాండ్ ఉంటుంది. ఆక్వా సాగు ద్వారా లాభాలు గడిస్తూ ఉండటంతో ఇక్కడి రైతులు భూములు అమ్మేందుకు ఆసక్తి చూపించరు. అలాగే ఈ జిల్లాల మీదుగా జాతీయ రహదారులు, రైల్వేలైన్లు ఉండటంతో వీటికి ఆనుకుని ఉన్న భూముల ధరలకు కూడా రెక్కలు వచ్చాయి.ఇక కాకినాడ, ఏలూరు, రాజమండ్రి, భీమవరం, అమలాపురం, పాలకొల్లు వంటి పట్టణాలు క్రమంగా విస్తరిస్తూ ఉండటటంతో.. ఈ ఏరియాల్లో రియల్ ఎస్టేట్ బూమ్ పెరుగుతోంది. ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లి స్థిరపడిన వారు.. తిరిగి ఇక్కడ పెట్టుబడులు పెడుతూ ఉండటం కూడా భూముల ధరలు పెరగడానికి కారణమని నిపుణులు చెప్తున్నారు.

# అనకాపల్లి జిల్లాలో 'రియల్' బూమ్ షురూ

**విశాఖపట్టణం, జూన్ 9, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా జిల్లాల వారీగా అభివృద్ధిపై ఫోకస్ పెట్టింది. ఆయా రంగాల వారీగా ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ జిల్లాలకు పరిశ్రమలు, కంపెనీలను తీసుకొచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ హబ్‌లను ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం.. పారిశ్రామిక ప్రగతితో నగరాలు, పట్టణాలతో పాటుగా పల్లె ప్రాంతాల రూపురేఖలు మార్చే ప్రణాళికల్ని సిద్ధం చేస్తోంది. కూటమి ప్రభుత్వ ప్రయత్నాలతో రాష్ట్రానికి పరిశ్రమలు వస్తుండటంతో.. జిల్లాల్లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోంది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలోని అనకాపల్లి జిల్లా పారిశ్రామిక ప్రగతి వైపు వేగంగా అడుగులు వేస్తోంది. ఒకప్పుడు బెల్లం, చెరకు, మామిడికి ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా ఇప్పుడు పరిశ్రమలను ఆకర్షించడంలో ముందంజలో ఉంది. ఆర్ఎస్ఎల్ఆర్ మిట్టల్, వారీ ఎనర్జీస్, లారస్ ల్యాబ్స్, బ్లూజెట్ హెల్త్‌కేర్ లిమిటెడ్, లిథియం అయాన్ సెల్ ఫ్యాక్టరీ తదితర కంపెనీలు అనకాపల్లి జిల్లాలో ఏర్పాటవుతున్నాయి. ఆర్ఎస్ఎల్ఆర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభం కావడంతోపాటు.. నక్కపల్లి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పడటంతో ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోంది.అనకాపల్లి జిల్లాలోని పరవాడ, అచ్యుతాపురంలో అపార్ట్‌మెంట్లు, ఇండిపెండెంట్ ఇళ్ల నిర్మాణం ఊపందుకుంది. ఎస్ రాయవరం, నక్కపల్లి, యలమంచిలి, పాయకరావుపేట మండలాల్లో స్థిరాస్థి రంగం ఇటీవలి కాలంలో బాగా పుంజుకుందని చెబుతున్నారు. గతంలో అనకాపల్లి జిల్లాలో ఎకరం భూమి రూ.30 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఉండేదని.. ఇప్పుడు ఎకరా రూ.కోటి వరకు పలుకుతోందని టాక్ వినిపిస్తోంది. విశాఖపట్నం తర్వాత రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనకాపల్లి జిల్లావైపు చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలువురు వ్యాపారులు అనకాపల్లి జిల్లాలో స్థలాల కొనుగోలుపై ఫోకస్ పెట్టినట్లు చెబుతున్నారు. నక్కపల్లి ప్రాంతంలో ఏర్పాటవుతున్న ఆర్ఎస్ఎల్ఆర్ మిట్టల్ ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లో స్థలాలకు గిరాకీ పెరిగిందంటున్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలో భూముల ధరలు మరింత పెరుగుతాయని అంచనా వేస్తున్నారు.

పరిశ్రమల ఏర్పాటు వల్ల భూములకు డిమాండ్ పెరగడంతో ఇటీవల కాలంలో ఈ జిల్లాలో రిజిస్ట్రేషన్లు కూడా భారీగా పెరిగాయి.అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లి నుంచి భోగాపురం వరకు సెమీ రింగ్ రోడ్డు కూడా సిద్ధమవుతోంది. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే గంటన్నరలోనే భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లొచ్చు. సెమీ రింగ్ రోడ్డు రాకతో అనకాపల్లి జిల్లా మరింత అభివృద్ధి చెందడం ఖాయమంటున్నారు. అనకాపల్లి జిల్లాలో ఏర్పాటైన, త్వరలోనే రాబోతున్న పరిశ్రమలకు ఎయిర్‌పోర్టు అనుసంధానం వరంగా మారనుంది. అంతే కాకుండా తుని, పాయకరావుపేట సమీపంలో ఎయిర్ స్ట్రిప్ ప్లాన్ చేస్తున్నారు. అనకాపల్లి - పాయకరావు పేట జాతీయ రహదారి వెంట చిన్న చిన్న వ్యాపారాలు మొదలయ్యాయి. విశాఖపట్నంతో అనకాపల్లి జిల్లాకు రోడ్డు అనుసంధానం కూడా పెరగడం కూడా కలిసి వస్తుందని భావిస్తున్నారు. అనకాపల్లి, నక్కపల్లి, పరవాడ, పాయకరావుపేట ప్రాంతాలు పెట్టుబడికి అనుకూలమని కొందరు స్థిరాస్థి రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మిట్టల్ స్టీల్ ఫ్యాక్టరీ ప్రారంభమైతే ఇక్కడ స్థలాల రేట్లు మరింత పెరుగుతాయని.. అనకాపల్లి మెగా స్టీల్ సిటీగా మారబోతుందని అంచనా వేస్తున్నారు.రాబోయే రోజుల్లో మరికొన్ని పరిశ్రమలు రాబోతున్నాయని.. భవిష్యత్తులో నక్కపల్లి మండలం పరిశ్రమలకు కేంద్రంగా మారబోతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు అనకాపల్లి ప్రాంత ప్రజలు ఉపాధి కోసం విశాఖపట్నం వెళ్లేవారు.. పరిశ్రమల ఏర్పాటుతో అనకాపల్లి జిల్లాలోనే భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కావడంతోపాటు.. విశాఖ డివిజన్ పరిధిలోకి వెళ్లిన అనకాపల్లి, నర్సీపట్నం, యలమంచిలి రైల్వే స్టేషన్‌లను కూడా అభివృద్ధి చేస్తున్నారు. అనకాపల్లి జిల్లా నుంచి చెరుకు, మామిడి పంట ఎగుమతి అవుతున్నాయి. అలాగే యలమంచిలి, పాయకరావుపేటలో మామిడి తాండ్ర కుటీర పరిశ్రమతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. సమీపంలోనే మంచినీటి సరస్సు ఉండటంతో పర్యావరణ పరంగానూ అభివృద్ధి జరుగుతోంది.పరవాడ, అచ్యుతాపురంలో పెద్ద ఎత్తున అపార్ట్‌మెంట్లు, ఇళ్ల నిర్మాణాలు ఊపందుకున్నాయి. అనకాపల్లి విశాఖపట్నానికి దాదాపు 40 కిలో మీటర్ల దూరంలో ఉంది.. గంటలోపే విశాఖపట్నం నుంచి అనకాపల్లి చేరుకోవచ్చు. రాబోయే రోజుల్లో విశాఖపట్నం, అనకాపల్లి జంట నగరాలుగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే అనకాపల్లిలోని కొన్ని ప్రాంతాలు విశాఖపట్నంలో కలిసిపోయాయి. రాబోయే రోజుల్లో పరిశ్రమలతో పాటుగా ఐటీ కంపెనీలను అనకాపల్లి వరకు విస్తరించే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఈ కారణాలతో అనకాపల్లి జిల్లాలో రియల్ బూమ్ మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. దీంతో చాలామంది ముందు చూపుతో అక్కడ భూములు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

## కాసులు కురిపిస్తున్న కందులు...

**కర్నూలు, జూన్ 9, పెన్ పవర్:** నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి.. రైతులు ఖరీఫ్ సాగు కోసం సిద్ధమయ్యారు. ఈ ఏడాది రాయలసీమ రైతులు ఎక్కువశాతం కందిని సాగు చేయాలని చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అధిక విస్తీర్ణంలో వేరుశెనగ సాగు కోసం విత్తనాల పంపిణీకి సిద్ధమైంది. వేరుశెనగ మొత్తం 2.20 లక్షల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ లక్ష్యం పెట్టుకున్నారు. రాష్ట్రంలో కంది విత్తనాలను 6,172 క్వింటాళ్లు రాయితీపై అందిస్తోంది.. ఈ విత్తనాలు లక్ష ఎకరాల వరకు సరిపోతుందని అంచనా వేస్తున్నారు. కంది విత్తనాలు కిట్స్ రూపంలో ఇస్తే మరో 50వేల ఎకరాలకు అదనంగా సరిపోతాయి. రాయలసీమలో పదేళ్ల క్రితం 2.75 లక్షల ఎకరాలున్న కంది సాగు.. 2025లో 5.59 లక్షల ఎకరాలకు పెరిగింది. వేరుశెనగ విషయానికి వస్తే పదేళ్ల క్రితం 22.58 లక్షల ఎకరాలు ఉంటే.. 2025లో 5 లక్షల ఎకరాలకు పడిపోవడం గమనార్హం.వాస్తవానికి రాయలసీమలో వేరుశెనగను అధికంగా సాగు చేస్తుంటారు. ఏకంగా 20 లక్షల ఎకరాల్లో సాగుచేసేవారు.. కానీ ఆ తర్వాత క్రమంగా సాగు తగ్గుతూ వచ్చింది. వేరుశెనగ సాగు చేయాలంటే పెట్టుబడి రైతులకు భారంగా మారింది. దీనికి తోడు ప్రతికూల వాతావరణ పరిస్థితులు, గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు వేరశెనగ సాగుపై ఆసక్తిగా ఉండటం లేదు. గతేడాది కేవలం 5 లక్షల ఎకరాలకు పరిమితమైందంటే పరిస్థితిన అర్థం చేసుకోవచ్చు. వేరుశెనగ వర్షాధారంగా సాగు చేస్తే రైతుకు ఎకరాకు రూ.35 వేల వరకు ఖర్చవుతోంది. దిగుబడి 2.50 క్వింటాళ్ల నుంచి 4 క్వింటాళ్ల వరకు ఉంటోందని చెబుతున్నారు. వర్షాలు పెరిగినా, అసలు వర్షాలు లేకపోయినా దిగుబడి సరిగా ఉండటం లేదు.. తెగుళ్ల బెడద తప్పడం లేదు.రాయలసీమ రైతులు వేరుశెనగ సాగుకు బదులుగా కంది సాగుపై ఆసక్తిగా ఉన్నారు. రాయలసీమలో 2025 ఖరీఫ్‌లో ఏకంగా 5.59 లక్షల ఎకరాల్లో కంది సాగు చేశారు. వేరుశెనగతో పోలిస్తే కంది సాగుకు పెట్టుబడి తక్కువ.. ఎకరా కంది సాగుకు పెట్టుబడి సగటున రూ.20 వేల నుంచి రూ.25 వేలు అవుతోంది. ఎకరాకు 5 క్వింటాళ్లు దిగుబడి వచ్చినా రూ.40వేలు ఆదాయం వస్తోందని చెబుతున్నారు. కొంతమంది రైతులకు ఎకరాకు 9 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. కంది క్వింటాకు రూ.8,450 పలకడంతో రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కందిలో పంటకాలం ఎక్కువగా ఉండే రకాల్ని 30% రాయితీపై ఎకరాకు 4 కిలోల చొప్పున రైతులకు అందిస్తోంది. దాదాపు 150 రోజులకు పంట వస్తుందని చెబుతున్నారు. రైతులు మాత్రం ప్రైవేట్ కంపెనీల విత్తనాల్ని కొనుగోలు చేస్తున్నారు.. ఇవి పంటకాలం తక్కువ ఉంటాయంటున్నారు. ఈ విత్తనాలు కిలో రూ.200 వరకు ఉంటాయి.. ఎకరాకు 6 కిలోల విత్తనాలు సరిపోతాయి. ప్రభుత్వం తక్కువ పంటకాలం ఉండే విత్తనాలపై రాయితీ ఇవ్వాలని కోరుతున్నారు

## అందుబాటులోకి భోగాపురం ఎయిర్ పోర్ట్

**శ్రీకాకుళం, జూన్ 9, పెన్ పవర్:** మరో నెల రోజుల్లో ఉత్తరాంధ్ర ప్రజల కల సాకారం కానుంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రానుంది. ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభించ బడునుంది. ఎప్పటికీ ప్రైవేటు ఎయిర్లైన్స్ తమ సర్వీసులను భోగాపురం నుంచి ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నాయి. దాదాపు ప్రపంచ ప్రఖ్యాత ప్రైవేట్ ఎయిర్లైన్స్ తమ సర్వీస్ లను నడపనున్నాయి. కానీ విశాఖ తో పాటు నగరం అనుసంధానంగా ఉండే ప్రాంతాల నుంచి భోగాపురం ఎయిర్పోర్ట్ కు ప్రయాణ భారం కానుంది. అంతర్గత రహదారులు ఉన్నా.. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరిస్తేనే రవాణా ఇబ్బందులు తొలుగుతాయి. లేకుంటే చాలా ఇబ్బందికరమే. 50 కిలోమీటర్ల రోడ్డు మార్గంలో రవాణాకు రెండు గంటల సమయం పట్టి అవకాశం ఉంది. విశాఖ నగరం నుంచి భోగాపురం ఎయిర్పోర్ట్ కు మూడు నుంచి నాలుగు మార్గాలు ఉన్నాయి. అయితే ట్రాఫిక్ సమస్య దృష్టిలో ఏ మార్గంలో వెళ్లిన గంటన్నరకు పైగా సమయం పట్టి అవకాశం ఉంది. దీనిపై అధికార యంత్రాంగం కూడా అధ్యయనం చేసినట్లు తెలుస్తోంది. విశాఖ నగరం నుంచి భోగాపురం ఎయిర్ పోర్టుకు ప్రధానంగా హనుమంతవాక, ఎండాడ, పీఎం పాలెం, మధురవాడ, కొమ్మాది, మారికవలస, అనంతపురం మీదుగా భోగాపురం వెళ్లాలంటే కచ్చితంగా 1.50 గంటల సమయం పట్టనుంది.అనకాపల్లి నుంచి భోగాపురం చేరుకోవాలంటే 80 కిలోమీటర్లు ప్రయాణించాలి. గంటన్నరలోగా చేరుకోవచ్చు. దానికి కారణం జాతీయ రహదారి ఉండడమే. 16వ నెంబర్ జాతీయ రహదారి ఉంది. అనకాపల్లి నుంచి ఎన్ హెచ్ 16 బైపాస్ మీదుగా ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేరుకోవచ్చు.. స్టీల్ ప్లాంట్ నుంచి బయలుదేరాలి అనుకుంటే.. విశాఖ నగరానికి టచ్ చేయకుండా లంకెలపాలెం, సబ్బవరం మీదుగా ఎన్హెచ్ 16 ఎక్కి ఆనందపురం నుంచి భోగాపురం వెళ్లడానికి 1. 40 గంటల సమయం పడుతుంది. గాజువాక నుంచి కూడా అంతే..

విశాఖ నగరవాసులు భీమిలి మీదుగా చేరుకోవాలి అనుకున్నా గంటన్నర సమయం పడుతుంది హనుమంతువాక నుంచి అడవివరం, ఆనందపురం మీదుగా భోగాపురానికి 1.40 గంటల సమయం పట్టి అవకాశం ఉంది. అయితేభో గాపురం ఎయిర్పోర్ట్ కు ప్రత్యేకంగా రోడ్డు మార్గం ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కఠిన ఆంక్షలు అమలు చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే వీఎంఆర్డీఏ ఏడు రహదారులను ప్రతిపాదించింది. వాటిని అందుబాటులోకి తెస్తే కానీ.. భోగాపురం ఎయిర్పోర్ట్ కు ప్రయాణభారం తప్పదు.

## అయ్యన్న వారసులకు లైన్ క్లియర్

**శ్రీకాకుళం, జూన్ 9, పెన్ పవర్:**
ఏపీలో ఇప్పుడు అందరి దృష్టి నర్సీపట్నం నియోజకవర్గం పై పడింది. అక్కడ టిడిపి నుంచి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ గా కూడా ఉన్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో తప్పుకుంటానని అయ్యన్నపాత్రుడు పలుమార్లు ప్రకటించారు. ఇటీవల తిరుమల శ్రీవారిని దర్శించుకుని కూడా ఇదే మాట చెప్పారు. వయసు రీత్యా అయ్యన్నపాత్రుడు క్రియాశీలక రాజకీయాలకు దూరం కావడం ఖాయం. ఎందుకంటే స్పీకర్ లాంటి గౌరవప్రదమైన, రాజ్యాంగబద్ధ పదవి అనుభవిస్తుండడంతో ఆయన పొలిటికల్ గా రిటైర్మెంట్ అవుతారు. అయితే ఆయన తరువాత నర్సీపట్నం నుంచి ఎవరు పోటీ చేస్తారు అనేది ఇప్పుడు ప్రశ్న. నిన్నటి వరకు ఆ నియోజకవర్గ బాధ్యతలు చూసేవారు ఆయన కుమారుడు విజయ్. ఇప్పుడు రాజ్యసభకు ఎంపిక కావడంతో మరింత యాక్టివ్ అవుతారు. కానీ నర్సీపట్నం నుంచి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే ఛాన్స్ ఆయనకు లేదు. ఎందుకంటే ఆయన ఆరేళ్లపాటు రాజ్యసభ పదవిలో ఉంటారు. అందుకే ఇప్పుడు నర్సీపట్నంపై పెద్ద చర్చ నడుస్తోంది.అయ్యన్నపాత్రుడు తెలుగుదేశం పార్టీకి అత్యంత వీర విధేయుడు. అదే సమయంలో ముక్కుసూటి మనిషి కూడా. టిడిపి ఆవిర్భావం నుంచి అదే పార్టీలో కొనసాగుతూ వచ్చారు అయ్యన్నపాత్రుడు. ఎన్ని పార్టీల నుంచి ఆహ్వానం వచ్చినా ఆయన మాత్రం వెళ్లలేదు. పార్టీ కష్ట కాలంలో ఉంటే సైలెంట్ గా ఊరుకోలేదు కూడా. తనలోనున్న ఫైర్ బ్రాండ్ ఎప్పటికీ తగ్గలేదు. అయితే తండ్రి మాదిరిగానే దూకుడుగా ఉండేవారు విజయ్. అదే ఆయనకు కలిసి వచ్చింది. రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక చేసేందుకు దోహద పడింది. సుదీర్ఘకాలం ఐటీడీపీకి సేవలు అందించారు విజయ్. ఈ క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కేసులతో వెంటాడిన భయపడలేదు. వచ్చే ఎన్నికల్లో నర్సీపట్నం నుంచి విజయ్ పోటీ చేస్తారని అంతా ప్రచారం నడిచింది. కానీ ఇప్పుడు రాజ్యసభకు ఎంపిక కావడంతో అయ్యన్న వారసుడు ఎవరు అనేది ప్రశ్న.2029 ఎన్నికల నాటికి విజయ్ తన రాజ్యసభ పదవిని మూడేళ్ల పాటు పూర్తి చేసుకుంటారు. అప్పటికి మూడేళ్ల సమయం ఉంటుంది ఆయనకు. అయితే రాజ్యసభకు రాజీనామా చేసి టిడిపి అభ్యర్థిగా బరిలో దిగుతారా? ఆ రాజ్యసభ పదవికి వేరొకరికి ఇస్తారా అనేది తెలియాల్సి ఉంది. పోనీ విజయ్ కాకుంటే ఇతర నేతలకు టికెట్ ఇస్తామంటే.. అయ్యన్న కుటుంబానికి కాదని టిడిపి శ్రేణులు ఆదరించే అవకాశమే లేదు. అయితే అయ్యన్నపాత్రుడు రెండో కుమారుడు రాజేష్ ఉన్నారు. ప్రస్తుతం నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్ గా వ్యవహరిస్తున్నారు. రాజేష్ ను పోటీలో పెట్టి అయ్యన్నపాత్రుడు తో పాటు విజయ్ గెలిపించుకుంటారన్న టాక్ ఉంది.. మొత్తానికి అయితే అయ్యన్నపాత్రుడు తన పెద్ద కుమారుడిని రాజ్యసభకు పంపించి.. చిన్న కుమారుడిని ఎమ్మెల్యేగా చేసి.. పిల్లలిద్దరి రాజకీయ భవిష్యత్తును చూసి ఆనందిస్తారన్నమాట. కానీ చాలా రాజకీయ కుటుంబాలు ఉన్నాయి కానీ.. అయ్యన్నపాత్రుడు లాంటి అవకాశం ఎవరికీ దక్కదన్న మాట.

## గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ చోరీ

**హైదరాబాద్ పెన్ పవర్:** గచ్చిబౌలి హిల్ రిడ్జ్ విల్లా లో నివాసం ఉంటున్న వ్యాపారవేత్త ఇంట్లో సుమారు 1 కేజీ బంగారు ఆభరణాలు వజ్రాలను నేపాల్ గ్యాంగ్ ఎత్తుకెళ్లింది. ఇంట్లో పనిచేసే నేపాల్కు చెందిన భార్యాభర్తలు ప్రధాన అనుమానితులుగా పోలీసులు భావిస్తున్నారు. నెల రోజుల క్రితమే వ్యాపారవేత్త వీరిని పనిలో పెట్టుకున్నారు. కొద్దిరోజుల క్రితం యజమాని కుటుంబం ముంబైకి వెళ్లి,ఆదివారం తిరిగి వచ్చేసరికి నేపాలీ దంపతులు మాయం అయ్యారు, ఇంట్లో తాళాలు పగలగొట్టినట్లు ఎలాంటి గుర్తులు లేకపోవడంతో మొదట వారు చెప్పకుండా వెళ్లిపోయారని వ్యాపార వేత్త భావించారు. పూజా గదిలోని విగ్రహానికి ఉన్న బంగారు గొలుసు, తదుపరి జరిపిన తనిఖీల్లో మరికొన్ని ఆభరణాలు మాయమైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసారు. పోలీసులు సిసిటివి (CCTV) ఫుటేజ్ ను పరిశీలిస్తున్నారు. రంగంలోకి దిగిన ప్రత్యేక దర్యాప్తు బృందాలు,నిందితుల కోసం గాలిస్తోన్నాయి. .

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# పార్టీ రాజకీయాల్లో కార్మిక సంఘాలు.. విశాఖ స్టీల్ లేబర్ పాలిటిక్స్ పై పవన్ ఫైర్



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మృతుల కుటుంబ సభ్యులు, క్షతగాత్రుల పరామర్శ అనంతరం స్టీల్ ప్లాంట్ ను సందర్శించారు డిప్యూటీ సీఎం. ప్రమాదకారణాలను అధికారుల నుంచి తెలుసుకున్నారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ ప్లాంట్ లో ప్రస్తుత పరిస్థితులు, కార్మిక సంఘాల వ్యవహారంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కార్మిక సంఘాలు తమ బాధ్యతను వదిలేసి రాజకీయాలు చేయడానికే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నాయని మండిపడ్డారు. తాను గతంలో ప్రతిపక్షంలో ఉండగా, కార్మిక సంఘాలతో కలిసి పనిచేసేందుకు ముందుకు వచ్చినా, వారు సరిగా స్పందించలేదని, అందుకే ఈ విషయంపై గట్టిగా మాట్లాడుతున్నానంటూ పవన్ వ్యాఖ్యానించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను గత వైసీపీ ప్రభుత్వం అమ్మేస్తామంటే తాము కొట్లాడి అడ్డుకున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హోంమంత్రి అమిత్ షాకి విశాఖ స్టీల్ ప్లాంట్ పై నివేదిక ఇచ్చామని, తామంతా సమష్టిగా కృషి చేసి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకున్నామని వెల్లడించారు. ఇక ప్రమాదం జరిగిన ఇలాంటి సమయంలో క్యాప్టివ్ మైన్స్ కోసం కొందరు అడుగుతున్నారని, అటువంటివి అడిగే సమయం ఇది కాదన్నారు. ఇదే సమయంలో కార్మిక సంఘాలను ఉద్దేశించి పవన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఎవరైతే బాధ్యతలు తీసుకుంటారో వారినే అడగాలి అన్నట్లు కార్మిక సంఘాలు పనిచేస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విమర్శించారు. ఐదేళ్లు పాలించిన వారిని ఒక్క మాట కూడా అడగలేదన్నారు. వైసీపీ ఐదేళ్లు, అంతకుముందు కాంగ్రెస్ పదేళ్ల పాలనలో స్టీల్ ప్లాంట్ కు వారసత్వంగా కొన్ని సమస్యలు వచ్చాయని వివరించారు. ఆ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని వివరించారు. తాను సమస్యల నుంచి పారిపోయే వ్యక్తిని కానని, స్టీల్ ప్లాంట్ పై చర్చించేందుకు త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు.స్టీల్ ప్లాంట్ పై తనకు పూర్తిగా అవగాహన ఉందని పవన్ తెలిపారు. యాజమాన్యం వల్లే ప్రమాదాలు సంభవిస్తున్నాయని జరుగుతున్న ప్రచారంపైనా పవన్ స్పందించారు. ఇలాంటి విషయాలను ముందుగా కార్మిక సంఘాలు వెలుగులోకి తీసుకురావాలని సూచించారు. కార్మికులతో మాట్లాడిన తర్వాత ప్రమాదానికి కారణాలు ఏంటో తెలుస్తాయన్నారు. సంఘాలు కార్మిక సంక్షేమాన్ని అటకెక్కించి పార్టీ రాజకీయాల్లో మునిగిపోయాయని పవన్ ఆక్షేపించారు. స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘాలు ఒక్కో ప్రభుత్వంలో ఒక్కోలా పనిచేస్తున్నాయని మండిపడ్డారు. ఏ ప్రభుత్వం వచ్చింది. ఏ ప్రభుత్వం పోయిందనే ఆలోచనతో ఉంటున్న కార్మిక నాయకులు వైసీపీ వస్తే కాంప్రమైజ్ అయిపోతున్నారని ధ్వజమెత్తారు. కార్మిక సమస్యల పరిష్కారంపై మాట్లాడతానని గతంలో తాను అడిగితే ఎవరూ సహకరించలేదని ఎత్తిచూపారు. యూనియన్లు వారి పనులు సక్రమంగా చేయాలని హితవు పలికారు.

# ఒక్క నిమిషం లేట్ అయినా అంతే.. త్రుటిలో తప్పించుకున్న?



విశాఖ స్టీల్ ప్లాంట్‌లో సోమవారం సాయంత్రం చోటుచేసుకున్న ఘోర ప్రమాదం అందరినీ తీవ్రంగా కలచివేసింది. స్టీల్ మెల్టింగ్ షాప్ లో 150 టన్నుల ద్రవపు ఉక్కుతో వెళ్తున్న లాడిల్ ఒక్కసారిగా పేలిపోవడంతో ఎనిమిది మంది కార్మికులు అగ్నికీలల్లో సజీవ దహనమయ్యారు. అయితే, ఇదే మృత్యుకూపం నుంచి వడ్లపూడికి చెందిన అర్జున అప్పారావు అనే ఉద్యోగి కేవలం ఒక్క నిమిషం వ్యవధిలో, త్రుటిలో ప్రాణాలతో బయటపడ్డారు. చావు నోట్లోంచి ఆయన ఎలా తప్పించుకున్నారో ఇప్పుడు చూద్దాం..

**ఊహించని విస్ఫోటనం.. 1600 డిగ్రీల సెల్సియస్ వేడి:**

సోమవారం సాయంత్రం షిఫ్ట్ డ్యూటీ జరుగుతున్న సమయంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. బ్లాస్ట్ ఫర్నేస్ నుంచి కన్వర్టర్‌కు తరలిస్తున్న భారీ లాడిల్ ఒక్కసారిగా పేలిపోయింది. దాదాపు 1500 డిగ్రీల సెల్సియస్ వేడితో లావా లాంటి ద్రవపు ఉక్కు ఒక్కసారిగా పైకి ఎగసిపడి చుట్టుపక్కల వ్యాపించింది. ఆ వేడికి అక్కడున్న భారీ క్రేన్ సైతం పూర్తిగా దగ్ధమైపోయిందంటే ప్రమాద తీవ్రత ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**త్రుటిలో తప్పిన ముప్పు.. కాపాడిన ఆ ఒక్క నిమిషం:**

ఈ ప్రమాద సమయంలో ప్లాంట్‌లో పనిచేస్తున్న అర్జున అప్పారావు అనే ఉద్యోగికి దేవుడే ప్రాణభిక్ష పెట్టాడు. ఆయన ప్రమాదం జరిగిన ప్రదేశానికి సమీపంలోనే దాదాపు 20 అడుగుల ఎత్తులో తన విధుల్లో ఉన్నారు. అయితే, ప్రమాదం జరగడానికి సరిగ్గా ఒక్క నిమిషం ముందు ఆయన వాష్‌రూమ్ కోసం కిందకు దిగారు. ఆయన అలా కిందకు అడుగు పెట్టారో లేదో.. పైన ఉన్న లాడిల్ విస్ఫోటనం చెందింది.

**బతికిన అప్పారావు:**

ఆ భారీ పేలుడు జరిగి ద్రవ ఇనుము పడటంతో అప్పారావుకు స్వల్ప గాయాలయ్యాయి. అయితే, ప్రమాద తీవ్రత చూసి ఆయన అక్కడికక్కడే మరణించారని మొదట ప్లాంట్‌లో భారీగా పుకార్లు వచ్చాయి. దాంతో ఆయన కుటుంబ సభ్యులు గుండె పగిలేలా ఏడ్చారు. కానీ, ఆ తర్వాత ఆయన కేవలం స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారని తెలిసి ఊపిరి పీల్చుకున్నారు. “ఆ క్షణంలో దేవుడే నన్ను కిందకు దించి కాపాడాడు” అంటూ అప్పారావు ఎమోషనల్ అయ్యారు. గత కొన్ని ఏళ్ళ కాలంలో విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన అత్యంత దారుణమైన విషాదంగా ఈ ఘటన నిలిచింది. తోటి కార్మికులు కళ్లముందే మంటల్లో కాలిపోవడం తీవ్రంగా కలచివేస్తున్నా.. అప్పారావు లాంటి వారు త్రుటిలో ప్రాణాలతో బయటపడటం ఒక మిరాకిల్ అనే చెప్పాలి. ఇక కాలం కలిసి రాకపోతే ఏ క్షణంలో ఏం జరుగుతుందో చెప్పలేమనడానికి ఈ ఘటనే ఒక పెద్ద ఉదాహరణ.

# నెల జీతం రూ.2 లక్షలు.. ఆస్తులు 200 కోట్లు.. ఇంజినీర్ అవినీతి చరిత్ర



తెలంగాణలో మరో భారీ అవినీతి తిమింగలం ఏసీబీ వలకు చిక్కింది. రోడ్లు, భవనాల శాఖ (ఆర్‌డబీ) ఇంజినీర్–ఇన్ చీఫ్ (ఈఎన్.సీ) మోహన్ నాయక్ లక్ష్యంగా సోమవారం, మంగళవారం ఏకకాలంలో జరిగిన దాడులు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి. ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారనే పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, మోహన్ నాయక్ నిర్మించిన భారీ అవినీతి సామ్రాజ్యాన్ని బద్దలు కొట్టారు.

**11 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు**

మంగళవారం తెల్లవారుజాము నుంచే ఏసీబీ అధికారులు ప్రత్యేక బృందాలుగా విడిపోయి దాడులు ప్రారంభించారు. హైదరాబాద్‌లోని మాధాపూర్‌లో గల మోహన్ నాయక్ ప్రధాన నివాసంతో పాటు, మియాపూర్ పరిసర ప్రాంతాలు, నిజామాబాద్ జిల్లాలోని ఆయన సొంత ఊరు, బంధువుల ఇళు సహా మొత్తం 11 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. మోహన్ నాయక్ కుటుంబ సభ్యులు, అత్యంత ఆప్తులు, బినామీలుగా అనుమానిస్తున్న వారి ఇళ్లలోనూ తనిఖీలు ముమ్మరంగా సాగాయి.

**లభించిన అక్రమ ఆస్తుల వివరాలు**

ఈ దాడుల్లో వెలుగుచూసిన ఆస్తుల వివరాలు చూసి స్వయంగా అధికారులే విస్తుపోయారు. ప్రాథమిక తనిఖీల్లో లభించిన కీలక సమాచారం ప్రకారం సుమారు రూ.65 లక్షల లిక్విడ్ క్యాష్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 1.5 కిలోల బంగారు ఆభరణాలు, పెద్ద ఎత్తున వెండి వస్తువులను గుర్తించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో విలువైన ఇళ్లు, ఓపెన్ ప్లాట్లు, వ్యవసాయ భూములకు సంబంధించిన కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో మెజారిటీ ఆస్తులు బినామీల పేరిట ఉన్నట్లు తెలుస్తోంది. మోహన్ నాయక్ గ్యారేజ్ నుండి పలు ఖరీదైన లగ్జరీ కార్లను సీజ్ చేశారు. అలాగే ఫిక్స్‌డ్ డిపాజిట్లు, షేర్ మార్కెట్ పెట్టుబడులు, బ్యాంకు లాకర్ల తాళాలను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు.

**మార్కెట్ విలువ రూ. 100 కోట్లకు పైనే!**

ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువల ప్రకారమే ఇప్పటివరకు గుర్తించిన ఆస్తుల విలువ రూ.100 కోట్లు దాటుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ప్రస్తుత ఓపెన్ మార్కెట్ రేట్ల ప్రకారం లెక్కిస్తే ఈ ఆస్తుల విలువ కొన్ని వందల కోట్లకు చేరే అవకాశం ఉందని స్పష్టమవుతోంది.

**టెండర్లలో అవినీతి.. కమిషన్ల దందా!**

ఆర్ అండ్ బీ శాఖలో అత్యున్నత పదవిలో ఉన్న మోహన్ నాయక్ గత కొంతకాలంగా కాంట్రాక్టర్ల నుంచి భారీగా కమీషన్లు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన రహదారుల విస్తరణ, ప్రభుత్వ భవనాల నిర్మాణ టెండర్లలో నిబంధనలను తుంగలో తొక్కి, తనకు నచ్చిన కాంట్రాక్టర్లకు పనులు కట్టబెట్టారనేది ప్రధాన ఆరోపణ. ఈ క్రమంలోనే కోట్ల రూపాయల అవినీతి సొమ్ము బినామీల ఖాతాల్లోకి మళ్లినట్లు ఏసీబీ ప్రాథమిక విచారణలో తేలింది.

**దర్యాప్తు ముమ్మరం.. వెనుక ఉన్న ‘పెద్దలు’ ఎవరు?**

ఈ భారీ అవినీతి స్కామ్‌లో మోహన్ నాయక్ పాత్ర మాత్రమేనా లేక ఆయన వెనుక రాజకీయ పెద్దలు, మరికొందరు ఉన్నతాధికారుల హస్తం ఉందా? అనే కోణంలో ఏసీబీ లోతుగా దర్యాప్తు చేస్తోంది. బ్యాంక్ లాకర్లను పూర్తిగా ఓపెన్ చేసి, డిజిటల్ సాక్ష్యాలను విశ్లేషిస్తే మరిన్ని షాకింగ్ నిజాలు బయటకు రానున్నాయి.

సోదాలు ఇంకా ముగియనందున పూర్తి స్థాయి నివేదిక సిద్ధమైన తర్వాత ఏసీబీ అధికారిక ప్రకటన విడుదల చేయనుంది. తెలంగాణలో ఇటీవలి కాలంలో వెలుగు చూసిన అతిపెద్ద అవినీతి కేసుల్లో ఇదొకటిగా నిలవడం ఖాయంగా కనిపిస్తోంది.

# పీవోకేలో తిరుగుబాటు..30 మంది మృతి..వేలమందికి గాయాలు



ఎన్నాళ్లుగానో పొరుగు దేశాల్లో అస్థిరతను సృష్టించాలని చూస్తూ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ వచ్చిన పాకిస్తాన్‌కు ఇప్పుడు అసలైన ముప్పు సొంత ఇంటి నుంచే ఎదురవుతోంది. పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో పరిస్థితులు రోజురోజుకూ చేజారిపోతున్నాయి. తీవ్రమైన ఆర్థిక కష్టాలు, ఆకాశాన్నంటుతున్న నిత్యావసరాల ధరలు, నిరుద్యోగం, ప్రభుత్వ రాజకీయ అనిశ్చితిపై అక్కడి ప్రజల ఆగ్రహం ఒక్కసారిగా వీధుల్లోకి పొంగిపొర్లింది. ఇన్నాళ్లూ అణచివేతకు గురైన జనం.. ఇప్పుడు తమ హక్కుల కోసం ఏకంగా పాక్ ప్రభుత్వానికే సవాలు విసురుతున్నారు.

**ఉద్రిక్తంగా మారిన జాయింట్ ఆవామీ యాక్షన్ కమిటీ నిరసనలు**

పీవోకేలో హక్కుల సాధన కోసం జాయింట్ ఆవామీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలు భారీ ఉద్రిక్తతలకు దారితీశాయి. గోధుమ పిండిపై సబ్సిడీలు ఇవ్వాలని.. విద్యుత్ బిల్లులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ప్రజలు, వ్యాపారులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చారు. అయితే ఈ శాంతియుత నిరసనలను అణచివేయడానికి పాక్ ప్రభుత్వం భద్రతా బలగాలను రంగంలోకి దించడంతో పరిస్థితి హింసాత్మకంగా మారింది. నిరసనకారులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఘర్షణలు కాల్పుల వరకు వెళ్లడంతో దాదాపు 30 మంది ప్రాణాలు కోల్పోయినట్లు మరో 200 మందికి పైగా గాయపడినట్లు స్థానిక సమాచారం ద్వారా తెలుస్తోంది. పరిస్థితి పూర్తిగా అదుపు తప్పుతుండటంతో పీవోకే అంతటా మొబైల్, ఇంటర్నెట్ సేవలను అధికారులు నిలిపివేశారు.

**పాలకుల ద్వంద్వ నీతి.. ప్రపంచానికి పాఠాలు..**

**ఇంట్లో అణచివేతలు..**

ఇక్కడే పాకిస్తాన్ పాలకుల అసలు రంగు బయటపడుతోంది. ఇతర దేశాల్లో ప్రజలు రోడ్లపైకి వస్తే అది ప్రజాస్వామ్య హక్కు అంటూ అంతర్జాతీయ వేదికలపై ఉపన్యాసాలు దంచే ఇస్లామాబాద్ నాయకులు తమ సొంత పాలనలోని ప్రజలు ప్రశ్నిస్తే మాత్రం తుపాకులతో సమాధానం చెబుతున్నారు. “రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులోనే ఉన్నాయి. అంతా సవ్యంగా సాగుతోంది” అని అధికారులు ప్రకటనలు గుప్పిస్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం భయానక వాతావరణం నెలకొంది. వీధుల్లో ఆర్మీ, రేంజర్స్ బలగాలు మోహరించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.

**పరస్పర ఆరోపణలు.. అసలు నిజం ఏమిటి?**

పోలీసుల వాదన ప్రకారం.. నిరసనకారులే తొలుత శాంతిభద్రతలకు విఘాతం కలిగించారని.. భద్రతా సిబ్బందిపై పెట్రో బాంబులతో దాడులు చేసి, కాల్పులు జరిపారని ఆరోపిస్తున్నారు. కానీ స్థానిక వర్గాలు, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాలు ఈ వాదనను కొట్టిపారేస్తున్నాయి. దశాబ్దాలుగా పీవోకే వనరులను దోచుకుంటూ స్థానికులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేయడమే ప్రజల ఆగ్రహానికి అసలు కారణమని వారు స్పష్టం చేస్తున్నారు.


**ఆర్థిక సంక్షోభంలో మునిగిన పాక్‌కు కోలుకోలేని దెబ్బ**

ఇప్పటికే అంతర్జాతీయ ద్రవ్య నిధి అప్పుల కోసం దేవులాడుతూ, తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కుదేలైన పాకిస్తాన్‌కు పీవోకే పరిణామాలు మింగుడుపడటం లేదు. ఒకవైపు దేశీయంగా ద్రవ్యోల్బణం, మరోవైపు రాజకీయ కుమ్ములాటలతో సతమతమవుతున్న ఇస్లామాబాద్ ప్రభుత్వానికి ఈ ప్రజా తిరుగుబాటు పెద్ద సవాలుగా మారింది.పొరుగువారికి సలహాలు ఇవ్వడం, ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకోవడం సులభమే కానీ.. సొంత ఇంట్లో మంటలు చెలరేగితే వాటిని ఆర్పడం అంత తేలిక కాదని ఈ పరిణామాలు పాకిస్తాన్‌కు గట్టిగా గుర్తుచేస్తున్నాయి. ప్రస్తుతం పీవోకేలో బూడిద కుప్ప కింద నిప్పులా ఉన్న ఉద్రిక్తతలను అదుపులోకి తెచ్చి, ప్రజల్లో నమ్మకాన్ని పునరుద్ధరించడం షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి ఒక అగ్నిపరీక్షే అని చెప్పాలి.

# రూ.25 లక్షల పరిహారం.. ఇంట్లో ఒకరికి ఉద్యోగం.. స్టీల్ ప్లాంట్ బాధితులకు నష్టపరిహారం

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వనున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించారు. మృతుల కుటుంబ సభ్యులు, క్షతగాత్రులను పరామర్శించేందుకు డిప్యూటీ సీఎం మంగళవారం పర్యటించారు. ప్రమాదస్థలిని పరిశీలించి చలించిపోయారు. ప్రమాదంపై విచారణకు ముగ్గురు అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీని నియమిస్తున్నట్లు ప్రకటించారు. స్టీల్ ప్లాంట్ లో ప్రమాదం జరిగి మొత్తం 8 మంది మరణించిన విషయం తెలిసిందే. సోమవారం రాత్రి ఈ ప్రమాదం చోటుచేసుకోగా, మంగళవారం ఉదయం యువనేత లోకేశ్, ఆ తర్వాత ఉప ముఖ్యమంత్రి పవన్ విశాఖ చేరుకుని బాధితులను ఓదార్చారు. బాధితులకు నష్టపరిహారంతోపాటు ఆస్పత్రిలో చికిత్సకు అయ్యే ఖర్చును మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని ఉపముఖ్యమంత్రి పవన్ హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాల భవిష్యత్తుకు పూర్తి భద్రత కల్పించే క్రమంలో కూటమి ప్రభుత్వం మరణించిన రెగ్యులర్ ఉద్యోగుల కుటుంబాలకు పదవీ విరమణ ప్రయోజనాల కింద రూ. 1.72 కోట్ల భారీ మొత్తాన్ని, కాంట్రాక్టు కార్మికుల కుటుంబాలకు రూ. 45.75 లక్షల ఆర్థిక సాయాన్ని అందేలా నిబంధనలను ఖరారు చేసిందని చెప్పారు. వీటితో పాటు, ప్లాంట్ రెగ్యులర్ ఉద్యోగుల పిల్లలతో సమానంగా, మృతుల పిల్లల చదువులు కూడా ఎక్కడా ఆగిపోకుండా ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించి ముందుకు నడిపిస్తుందని స్పష్టం చేశారు.

ఈ ఘోర ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించేందుకు బొకారో స్టీల్ ప్లాంట్ నుండి ఒక ఉన్నత స్థాయి ‘త్రీ మ్యాన్ కమిటీ’ని రంగంలోకి దించుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం నుండి పూర్తి స్థాయి సహకారం అందిస్తామని, యాజమాన్య లోపాలను తేల్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా, స్టీల్ ప్లాంట్ కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు, సాంకేతిక ఇబ్బందులపై చర్చించేందుకు త్వరలోనే అన్ని కార్మిక సంఘాలతో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.



**విశాఖకు తరలివచ్చిన నేతలు**

ప్రమాదంతో విశాఖపట్నంలో నేతల తాకిడి ఎక్కువైంది. విషయం తెలిసిన వెంటనే కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి సోమవారం రాత్రికే విశాఖ చేరుకున్నారు. సహాయక చర్యలను పర్యవేక్షించారు. అదేవిధంగా విజయనగరం పర్యటనలో ఉన్న హోంమంత్రి అనిత కూడా హుటాహుటిన విశాఖ వచ్చి బాధితులను ఆదుకునే ప్రయత్నం చేశారు. ఇక మంత్రులు లోకేశ్, మనోహర్ కూడా విశాఖ చేరుకుని బాధితులను పరామర్శించారు. బుధవారం ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పర్యటించే అవకాశం ఉందని అంటున్నారు.

# అవసరం అయితేనే ఉద్యోగులను తీసుకుంటాం.. గతంలో మాదిరిగాఎక్కువ మందిని తీసుకోం: TCS




దేశంలో ఐటీ రిక్రూట్మెంట్స్ ట్రెండ్ పూర్తిగా మారిపోబోతోంది. టెక్ దిగ్గజం టీసీఎస్ భవిష్యత్తులో గతంలో లాగా భారీ స్థాయిలో టెక్కీలను తీసుకోబోమని స్పష్టం చేసింది. ఏఐ ఏజెంట్లు మనుషులు చేసే పనులను వేగంగా భర్తీ చేస్తుండటమే ఇందుకు ప్రధాన కారణం. టీసీఎస్ 31వ ఏజీఎంలో టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ చేసిన ఈ వ్యాఖ్యలు ఐటీ పరిశ్రమలో సరికొత్త చర్చకు దారితీశాయి. ఏఐతో కలిసి పనిచేసుకునే వారికే భవిష్యత్తు. ఉద్యోగులకు సమానంగా ఏఐ ఏజెంట్లు ఉంటాయని, ఇదే ఐటీ రంగం భవిష్యత్తు వర్క్ ఫార్మాట్ అని చెప్పారు.

గతంలో ఐటీ రంగం అంటేనే వేల సంఖ్యలో ఇంజనీర్లను క్యాంపస్ రిక్రూట్‌మెంట్ల ద్వారా ఏరికోరి ఎంపిక చేసుకోవడం. కానీ ఇకపై ఆ రోజులు ముగిసిపోయినట్లేనని చంద్రశేఖరన్ తెలిపారు. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, బిజినెస్ ప్రాసెస్‌లలో ఏఐ ఏజెంట్లు ఉద్యోగులతో కలిసి పనిచేయడం పెరిగిపోతుందని, దీనివల్ల కేవలం టీసీఎస్‌లోనే కాకుండా మొత్తం ఐటీ పరిశ్రమలోనే కొత్త ఉద్యోగాల సంఖ్య తగ్గుతుందని చెప్పారు. గత ఏడాది లేఆఫ్స్ తర్వాత ప్రస్తుతం చంద్రశేఖరన్ మాటలు విన్న టెక్కీలు ఆందోళన చెందుతున్నారు.

ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కంపెనీలో ఎలాంటి సిబ్బంది తగ్గింపు ప్లాన్స్ ప్రస్తుతానికి లేవని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. మనుషులు, ఏఐ ఏజెంట్లు కలిసి పనిచేసే సరికొత్త హైబ్రిడ్ వ్యవస్థ రాబోతోందని, దీనికోసం కొత్త స్కిల్స్ కలిగిన ప్రతిభావంతులను రిక్రూట్ చేసుకుంటుందని చెప్పారు. ఒక క్రేజీ అంచనా ప్రకారం.. భవిష్యత్తులో కంపెనీలో ఎంతమంది ఉద్యోగులు ఉంటారో..

అంతే సంఖ్యలో ఏఐ ఏజెంట్లు కూడా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. కంపెనీలో 5 లక్షల మంది ఉద్యోగులు ఉంటే.. 5 లక్షల ఏఐ ఏజెంట్లు ఉండే రోజులు చాలా దగ్గర్లోనే ఉన్నాయని చంద్రశేఖరన్ చెప్పిన మాటలు అందరినీ షాక్ కి గురిచేస్తున్నాయి.

పెరుగుతున్న ఈ ఏఐ విప్లవాన్ని టీసీఎస్ ఒక అద్భుతమైన వ్యాపార అవకాశంగా చూస్తోంది. ప్రస్తుతం టీసీఎస్ వార్షిక ఏఐ రెవెన్యూ దాదాపు 2.5 బిలియన్ డాలర్ల మార్కుకు చేరువలో ఉండగా.. ప్రతి ఏటా ఈ ఆదాయాన్ని రెట్టింపు చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. 2028-2030 నాటికి కంపెనీ సాధించే ప్రతి రూపాయి ఆదాయంలోనూ ఏఐ భాగస్వామ్యం ఉంటుందని చంద్రశేఖరన్ ధీమా వ్యక్తం చేశారు. ఇందుకోసం టీసీఎస్ సంస్థ ఏఐ టాలెంట్, ఇండస్ట్రీ-స్పెసిఫిక్ ఏఐ ఏజెంట్లు, డేటా సెంటర్లు, సావరిన్ క్లౌడ్ మౌలిక సదుపాయాలపై భారీగా పెట్టుబడులు పెడుతోంది. మొత్తానికి ఐటీ జాబ్స్ మార్కెట్‌లో రాబోయే రోజుల్లో క్వాలిటీ స్కిల్ సెట్ ఉన్నోళ్లకే జాబ్ ఆఫర్స్ వస్తాయని చెప్పాలి.

# పెట్రోల్ కంటే డీజిల్‌పైనే భారీగా నష్టాలు.. లీటరుకు రూ.30 చొప్పున ఆయిల్ కంపెనీలకు లాస్




మన దేశంలో పెట్రోల్ కంటే డీజిల్ రేట్లు ఎప్పుడూ కాస్త తక్కువగానే కనిపిస్తాయి. కానీ తెర వెనుక జరుగుతున్న అసలు కథ వింటే మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే. ప్రస్తుతం దేశంలో ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు పెట్రోల్ కంటే డీజిల్ అమ్మకాలపైనే ఊహించలేనంత భారీగా నష్టాలను మూట కట్టుకుంటున్నాయి. పశ్చిమ ఆసియాలో మళ్లీ మొదలైన ఉద్రిక్తతలతో క్రూడ్ ధరలు మండిపోతుండటంతో ఆయిల్ కంపెనీల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఈ మైండ్ బ్లోయింగ్ నష్టాల లెక్కలను కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ప్రవీణ్ ఖనూజా స్వయంగా వెల్లడించారు. ఢిల్లీలో ప్రస్తుతం లీటర్ డీజిల్ ధర రూ.95.2 గా ఉంటే.. దీని వల్ల కంపెనీలకు వస్తున్న నష్టం అక్షరాలా రూ.30. అంటే మనం కొనే ప్రతి లీటర్ డీజిల్‌పై ఆయిల్ కంపెనీలే రూ.30 భారాన్ని మోస్తున్నాయి. అదే పెట్రోల్ విషయానికి వస్తే.. లీటరుకు సుమారు రూ.6 నష్టం వస్తోందట. పెట్రోల్‌తో పోలిస్తే డీజిల్ అమ్మకాలపైనే కంపెనీలు ఏకంగా 5 రెట్లు ఎక్కువ నష్టాన్ని భరిస్తుండటం వాటి లాభాలపై తీవ్రమైన ప్రభావం చూపుతోందట.

అసలు ఇండస్ట్రీ పరంగా చూస్తే.. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల అమ్మకాల వల్ల ఇండియన్ ఆయిల్ కంపెనీలు ప్రతిరోజూ రూ.600 కోట్ల నుంచి రూ.700 కోట్ల వరకు భారీ నష్టాలను చవి చూస్తున్నాయి. అయితే గత ఏప్రిల్ నెలతో పోలిస్తే ఈ నష్టాలు కొంత మేర తగ్గాయనే చెప్పాలి. ఏప్రిల్ 23 నాటి లెక్కల ప్రకారం.. లీటర్ పెట్రోల్‌పై రూ.20, డీజిల్‌పై ఏకంగా రూ.100 నష్టం వచ్చేది. ఆ సమయంలో బ్రెంట్ క్రూడాయిల్ ధరలు అంతర్జాతీయ మార్కెట్లో స్థిరంగా 100 డాలర్ల పైనే ఉండటంతో కంపెనీల పరిస్థితి దారుణంగా మారింది. ఈ నష్టాల నుంచి గట్టెక్కడానికి మే 15 నుంచి ఆయిల్ కంపెనీలు 4 విడతల్లో కలిపి లీటరుకు దాదాపు రూ.7.50 వరకు ధరలను పెంచాయి. అయినప్పటికీ నష్టాలు పూర్తిగా తగ్గనేలేదు. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధరలు ఒక దశలో రికార్డు స్థాయిలో 98.07 డాలర్లకు చేరి, ఆ తర్వాత 1.87% పెరిగి 94.83 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో ఆయిల్ కంపెనీల పరిస్థితి మరింత అగమ్యగోచరంగా మారే ప్రమాదం ఉంది. ఒకవైపు సామాన్యుడిపై భారం పడకుండా చూస్తూనే.. మరోవైపు డీజిల్ అమ్మకాలపై వస్తున్న ఈ భారీ నష్టాలను కంపెనీలు ఎలా మేనేజ్ చేస్తాయనేది ఇప్పుడు పెద్ద సవాల్‌గా మారింది. సో త్వరలోనే మరోసారి పెట్రోల్ డీజిల్ రేట్ల పెంపు ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. చూడాలి ఈసారి లీటరుకు ఎంత పెంచుతారో అన్నది.

# కొత్త డ్రైవింగ్ లైసెన్స్ రూల్స్ తెస్తున్న కేంద్రం : 50 ఏళ్ల వయస్సు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ వ్యాలిడిటీ!




దేశంలోని కోట్ల మంది వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం ఒక అదిరిపోయే గుడ్ న్యూస్ చెప్పబోతోంది. ఇకపై డ్రైవింగ్ లైసెన్స్ గడువు ముగిసిపోతుందని, మాటిమాటికి ఆర్టీఓ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన తిప్పలు తప్పనున్నాయి. డ్రైవింగ్ లైసెన్స్ వ్యాలిడిటీని ఏకంగా 50 ఏళ్ల వయస్సు వచ్చేంత వరకు పొడిగించేలా ఒక ప్రతిపాదనను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ పరిశీలిస్తోంది. రవాణా రంగ సేవలను మరింత సులభతరం చేస్తూ.. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా ఈ భారీ సంస్కరణకు అడుగులు పడుతున్నాయి.ప్రస్తుతం ఉన్న రూల్స్ ప్రకారం.. డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న తర్వాతి నుంచి 20 ఏళ్ల పాటు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. ఆ తర్వాత మళ్లీ మెడికల్ సర్టిఫికెట్లు, ఇతర డాక్యుమెంట్లు సమర్పించి రెన్యూవల్ చేసుకోవాల్సి ఉంటుంది. కానీ కొత్త ప్రతిపాదనకు ఆమోదం లభిస్తే.. ఒకసారి లైసెన్స్ తీసుకుంటే చాలు 50 ఏళ్ల వయస్సు వచ్చే వరకు ఎలాంటి టెన్షన్ లేకుండా ప్రశాంతంగా వాహనం నడుపుకోవచ్చు. దీనివల్ల ఆర్టీఓ ఆఫీసుల్లో పేపర్‌వర్క్, క్యూ లైన్లు తగ్గడమే కాకుండా వాహనదారులపై ఉన్న పెద్ద భారం తొలగిపోతుంది.కేవలం లైసెన్స్ గడువు మాత్రమే కాకుండా.. వాహనాల ఓనర్‌షిప్ బదిలీ, పర్మిట్ల రెన్యూవల్స్ వంటి సేవలను కూడా పూర్తిగా ఆన్‌లైన్ చేయాలని ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఈ డిజిటలైజేషన్ వల్ల ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఇంట్లో కూర్చుని పనులు పూర్తి చేసుకోవచ్చు. అయితే రెన్యూవల్స్ తగ్గితే రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయం పడిపోతుందని కొన్ని రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీనిపై కేంద్రం స్పందిస్తూ.. ఆన్‌లైన్ ద్వారా ఫీజుల వసూలు ప్రక్రియ కొనసాగుతుందని, దీనివల్ల ప్రభుత్వాల ఆదాయానికి ఎలాంటి ఇబ్బంది ఉండబోదని స్పష్టం చేసింది.

లైసెన్స్ రూల్స్ సులభతరం చేస్తున్నప్పటికీ ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించే వారికి మాత్రం కేంద్రం గట్టి షాక్ ఇవ్వబోతోంది. తప్పులు చేసే డ్రైవర్లను అడ్డుకోవడానికి నెగటివ్ పాయింట్స్ సిస్టమ్‌ను తీసుకురానున్నారు. ఎవరైనా పదే పదే ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేస్తే.. వారి లైసెన్స్‌కు నెగటివ్ పాయింట్లు పడతాయి. ఒక పరిమితి దాటితే ఆ లైసెన్స్‌ను శాశ్వతంగా సస్పెండ్, రద్దు చేసేలా వ్యవస్థను లింక్ చేయనున్నారు. ప్రస్తుతం ఈ చర్చలు ప్రారంభ దశలోనే ఉన్నప్పటికీ.. సరికొత్త డిజిటల్ సంస్కరణలు అమలులోకి వస్తే మాత్రం దేశంలో డ్రైవింగ్ సిస్టమ్ మొత్తం పూర్తిగా మారిపోవడం ఖాయం అని తెలుస్తోంది.

## స్టేట్ బ్యాంక్ కంటే ఎక్కువ వడ్డీ అందిస్తున్న పోస్టాఫీస్ స్కీమ్.. ఎంత లాభం వస్తుంది?




ప్రస్తుతం స్టాక్ మార్కెట్, బంగారం ధరల్లో తీవ్రమైన ఒడిదుడుకులు కొనసాగుతున్నాయి. ఇలాంటి అస్థిరమైన సమయాల్లో మధ్యతరగతి ఇన్వెస్టర్లకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు సురక్షితమైన ప్రత్యామ్నాయాలుగా నిలుస్తాయి. ప్రతి నెలా కొంత మొత్తాన్ని పొదుపు చేస్తూ.. రాబడి పొందాలనుకునే వారికి ఆర్‌డీ బెస్ట్ ఆప్షన్. ప్రస్తుతం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌డీ రేట్లతో పోలిస్తే.. పోస్టాఫీస్ ఆర్‌డీపై ఎక్కువ వడ్డీ లభిస్తోంది. దీర్ఘకాలంలో ఇది ఇన్వెస్టర్లకు మంచి లాభాలను తెచ్చిపెడుతుంది.

**వడ్డీ రేట్ల తేడా ఎంత?**

ప్రస్తుతం ఎస్‌బీఐ తన ఆర్‌డీ ఖాతాలపై 6.05 శాతం వడ్డీని అందిస్తుండగా.. పోస్టాఫీస్ ఆర్‌డీపై ఏకంగా 6.7 శాతం వడ్డీ లభిస్తోంది. ఒక ఇన్వెస్టర్ ప్రతి నెలా రూ.10వేలు చొప్పున 5 ఏళ్లు ఇన్వెస్ట్ చేస్తే రెండు పథకాల్లోనూ అతను జమ చేసే మొత్తం రూ.6లక్షలు అవుతుంది.

**5 ఏళ్ల తర్వాత చేతికి వచ్చేది ఎంత?**

పోస్టాఫీస్ =ఐ 6.7 శాతం వడ్డీ రేటు ప్రకారం.. ఐదేళ్ల కాలపరిమితి ముగిసేసరికి ఇన్వెస్టర్‌కు వడ్డీతో కలిపి మొత్తం రూ.7లక్షల 14వేలు లభిస్తాయి. అయితే ఎస్‌బీఐ =ఐ 6.05 శాతం వడ్డీ రేటు ప్రకారం.. ఐదేళ్ల తర్వాత ఇన్వెస్టర్‌కు రూ.7లక్షల 2వేలు మాత్రమే అందుతాయి. కేవలం వడ్డీ రేట్ల వ్యత్యాసం కారణంగానే పోస్టాఫీస్ ఆర్‌డీని ఎంచుకోవడం ద్వారా ఇన్వెస్టర్లకు దాదాపు రూ.12వేల 244 అదనపు లాభం పొందొచ్చు.

**పోస్టాఫీస్ ఆర్‌డీ స్పెషాలిటీ ఏంటి?**

పోస్టాఫీస్ ఆర్‌డీని కనీసం రూ.100 తోనే ప్రారంభించవచ్చు. ఇందులో ప్రీ-మెచ్యూర్ విత్‌డ్రాయల్ సదుపాయం 3 ఏళ్ల తర్వాతే అందుబాటులోకి వస్తుంది. ఒకవేళ ఐదేళ్లు నిండకుండానే డబ్బును వెనక్కి తీసుకుంటే.. ఆర్‌డీ వడ్డీకి బదులుగా సాధారణ సేవింగ్స్ ఖాతాకు ఇచ్చే వడ్డీని మాత్రమే చెల్లిస్తారు.

ఎస్‌బీఐలో కూడా ఆర్‌డీని రూ.100 తోనే మొదలుపెట్టవచ్చు. అయితే ఇందులో ఒక కఠినమైన నిబంధన ఉంది. వరుసగా 6 ఇన్‌స్టాల్‌మెంట్లు చెల్లించకపోతే బ్యాంక్ ఆ ఖాతాను క్లోజ్ చేస్తుంది. అంతేకాకుండా వాయిదా చెల్లింపు ఆలస్యమైతే ప్రతి రూ.100 పై రూపాయిన్నర చొప్పున ఎస్‌బీఐ పెనాల్టీ విధిస్తుంది. కాబట్టి మార్కెట్ రిస్క్ లేకుండా స్థిరమైన, ఎక్కువ రాబడిని కోరుకునే ఇన్వెస్టర్లకు ప్రస్తుతానికి పోస్టాఫీస్ ఆర్‌డీనే లాభదాయకమైన ఎంపికగా కనిపిస్తోంది.

## గ్లోబల్ AI టెక్ స్టాక్స్‌లో వినాశనం.. భారత స్టాక్ మార్కెట్‌కు గోల్డెన్ ఛాన్స్: దలాల్ స్ట్రీట్ రివర్స్ గేర్

గత రెండేళ్లుగా భారత స్టాక్ మార్కెట్ గ్రోత్ ఘోస్ట్ టౌన్ లాగా నిస్సారంగా మారిపోయింది. నిఫ్టీ హెవీవెయిట్ ధురంధరులు సైతం అంతర్జాతీయ ఇన్వెస్టర్ల అమ్మకాల ధాటికి రక్తసిక్తమై పెద్ద గ్రోత్ లేకుండా కొనసాగుతున్నాయి. ఫలితంగా మార్కెట్ ఫ్రస్ట్రేటింగ్ 0% రిటర్న్స్‌తో ఒకే చోట తిరుగుతోంది. అయితే నిజమైన ఛాంపియన్లను ఎక్కువ కాలం అణచిపెట్టలేరు. లెజెండరీ సినిమా డైలాగ్ తరహాలో చెప్పాలంటే.. గాయపడ్డాను కాబట్టే.. మరింత ప్రమాదకరంగా మారాను. ఇప్పుడు మన మార్కెట్ దిగ్గజాల పరిస్థితి కూడా ఇదే. బేర్స్‌కు చుక్కలు చూపిస్తూ.. ఒక భారీ ర్యాలీకి దలాల్ స్ట్రీట్ సిద్ధమవుతోంది.

**గ్లోబల్ AI వినాశనం.. ఇండియాకు వరం**

ప్రస్తుతం అమెరికా నాస్‌డాక్, సౌత్ కొరియా, తైవాన్ మార్కెట్లలో“ూ× ట్రేడ్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. భారీ టెక్ స్టాక్స్ పతనం కారణంగా గ్లోబల్ మార్కెట్లు అతలాకుతలం అవుతున్నాయి. ఇలాంటి వాతావరణంలో భారతదేశం అంతర్జాతీయ ఇన్వెస్టర్లకు ఒక 'యాంటీ-AI' ట్రేడ్‌గా, ఒక ప్రశాంతమైన ఒయాసిస్సులా కనిపిస్తోందని విశ్లేషకులు చెప్తున్నారు. గ్లోబల్ క్యాపిటల్ ఫ్లోస్ రివర్స్ కావడం వల్ల భారత్ భారీగా లబ్ధి పొందనుందని వారు అంటున్నారు.

**చిప్స్ ర్యాలీ టు క్యాపిటల్ ఎగ్జిట్..**

గడిచిన కాలంలో తైవాన్, సౌత్ కొరియాల్లో చిప్ తయారీ స్టాక్స్ విపరీతంగా పెరగడంతో.. ఫారిన్ ఇన్వెస్టర్లు భారత స్టాక్ మార్కెట్లను వదిలిపెట్టి అక్కడికి పరుగెత్తారు. 2025లో రూ.లక్షా 66వేల కోట్లు, 2026లో ఇప్పటివరకు సుమారు రూ.2లక్షల 70వేల కోట్ల విలువైన షేర్లను FIIలు దలాల్ స్ట్రీట్‌లో అమ్మేశారు. కొరియా, తైవాన్‌లలో ప్రజలు ఇన్సూరెన్స్ పాలసీలు, పర్సనల్ లోన్లు తీసుకుని మరీ శామ్‌సంగ్, ఎస్‌కే హైనిక్స్ వంటి చిప్ స్టాక్స్ కొన్నారని ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్ సీఐఓ ఎస్. నరేన్ వెల్లడించారు. ఇది స్పష్టంగా ఒక బబుల్ లాంటి పరిస్థితిని సూచిస్తోందని చెప్పారు. ఇప్పుడు ఆ బుడగ బద్దలయ్యే సంకేతాలు రావడంతో.. ఆ డబ్బు మళ్లీ ఇండియా వైపు రానుందని అభిప్రాయపడ్డారు.

**డైవర్సిఫైడ్ పవర్ హౌస్ వర్సెస్ సింగిల్ ప్రొడక్ట్ రిస్క్..**

తైవాన్, కొరియా దేశాల మార్కెట్లు కేవలం సెమీకండక్టర్లు, చైనా భౌగోళిక రాజకీయరిస్క్‌లపై ఆధారపడి నడుస్తాయి. కానీ భారతదేశం అలా కాదు. ఇండియా ఒక వైవిధ్యమైన, దేశీయ డిమాండ్ ఆధారిత మార్కెట్ అని బజాజ్ ఫిన్‌సర్వ్ ూవీజ అభిప్రాయపడింది. ఇక్కడ ఫైనాన్షియల్స్, కన్సప్షన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి విభిన్న రంగాలు మార్కెట్‌ను నడిపిస్తాయి. గ్లోబల్ టెక్ సైకిల్స్ మనల్ని అంత సులభంగా దెబ్బతీయలేవని పేర్కొంది.

**చౌకగా దొరుకుతున్న నిఫ్టీ.. ఎగబడనున్న బుల్స్**

భారత మార్కెట్ నుంచి విదేశీ ఇన్వెస్టర్లు భారీగా నిధులు ఉపసంహరించుకోవడంతో.. ఇక్కడి వాల్యుయేషన్లు చాలా ఆకర్షణీయంగా మారాయి. ప్రస్తుతం నిఫ్టీ దాని దీర్ఘకాలిక సగటు కంటే దాదాపు 10% డిస్కౌంట్‌లో ట్రేడవుతోందని హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ ఎండి & సీఈఓ ధీరజ్ రెల్లి చెప్పారు. FY27 సెకండ్ హాఫ్‌లో కార్పొరేట్ ఆదాయాలు మరింత పుంజుకోనున్నాయి. యూఎస్-ఇరాన్ వివాదం సర్దుమణిగితే, నిఫ్టీ ఈ ఏడాదిలోనే సరికొత్త రికార్డు గరిష్టాలను తాకడం ఖాయమని అభిప్రాయపడ్డారు.

ఇండియాకు సంబంధించిన అసలైన రీ-రేటింగ్ ఇంకా ముందుందని కార్నెలియన్ అసెట్ మేనేజ్‌మెంట్ వ్యవస్థాపకుడు వికాస్ ఖేమాని అభిప్రాయపడుతున్నారు. గ్లోబల్ టెక్ బూమ్ సమయంలో ఇండియాలో సెమీకండక్టర్ ఎక్స్‌పోజర్ లేకపోవడమే శాపమైతే.. ఆ బూమ్ ముగిసాక, అదే మన మార్కెట్‌కు అతిపెద్ద వరంగా మారబోతోందని చెప్పారు. సో ప్రస్తుతం గ్లోబల్ టెక్ స్టాక్స్ కుప్పకూలటం రానున్న కాలంలో భారత స్టాక్ మార్కెట్లలో బుల్ జోరుకు సంకేతంగా మార్కెట్ నిపుణులు అభివర్ణిస్తున్నారు.

# తెల్లజుట్టు సమస్యకు వంటింటి చిట్కా



జుట్టు తెల్లబడటం అనేది నేటి కాలంలో వయసుతో సంబంధం లేకుండా చాలా మందిని బాధిస్తున్న ఒక సాధారణ సమస్య. మార్కెట్లో లభించే రసాయనాలతో కూడిన ఉత్పత్తులు తాత్కాలిక ఉపశమనాన్ని ఇస్తున్నప్పటికీ, వాటి దీర్ఘకాలిక ప్రభావాల గురించి ఆందోళనలు ఉన్నాయి. అయితే, ఈ సమస్యకు మన వంటింట్లోనే ఒక అద్భుతమైన మరియు సహజసిద్ధమైన పరిష్కారం ఉందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అదే, సొరకాయ ఉపయోగించి తయారుచేసే ప్రత్యేకమైన నూనె. ఈ పురాతన చిట్కా జుట్టుకు పోషణనిచ్చి, దాని సహజసిద్ధమైన నలుపు రంగును తిరిగి తీసుకురావడానికి సహాయపడుతుంది. జుట్టు నల్లబడటానికి సొరకాయ నూనెను తయారుచేసే పద్ధతి చాలా సులభం. ముందుగా, సొరకాయను చిన్న ముక్కలుగా కత్తిరించుకోవాలి. ఈ ముక్కలను కనీసం వారం రోజుల పాటు బాగా ఎండబెట్టుకోవాలి. ఈ ప్రక్రియ వల్ల సొరకాయలోని తేమ పూర్తిగా తొలగిపోయి, దాని పోషక విలువలు నూనెలోకి చేరడానికి సిద్ధమవుతాయి. ఇలా ఎండిన ముక్కలను ఒక మందపాటి పాత్రలో తీసుకోవాలి. తరువాత, ఈ ఎండిన సొరకాయ ముక్కలకు సరిపడా మంచి నాణ్యత గల కొబ్బరి నూనెను (ఎఱతీస్త్రఱఅ జశీఎశీఅబ్ ాఱశ్రీను వాడటం ఉత్తమం) జోడించాలి. ఈ మిశ్రమాన్ని మంటపై ఉంచి, సొరకాయ ముక్కలు రంగు మారే వరకు లేదా ముక్కలు పూర్తిగా నూనెలో కలిసిపోయినట్లు అయ్యే వరకు తక్కువ మంటపై బాగా మరిగించాలి. ఇలా మరిగించడం వల్ల సొరకాయలోని కీలకమైన పోషకాలు మరియు సహజ వర్ణకాలు నూనెలోకి పూర్తిగా విడుదలవుతాయి. అనంతరం, ఆ నూనెను చల్లార్చి, ఒక శుభ్రమైన వడపోత గుడ్డ సహాయంతో వడబోసి, గాలి చొరబడని గాజు సీసాలో నిల్వ చేసుకోవాలి. ఈ ఇంట్లో తయారుచేసిన సొరకాయ నూనెను వారానికి కనీసం ఒకసారి తలకు పట్టించి, వేళ్ళతో సున్నితంగా మసాజ్ చేసుకోవాలి. రాత్రంతా ఉంచి, మరుసటి రోజు ఉదయం మైల్డ్ షాంపూతో తలస్నానం చేయడం వల్ల ఉత్తమ ఫలితం ఉంటుంది. ఇలా తరచుగా చేయడం వలన జుట్టు కుదుళ్ళు బలం పుంజుకుంటాయి, జుట్టు నల్లబడటం ప్రారంభమవుతుంది. రసాయనాలు లేని ఈ సహజసిద్ధమైన చికిత్స జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, తెల్లజుట్టు సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారాన్ని చూపడంలో సహాయపడుతుంది.

# పాదాల తిమ్మిర్లు ఉంటే అనారోగ్యానికి సంకేతం



పాదాల వాపులు వస్తున్నాయంటే తప్పనిసరిగా జాగ్రత్తపడాల్సి ఉంటుంది. నిజానికి చాలా మంది ఈ లక్షణాలను పెద్దగా పట్టించుకోరు. వాపులు, తిమ్మిర్లు తగ్గడానికి తాత్కాలికంగా మందులు వేసుకుని అక్కడితో వదిలేస్తారు. కానీ ఈ చిన్న సమస్యలే చాలా పెద్ద ముప్పుగా మారే ప్రమాదం ఉంటుంది. అందుకే..వీలైనంత త్వరగా స్పందించాలి. మరి ఇలా పాదాల్లో జరిగే మార్పులు ఏయే రోగాలకు సంకేతాలు.

పాదాల ఆరోగ్యాన్ని చాలా మంది పట్టించుకోరు. నిర్లక్ష్యం చేస్తుంటారు. కానీ ఇవే క్రమంగా పెద్దవై ముప్పు తెచ్చి పెడతాయి. చర్మం రంగు మారడం నుంచి తిమ్మిర్లు ఎక్కడం వరకూ ఎన్నో రకాలుగా సమస్యలు వస్తాయి. నడిచేటప్పుడు కూడా ఈ మార్పులు స్పష్టంగా కనబడతాయి. అలాంటప్పుడే తప్పనిసరిగా వైద్యులను సంప్రదించడం మంచిది. ఏ మాత్రం ఆలస్యం చేసినా కండీషన్ సీరియస్ అయ్యే ముప్పు ఉంటుంది. నిజానికి పాదాల్లో ఇలాంటి మార్పులు వస్తున్నాయంటే ఎన్నో తీవ్ర అనారోగ్యాలకు ఇవి సంకేతాలు కావచ్చు అని పలు అధ్యయనాలు తేల్చి చెబుతున్నాయి. ముఖ్యంగా డయాబెటిస్, గుండె సంబంధిత వ్యాధుల లక్షణాలు ఇదే విధంగా ఉంటాయి. పాదాల్లో మంట, కురుపులు రావడం లాంటి లక్షణాలు రక్త సరఫరా సరిగ్గా లేనప్పుడు కనబడతాయి. ముఖ్యంగా నరాలు డ్యామేజ్ అయినప్పుడు కూడా పాదాల్లో ఇలాంటి మార్పులు కనిపించే అవకాశాలున్నాయి. ఇలాంటప్పుడు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

పాదాల్లో ఉష్ణోగ్రతల్లో మార్పులు వచ్చినప్పుడు కూడా రంగు మారేందుకు అవకాశం ఉంటుంది. ముఖ్యంగా వాపులను మాత్రం తప్పనిసరిగా గమనించాలి. ధమనుల్లో కొవ్వు పేరుకుపోయినప్పుడు, వీటి ఆరోగ్యం సరిగ్గా లేనప్పుడు ఇలా పాదాల్లో వాపులు వస్తాయి. సరైన సమయానికి సరైన వైద్యం అందించకపోతే తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. తరచూ తిమ్మిరిగా ఉండడం, దురద లాంటి లక్షణాలు కనిపించాయంటే అది డయాబెటిస్ లక్షణం కావచ్చు. లేదా నరం డ్యామేజ్ అయినప్పుడు కూడా ఇలాంటి లక్షణాలే కనిపిస్తాయి. బ్లడ్ షుగర్ లెవెల్స్ అసలు కంట్రోల్ లో లేనప్పుడు ఇలా జరుగుతుంది. నరాలు ఒత్తిడికి గురైనప్పుడు లేదా ఇంకేదైనా న్యూరో సమస్యలు తలెత్తినప్పుడు ఇలా పాదాల్లో తిమ్మిర్లు వచ్చే అవకాశం ఉంటుంది. అయితే..ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడు చాలా త్వరగా స్పందించాల్సి ఉంటుంది. లేదంటే ఈ సమస్య కాస్త తీవ్ర ఇన్ఫెక్షన్ కి దారి తీసే ప్రమాదం ఉంది. పాదాల్లో విపరీతమైన నొప్పి, వాపులు వస్తుంటాయి. పాదాలు చాలా బరువెక్కినట్టుగా అనిపిస్తాయి. ఇలాంటి లక్షణాలు కనిపించాయంటే గుండె సంబంధిత సమస్యలు ఉన్నట్టు లెక్క. దీన్నే ఎడిమా అంటారు. ముఖ్యంగా హార్ట్ ఫెయిల్యూర్ కండీషన్స్ లో ఈ సమస్య తలెత్తుతుంది. గుండె కండరాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నా ఇలాగే పాదాల్లో వాపులు కనిపిస్తాయి. పాదాల్లో ఎక్కువగా కదలికలు వచ్చే కొద్దీ ఈ వాపులు ఎక్కువవుతుంటాయి. ఎక్కువ సమయం పాటు నిలబడినా, ఎక్కువ సేపు కూర్చున్నా వాపులు మరీ ఎక్కువవుతాయి. ఇలాంటి సమయంలో సరైన చికిత్స తీసుకోకపోతే లక్షణాలు మరీ తీవ్రమవుతాయి. పాదాలపై చర్మం పొడిగా మారడం, చర్మం రంగు మారిపోవడం లాంటి లక్షణాలు కనబడతాయి. ఏదైనా గాయం అయినప్పుడు ఎక్కువ రోజుల పాటు మానకుండా అలాగే ఉన్నా అది డయాబెటిస్ లక్షణం కావచ్చు. కొన్ని సార్లు ఈ అల్సర్స్ చాలా తీవ్రమవుతాయి. త్వరగా చికిత్స తీసుకుంటే ఇబ్బంది లేకుండా ఉంటుంది.

# శక్తి తరగకుండా ఉండాలంటే ఈ డైట్ పాటించండి!



నలభై ఏళ్లు దాటిన మహిళల శరీరంలో అనేక ముఖ్యమైన మార్పులు చోటు చేసుకుంటాయి. హార్మోన్ల సమతుల్యతలో మార్పులు, జీవక్రియ (మెటబాలిజం) మందగించడం, ఎముకల సాంద్రత తగ్గడం వంటి కారణాల వల్ల గతంలో ఉన్నంత ఉత్సాహం, శక్తి తరచుగా తగ్గిపోతుంటాయి. ఎంత సమయానికి తింటున్నా కొన్నిసార్లు నీరసం, అలసట చుట్టుముట్టవచ్చు. ఈ దశలో, కేవలం ఆహారం తీసుకోవడం సరిపోదు. శరీరానికి తగిన పోషకాలు అంది, శక్తిని కాపాడుకోవడానికి సమతుల్యమైన (బ్యాలెన్స్‌డ్) ఆహార విధానాన్ని అనుసరించడం చాలా ముఖ్యం. నిపుణులు కూడా దీనినే గట్టిగా సూచిస్తున్నారు. శరీరానికి అవసరమైన అన్ని రకాల విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా అందాలంటే, ఆహారంలో తాజా పండ్లు, కూరగాయలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. వివిధ రంగుల్లో ఉండే పండ్లు, ఆకుకూరలు యాంటీఆక్సిడెంట్లను అందించి కణాల ఆరోగ్యాన్ని కాపాడతాయి. ముఖ్యంగా, ఎముకల బలం కోసం కాల్షియం, విటమిన్ డి అవసరం. వీటితో పాటు రక్తహీనతను నివారించేందుకు ఐరన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను కూడా డైట్‌లో చేర్చుకోవాలి. ఈ పవర్‌హౌస్ లాంటి ఆహారాలు రోగనిరోధక శక్తిని పెంచడానికి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. 40 ఏళ్లు పైబడిన తర్వాత, కండరాల క్షీణతను నివారించడానికి ప్రోటీన్ ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం తప్పనిసరి. అందుకే, ఆహారంలో పాల ఉత్పత్తులు (పాలు, పెరుగు, పన్నీర్), అలాగే మాంసాహారం, గుడ్లు వంటి వాటిని తగిన మోతాదులో చేర్చుకోవాలి. పాల ఉత్పత్తులు కాల్షియంను అందిస్తే, మాంసాహారం, గుడ్లు నాణ్యమైన ప్రోటీన్‌ను అందిస్తాయి. శాఖాహారులు పప్పులు, చిక్కుళ్లు, సోయా వంటి వాటిని తీసుకోవడం ద్వారా ప్రోటీన్ అవసరాలను తీర్చుకోవచ్చు. ఈ కీలకమైన పోషకాలు శరీరాన్ని దృఢంగా ఉంచి, రోజంతా శక్తివంతంగా ఉండేలా చేస్తాయి. శక్తి స్థాయిలను మెరుగుపరచుకోవడానికి, జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి పీచు పదార్థాలు (ఫైబర్) ఉన్న ఆహారాన్ని డైట్‌లో పెంచాలి. తృణధాన్యాలు, పప్పులు, కూరగాయలలో పీచు పదార్థాలు అధికంగా ఉంటాయి. ఇవి మలబద్ధకాన్ని నివారిస్తాయి. అన్నిటికంటే ముఖ్యంగా, ఎంత మంచి ఆహారం తీసుకున్నా, శరీరం హైడ్రేటెడ్‌గా (సరిపడా నీటితో) ఉండటం చాలా అవసరం. అందుకే, తరచుగా, సరిపడా నీటిని తాగాలి. తగినంత నీరు తాగడం వల్ల నీరసం తగ్గుతుంది, జీవక్రియ సక్రమంగా పనిచేస్తుంది. ఈ మార్పులను పాటించడం ద్వారా 40 ప్లస్ మహిళలు ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండగలుగుతారు.

## ఈ జ్యూస్ తాగితే చాలు..
## క్యాన్సర్, షుగర్ సమస్యలన్నీ దూరం..!



బొప్పాయి ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరమైన పండు. కానీ, బొప్పాయి ఆకులు కూడా అంతే ప్రయోజనకరంగా ఉంటాయని మీకు తెలుసా? బొప్పాయి ఆకుల రసం తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. బొప్పాయి ఆకుల రసం పోషకాలతో సమృద్ధిగా ఉండటమే కాకుండా, దాని ఎంజైమ్‌లు, యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడతాయి. డెంగ్యూ జ్వరానికి చికిత్స: డెంగ్యూ జ్వరానికి చికిత్స చేయడంలో బొప్పాయి ఆకుల రసం చాలా ప్రభావవంతంగా పరిగణిస్తారు. డెంగ్యూ జ్వరం ప్లేట్‌లెట్ కౌంట్‌లో వేగంగా తగ్గుదలకు కారణమవుతుంది. బొప్పాయి ఆకులలో ఉండే పపైన్, కైమోపాపైన్ వంటి ఎంజైమ్‌లు ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడంలో సహాయపడతాయి. ఇంకా, ఈ రసం శరీరం రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. వేగంగా కోలుకోవడానికి దోహదపడుతుంది. జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది: బొప్పాయి ఆకుల రసం జీర్ణవ్యవస్థకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఉండే ఎంజైమ్‌లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం వంటి కడుపు సమస్యలను తగ్గిస్తాయి. ఈ రసం ప్రేగులను శుభ్రపరచడానికి, ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: బొప్పాయి ఆకులలో విటమిన్ సి, విటమిన్ ఎ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ మూలకాలన్నీ శరీర వ్యాధితో పోరాడే సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడతాయి. ఈ రసాన్ని క్రమం తప్పకుండా తాగడం వల్ల జలుబు, ఇతర ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. మధుమేహాన్ని నియంత్రిస్తుంది: బొప్పాయి ఆకుల రసం మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. దీని భాగాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. మధుమేహాన్ని నిర్వహించడం సులభం చేస్తుంది. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది: బొప్పాయి ఆకుల రసం కాలేయానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది కాలేయాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయపడుతుంది. సిర్రోసిస్, కామెర్లు వంటి కాలేయ వ్యాధులను నివారిస్తుంది. ఇంకా, ఈ రసం సరైన కాలేయ పనితీరును నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది.

## బరువు తగ్గాలనుకుంటున్నారా..?



ఈ ధాన్యాలు శరీర జీవక్రియను వేగవంతం చేస్తాయి, దీని కారణంగా శరీరంలోని కొవ్వు వేగంగా కరగడం ప్రారంభమవుతుంది. మీరు వీటిని ప్రతిరోజూ సరైన రీతిలో తింటే, కేవలం ఒక నెలలోనే బరువు తగ్గడం ప్రారంభమవుతుంది. ప్రత్యేకత ఏమిటంటే ఈ ధాన్యాలు బొడ్డు కొవ్వును తగ్గించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటాయి. ఇటీవలి కాలంలో ఊబకాయం ఒక సాధారణ సమస్యగా మారింది. డైటింగ్, వ్యాయామం తర్వాత కూడా బరువు తగ్గడం కష్టంగా మారింది. కానీ, మీ కోసం కొవ్వును కరిగించే యంత్రంగా మారగల ఒక ఇంటి నివారణ ఉంది. అది ఏమిటో తెలిస్తే మీరు షాక్ అవుతారు. ఎందుకంటే..ఇది మీ వంటగదిలో తప్పనిసరిగా ఉండే చిన్న పసుపు ధాన్యం. కొన్నిసార్లు వంటలో కూడా ఉపయోగించబడుతుంది. నిజానికి, ఇది అద్భుతమైన లక్షణాలతో నిండి ఉంది. ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. పెద్దలు దీనిని ప్రతిరోజూ ఉపయోగించేవారు. ఈ ధాన్యాలు శరీర జీవక్రియను వేగవంతం చేస్తాయి, దీని కారణంగా శరీరంలోని కొవ్వు వేగంగా కరగడం ప్రారంభమవుతుంది. మీరు వీటిని ప్రతిరోజూ సరైన రీతిలో తింటే, కేవలం ఒక నెలలోనే బరువు తగ్గడం ప్రారంభమవుతుంది. ప్రత్యేకత ఏమిటంటే ఈ ధాన్యాలు బొడ్డు కొవ్వును తగ్గించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటాయి. మరి ఆహార ధాన్యం అంటే ఏమిటి? ఇంతకీ ఈ అద్భుత ధాన్యం ఏంటా అని మీరు ఆలోచిస్తున్నారా? అవి చిన్న మెంతి గింజలు..అవును బరువు తగ్గాలనుకునే వారికి మెంతులు దివ్యౌషధంగా నిరూపించబడ్డాయి. బరువు తగ్గే ప్రయత్నంలో ఉన్నవారు మెంతుల్ని ఆహారంలో భాగం చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. వీటిల్లోని ఫైబర్ ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న భావన కలిగిస్తుంది. తద్వారా అదనపు కెలరీలు తీసుకునే అవకాశం ఉండదు. మెంతి పొడిని ఆహారంలో భాగం చేసుకున్న వాళ్లకు ఆకలి తగ్గి, తద్వారా బరువు నియంత్రణలోకి వచ్చినట్టు ఓ అధ్యయనం చెబుతోంది. మెంతుల్ని నానబెట్టి ఉదయాన్నే తీసుకుంటే జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. మెంతుల్లోని పీచు పొట్ట ఆరోగ్యానికి మేలు చేసే బ్యాక్టీరియా పెరగడానికి సాయపడుతుంది. మెంతులుల్లోని పీచు, ఆల్కలాయిడ్స్ మధుమేహాన్ని అదుపులో ఉంచడానికి సాయపడతాయి. మధుమేహం సమస్య ఎక్కువగా ఉన్నవాళ్లు, టైప్-2 డయాబెటిస్ బాధితులు.. నానబెట్టిన మెంతుల్ని ఉదయాన్నే తీసుకుంటే రోజంతా రక్తంలో చక్కెర స్థాయులు పెరగకుండా చూస్తాయి.

## పోషకాల సిరులు సన్‌ఫ్లవర్ సీడ్స్

విత్తనాలు తినడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. చియా గింజలు, అవిసె గింజలు, గుమ్మడికాయ గింజలు, నల్ల బీన్ గింజలు, జనపనార గింజలు, పొద్దుతిరుగుడు విత్తనాలు వంటి అనేక రకాల విత్తనాలు ఉన్నాయి. అన్ని రకాల విత్తనాలు ఆరోగ్యకరమైన కొవ్వులతో సమృద్ధిగా ఉంటాయి. ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొద్దుతిరుగుడు విత్తనాల గురించి చెప్పాలంటే, మనం తరచుగా వాటిని సలాడ్లు, పెరుగు, స్మూతీలు లేదా చిరుతిండిగా తీసుకుంటాము. పొద్దుతిరుగుడు విత్తనాల గురించి చెప్పాలంటే, మనం తరచుగా వాటిని సలాడ్లు, పెరుగు, స్మూతీలు లేదా చిరుతిండిగా తీసుకుంటాము. పొద్దుతిరుగుడు విత్తనాలలో ప్రోటీన్, ఫైబర్, విటమిన్ ఙు, మెగ్నీషియం, సెలీనియం, అనేక ఇతర పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటాయి. పొద్దుతిరుగుడు విత్తనాలను మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఈ విత్తనాలు ఎముకలు, కండరాలను బలోపేతం చేయడంలో ప్రయోజనకరమైన ప్రభావాన్ని చూపుతాయి. ఈ గింజల్లో ఉండే విటమిన్ బి6, విటమిన్ ఇ, ఐరన్, సెలీనియం జుట్టు రాలకుండా చూస్తాయి. జుట్టును బలంగా, ఒత్తుగా మారుస్తాయి. సన్‌ఫ్లవర్ సీడ్స్ తింటే ఎక్కువసేపు ఆకలి వేయదు. దీంతో బరువు అదుపులో ఉంటుంది. అందుకే బరువు తగ్గాలని చూసేవారు ఈ గింజలు తినడం మంచిది. ఈ గింజల్ని తినడం వల్ల ఎముకలు బలంగా, ఆరోగ్యంగా ఉంటాయి. వీటిలో ఉండే మెగ్నీషియం, కాపర్, కాల్షియం ఆస్టియోపొరోసిస్ వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఈ గింజల్లో ఫైబర్, ప్రోటీన్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తినడం వల్ల రక్తంలో షుగర్ లెవెల్స్ అదుపులో ఉంటాయి. షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తాయి. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది. హైబీపీ ఉన్నవారు ఈ గింజలు తింటే ఎంతో మేలు కలుగుతుంది. సన్‌ఫ్లవర్ సీడ్స్‌లో మెగ్నీషియం సమృద్ధిగా ఉంటుంది. వీటిని తినడం వల్ల మెదడు పనితీరు బాగుంటుంది. ఆందోళన, ఒత్తిడి తగ్గుతాయి. సన్‌ఫ్లవర్ సీడ్స్‌లో విటమిన్ ఇ ఉంటుంది. ఇది చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ వల్ల నష్టం కలగకుండా కాపాడుతుంది. తద్వారా చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది. సన్‌ఫ్లవర్ సీడ్స్‌లో విటమిన్ ఎ, మెగ్నీషియం ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. చెడు కొలెస్ట్రాల్‌ను కూడా తగ్గిస్తాయి. ఈ గింజల్లో విటమిన్ ఇ, జింక్, సెలీనియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తద్వారా జలుబు, ఫ్లూ వంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.

## ఆఫ్ఘన్‌తో వన్డే సిరీస్.. భారత్ తుది జట్టు ఇదేనా?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆఫ్ఘనిస్తాన్‌తో ముల్లన్‌పూర్ వేదికగా జరిగిన ఏకైక టెస్టులో ఇన్నింగ్స్, 300 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి టీమిండియా సిరీస్‌ను గ్రాండ్‌గా ఆరంభించింది. ఈ టెస్టు ద్వారా భారత జట్టుకు కావాల్సినంత ప్రాక్టీస్ లభించింది. ముఖ్యంగా లెఫ్టార్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ లాంటి యువ ఆటగాడు తనను తాను నిరూపించుకోవడానికి ఇదొక చక్కని వేదికగా నిలిచింది. టెస్టు మ్యాచ్ ముగియడంతో ఇప్పుడు అందరి దృష్టి జూన్ 13, 17, 20 తేదీల్లో జరగబోయే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌పై పడింది.

**కోహ్లి ఔట్.. రోహిత్, హార్దిక్ ఇన్:**

గాయం కారణంగా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఈ వన్డే సిరీస్‌కు దూరం కావడంతో, అతడి స్థానంలో యశస్వి జైస్వాల్‌ను సెలక్టర్లు జట్టులోకి తీసుకున్నారు. మరోవైపు, చాలా రోజుల తర్వాత ఇషాన్ కిషన్ సైతం వన్డే జట్టులో స్థానం దక్కించుకున్నాడు. ఇక గాయాల నుంచి కోలుకున్న ఓపెనర్ రోహిత్ శర్మ, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా పూర్తి ఫిట్‌నెస్ సాధించి జట్టులో చేరారు. దీంతో తొలి వన్డేలో భారత తుది జట్టు కూర్పుపై క్రికెట్ వర్గాల్లో ఆసక్తికర చర్చ కొనసాగుతుంది.

**ఇషాన్ కిషన్ ఫుల్ ఫామ్‌లో ఉన్నా.. జైస్వాల్‌కే నా ఓటు!**

టీమిండియా మాజీ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడుతూ.. తొలి వన్డే కోసం తన అంచనా జట్టును ప్రకటించారు. ఐపీఎల్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున 602 రన్స్ చేయడంతో పాటు కెప్టెన్‌గానూ దుమ్ములేపిన ఇషాన్ కిషన్‌ను పక్కన పెట్టడం గమనార్హం. టీ20 వరల్డ్ కప్ 2026లోనూ రాణించిన ఇషాన్ కంటే.. యశస్వి జైస్వాల్‌కే తుది జట్టులో పెద్దపీట వేయాలని అభిషేక్త నాయర్ సూచించారు.

**బ్యాటింగ్ లిస్ట్ ఇదే:**

తొలి వన్డేలో కెప్టెన్ శుబ్‌మన్ గిల్‌తో కలిసి రోహిత్ శర్మ ఓపెనింగ్ చేసే అవకాశం ఉంది. విరాట్ కోహ్లి లేని వన్‌డౌన్ (నెం.3) స్థానంలో యశస్వి జైస్వాల్‌కి అవకాశం ఇవ్వాలి.. మూడో స్థానంలోనూ జైస్వాల్ బాగా రాణిస్తాడు.. శ్రేయస్ అయ్యర్ నాలుగో స్థానంలో, కేఎల్ రాహుల్ ఐదో స్థానంలో ఆడనుండగా, హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, హర్ష్ దూబే వరుసగా 6, 7, 8 స్థానాల్లో బ్యాటింగ్‌కు చేయాలని అభిషేక్ నాయర్ వెల్లడించారు. ఇక తన జట్టులో అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు గుర్నూర్ బ్రార్కు చోటివ్వగా, స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ను తీసుకున్నాడు.

**ఐపీఎల్ ప్రదర్శనల లెక్కలు ఇవే:**

ఇషాన్ కిషన్ (SRH): ఐపీఎల్ 2026లో 602 పరుగులతో వీరవిహారం చేశాడు. అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు.

యశస్వి జైస్వాల్ (RR): రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్‌గా 16 మ్యాచ్‌లలో 427 రన్స్ సాధించాడు.

ప్రస్తుత ఫామ్ దృష్ట్యా ఇషాన్‌ను ఆడించే అవకాశాలు ఎక్కువగా ఉన్నప్పటికీ, అభిషేక్ నాయర్ మాత్రం జైస్వాల్ వైపే మొగ్గు చూపడం విశేషం.

**తుది జట్టు అంచనా:**

1 రోహిత్ శర్మ ఓపెనర్
2 శుబ్‌మన్ గిల్ ఓపెనర్ & కెప్టెన్
3 యశస్వి జైస్వాల్ -టాప్ ఆర్డర్ బ్యాటర్
4 శ్రేయస్ అయ్యర్ -మిడిల్ ఆర్డర్ బ్యాటర్
5 కేఎల్ రాహుల్ -వికెట్ కీపర్ బ్యాటర్
6 హార్దిక్ పాండ్యా -ఆల్‌రౌండర్
7 వాషింగ్టన్ సుందర్ -ఆల్‌రౌండర్
8 హర్ష్ దూబే -ఆల్‌రౌండర్
9 కుల్దీప్ యాడవ్ -స్పెషలిస్ట్ స్పిన్నర్
10 అర్ష్‌దీప్ సింగ్ -పేసర్
11 గుర్నూర్ బ్రార్ -పేసర్

# క్రికెట్ ఆడిన ఇంగ్లాండ్ ఫుట్‌బాల్ టీమ్.. నెట్టింట వీడియోలు వైరల్!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఫిఫా వరల్డ్ కప్ 2026 మెగా టోర్నమెంట్‌కు సమయం దగ్గరపడుతుండటంతో అన్ని జట్లు సన్నాహకాల్లో మునిగిపోయాయి. అయితే, మైదానంలో ఎప్పుడూ అత్యంత సీరియస్‌గా ఫుట్‌బాల్ ప్రాక్టీస్ చేసే ఇంగ్లాండ్ (జుఅస్త్రశ్రీఖఅఉ) జట్టు.. ఈసారి రూట్ మార్చింది. తమ ట్రైనింగ్ సెషన్‌లో కాసేపు ఫుట్‌బాల్‌ను పక్కన పెట్టి, చేతికి క్రికెట్ బ్యాట్ పట్టి సందడి చేసింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన విజువల్స్ నెట్టింట తెగ హల్‌చల్ చేస్తున్నాయి.

**ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో క్రికెట్:**

ఇంగ్లాండ్ క్రీడా సంస్కృతిలో క్రికెట్‌కు చాలా ప్రత్యేకమైన స్థానం ఉంది. వరల్డ్ కప్ క్యాంప్‌లో ఆటగాళ్ల ఒత్తిడిని తగ్గించడానికి కోచింగ్ స్టాఫ్ ఈ వినూత్న ప్లాన్ వేశారు. ఫుట్‌బాల్ స్టార్స్ అందరూ బ్యాట్లు, బాల్స్ పట్టుకుని సాంప్రదాయ క్రికెట్ ఆడుతూ ఎంజాయ్ చేశారు. ప్లేయర్స్ మధ్య ఉన్న పోటీతత్వం, హాస్యం ఈ సెషన్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కొందరు ఇంగ్లాండ్ ఫుట్‌బాల్ ప్లేయర్స్ మైదానంలో అద్భుతమైన బ్యాటింగ్, ఫీల్డింగ్ స్కిల్స్ ప్రదర్శించారు.

**ఒత్తిడిని జయించేందుకే ఈ ప్లాన్:**

సుదీర్ఘమైన వరల్డ్ కప్ టోర్నమెంట్‌కు ముందు ఆటగాళ్లు మానసికంగా అలసిపోకుండా , జట్టులో ఐక్యతను పెంపొందించడానికి ఇలాంటి భిన్నమైన క్రీడలను ట్రైనింగ్ షెడ్యూల్‌లో చేర్చడం ఒక వ్యూహమని కోచింగ్ సిబ్బంది తెలిపారు. నిరంతరం ఒకే రకమైన ప్రాక్టీస్ చేయడం కంటే.. ఇలా కాసేపు వేరే ఆట ఆడటం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ప్లేయర్స్ మధ్య బాండింగ్ కూడా పెరుగుతుందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**నెట్టింట అభిమానుల కామెంట్స్ వర్షం:**

ఇంగ్లాండ్ ప్లేయర్స్ క్రికెట్ ఆడుతున్న వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఈ సందర్భంగా మా ఫుట్‌బాల్ హీరోలు క్రికెట్‌లోనూ సెంచరీ కొట్టేలా ఉన్నారు అంటూ ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. స్టేడియం వెలుపల కనిపిస్తున్న ఈ సంతోషం, ఐక్యత.. 'త్రీ లయన్స్' (ఌష్త్రతీవవ ూఱశీఅం) వరల్డ్ కప్ బరిలోకి దిగినప్పుడు కూడా కొనసాగి, జట్టుకు విజయాలను తెచ్చిపెట్టాలని ఇంగ్లాండ్ అభిమానులు ఆశిస్తున్నారు.

## ఐర్లాండ్, ఇంగ్లాండ్ సిరీస్‌లకు ముందు భారత్?కి షాక్.. గాయంతో సిరాజ్ ఔట్, అతడికి ఛాన్స్!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐర్లాండ్, ఇంగ్లాండ్‌లతో త్వరలో జరగబోయే టీ20 సిరీస్‌ల కోసం బీసీసీఐ జూన్ 6వ తేదీన భారత జట్టును ప్రకటించింది. గాయాలు, సీనియర్లకు విశ్రాంతి, సరికొత్త రికార్డులతో ఈ జట్టు ఎంపిక ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే, ఈ సిరీస్ ల కంటే ముందే భారత జట్టుకి బిగ్ షాక్ తగిలింది. ఇండియన్ స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్ చీలమండ గాయంతో దూరం అయ్యాడు.

**మహమ్మద్ సిరాజ్ ఔట్.. ప్రసిద్ధ్ కృష్ణ ఇన్!**

భారత స్టార్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ గాయం కారణంగా ఈ రెండు టీ20 సిరీస్‌లకు దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 (ఞూ 2026) ఫైనల్‌లో గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ సందర్భంగా సిరాజ్ మడిమకు (ూఅఎశ్రీవ) గాయమైంది. ఆ నొప్పిని భరిస్తూనే అతడు ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడాడు. కానీ, రాబోయే సుదీర్ఘ అంతర్జాతీయ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని, అతడి వర్క్‌లోడ్‌ను మేనేజ్ చేయడానికి విశ్రాంతి తీసుకోవాలని బీసీసీఐ మెడికల్ టీమ్ సూచించింది. సిరాజ్ స్థానంలో గుజరాత్ టైటాన్స్ పేసర్ ప్రసిద్ధ్ కృష్ణను జట్టులోకి తీసుకున్నారు.

**కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్.. సూర్యకుమార్ కు రెస్ట్:**

ఈ జట్టు ప్రకటనలో అందరినీ ఆశ్చర్యపరిచిన విషయం ఏంటంటే.. శ్రేయస్ అయ్యర్‌ను టీ20 జట్టుకు కెప్టెన్‌గా నియమించడం.. 2026 టీ20 వరల్డ్ కప్ గెలిచిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్థానంలో అయ్యర్ పగ్గాలు చేపట్టనున్నాడు. సూర్యకుమార్ ఈ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. అలాగే యువ ఆటగాడు తిలక్ వర్మకు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు.

**సచిన్ రికార్డ్‌ను బద్దలు కొట్టిన వైభవ్:**

ఈ స్క్వాడ్ సెలెక్షన్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన హైలైట్.. 15 ఏళ్ల సంచలనం వైభవ్ సూర్యవంశీకి టీమిండియా నుంచి పిలుపు రావడం. ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆరెంజ్ క్యాప్ (ూతీఞఅస్త్రవ ఝఞజూ), మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ (MVP) అవార్డులను గెలుచుకున్న వైభవ్‌కు జాతీయ జట్టులో చోటు దక్కింది.

**ఐర్లాండ్, ఇంగ్లాండ్ టీ20 సిరీస్‌లకు భారత జట్టు:**

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శివం దూబే, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్, వైభవ్ సూర్యవంశీ, ప్రసిద్ధ్ కృష్ణ.



# పింక్ వైబ్స్‌లో నభా నటేష్... ఫ్యాన్స్‌ను ఫిదా చేసిన లక్కీ లుక్!

టాలీవుడ్ 'ఇస్మార్ట్ బ్యూటీ' నభా నటేష్ తన సరికొత్త ఫోటోషూట్‌తో ఇంటర్నెట్‌లో సెన్సేషన్ సృష్టిస్తోంది. సాంప్రదాయ దుస్తుల్లో ఆమె దేవకన్యలా మెరిసిపోతున్న స్టూడియో పోర్ట్రెయిట్ పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాను ఊపేస్తున్నాయి. కేవలం మోడ్రన్ దుస్తుల్లోనే కాదు, ట్రెడిషనల్ లుక్‌లోనూ తనను కొట్టేవారే లేరని ఈ కన్నడ కస్తూరి నిరూపించింది. "ఌష్త్రవ ంశీట్‌అవంం శీట ంఱఎజూశ్రీఎ ఎవఱఅస్త్ర" అంటూ నభా పెట్టిన క్యాప్షన్, ఆమె క్యూట్ స్మైల్ అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. ఆ విశేషాలు ఇప్పుడు చూద్దాం.

**దేవకన్యలా మెరిసిన ఇస్మార్ట్ పాప:**

ఈ లేటెస్ట్ ఫోటోషూట్‌లో నభా నటేష్ వేసుకున్న కాస్ట్యూమ్ చాలా రిచ్‌గా, క్లాసిక్‌గా ఉంది. ప్యాస్టెల్ డస్టీ-రోజ్ కలర్ జార్జెట్ చీరపై చేసిన జర్దోజీ ఎంబ్రాయిడరీ, చిన్న చిన్న క్రిస్టల్ డిజైన్స్ ఆమెకు రాయల్ లుక్ తెచ్చిపెట్టాయి. ఇక దీనికి మ్యాచింగ్‌గా బంగారు తీగలతో హెవీగా వర్క్ చేసిన షీర్ బ్లౌజ్, దానికి ఉన్న టాసెల్ స్లీవ్స్ డ్రెసింగ్ స్టైల్‌ను మరింత నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాయి.

**ముత్యాల హారం.. తలలో గులాబీలు:**

ఈ ట్రెడిషనల్ లుక్‌కు తగ్గట్టుగా నభా జ్యువెలరీ సెలక్షన్ కూడా అద్భుతంగా ఉంది. మెడలో కుందన్ పెండెంట్ ఉన్న ముత్యాల చోకర్ నెక్లెస్, చేతులకు సాంప్రదాయ బంగారు గాజులు ధరించింది. వీటన్నింటికీ మించి, తన జుట్టును వెనక్కి చక్కగా లో-బన్‌లా ముడివేసి, దానికి అలంకరించిన తాజా పింక్ గులాబీ పువ్వులు ఆమె అందాన్ని రెట్టింపు చేశాయి. లైట్ మేకప్, న్యూడ్-పింక్ లిప్‌స్టిక్‌తో నభా వెలిగిపోయింది.

**2026లో రెండు భారీ పాన్ ఇండియా సినిమాలు:**

'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో రామ్ పోతినేని సరసన నటించి టాలీవుడ్‌లో తిరుగులేని క్రేజ్ తెచ్చుకున్న నభా నటేష్, ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత కీలకమైన దశలో ఉంది. ఆమె నటిస్తున్న రెండు భారీ సినిమాలు నాగబంధం, స్వయంభూ ఈ ఏడాది రిలీజ్ కు సిద్ధంగా ఉన్నాయి. ఇక ఈ రెండు సినిమాలు ఆమె కెరీర్‌ను మరో మలుపు తిప్పడం ఖాయంగా కనిపిస్తోంది.గ్లామర్ షోతో కుర్రాళ్ల గుండెల్లో మంటలు పెట్టే నభా నటేష్, ఇలా పద్ధతైన పట్టుచీర లాంటి సాంప్రదాయ లుక్‌లో కనిపించేసరికి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ఇన్స్టాగ్రామ్‌లో ఈ ఫోటోలు పెట్టిన కొద్దిసేపట్లోనే లక్షల్లో లైకులు, కామెంట్ల వర్షం కురుస్తోంది. అటు నటనలో, ఇటు ఫ్యాషన్‌లో ఎప్పటికప్పుడు తన వైవిధ్యాన్ని చూపిస్తున్న ఈ ఇస్మార్ట్ బ్యూటీ రాబోయే పాన్ ఇండియా సినిమాలతో బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి.



ఆధునిక పవర్ డ్రెస్సింగ్ లుక్‌తో చిక్ ఇండోర్ పోర్ట్రెయిట్‌లో రుక్సార్ ధిల్లాన్ స్టన్స్

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965